1

# క్రీస్తు ప్రవక్తలకు మరియు దేవదూతలకు ఉన్నతమైనవాడు (భాగము 1)

## (1:1-14)

హెబ్రీ పత్రిక యొక్క అసమానమైన ప్రారంభం (1:1–2:4), క్రీస్తు యొక్క దైవీకమైన స్వభావము మరియు మహిమను చిత్రిస్తుంది. నిజముగా, దేవదూతలు మరియు గతించిన యుగాలలోని ప్రవక్తల కంటె ఆయన ఉన్నతమైనవాడై యున్నాడు. తత్ఫలితంగా, కుమారుని ద్వారా అనుగ్రహింపబడుతున్న ఇంత గొప్ప రక్షణను నిర్లక్ష్యముచేయువాడు తాను నిత్య నాశనములో ఉన్నట్టు కనుగొంటాడు. వాస్తవానికి, హెబ్రీ పత్రిక యొక్క నిర్దిష్ట సిద్ధాంత సంగ్రహ రచన మొత్తమంతటికి మూలాధారమైయున్న రూపకల్పన, నూతన నిబంధన మరియు పాత నిబంధన ఉన్నతమయిన స్థానాన్ని తీసుకుంటుందని చూపించడానికి ఉద్దేశింపబడినదై యున్నది.

సముద్రపు నీళ్లు దాని గర్భమును నింపుతున్నట్లుగా, ఈ పత్రికలోని మొదటి మూడు అధ్యాయాలు క్రీస్తు యొక్క పురుష మూర్తిమంతమును గూర్చిన వివరములతో నిండియున్నవి. మన ప్రభువు యొక్క గొప్పతనమునుబట్టి, ఈ పుస్తక రచన ఉద్దేశింపబడిన క్రైస్తవులు వారి విశ్వాసములో పట్టుదలతో ముందుకు సాగవలెననియు వారు వినిన సువార్త వారిలో నుంచి కొట్టుకొని పోకూడదనియు విన్నవించుకొనబడ్డారు. సందేశము నుంచి కొట్టుకొనిపోవుట అంటే, సందేశకుని నుంచి కొట్టుకొనిపోతున్నామని అర్థం, ఏలయనగా సందేశము మరియు సందేశకుడు వేరుపరచబడజాలరు. గ్రంథకర్త మాటల ప్రకారం, క్రీస్తు, ఆయనకు ఎదురు కక్షిగా, సిద్ధాంతము (*"Christ vs. Doctrine"*), అనే విషయమేదియు లేదు ఏలయనగా, క్రీస్తు మరియు ఆయన సిద్ధాంతము వేరుపరచబడజాలనివై ఉన్నాయి. సందేశకుని సందేశం సరైన విధంగా ప్రశంసింపబడాలంటే, అతడు అత్యున్నతంగా పరిగణింపబడాలి.

ఈ ప్రారంభ వాక్యములలో, మోషే మరియు ప్రవక్తల అసంపూర్ణమైన ప్రత్యక్షతను అధిగమించినదై యున్న, కుమారుని ద్వారా బయలుపరచబడిన ప్రత్యక్షమైన యొక్క నిరపేక్షమైన సర్వోచ్ఛతను రచయిత చూపించాడు. దేవుడు యేసు ద్వారా బలుపరచిన ప్రత్యక్షత తుది వాక్కై యున్నది, అది పాత నిబంధన ఇతర గొంతులన్నీ సూచించిన మరియు దేవుడు బయలుపరచిన కడపటి ప్రత్యక్షతయై యున్నది. తండ్రియైన దేవుడు క్రీస్తు ద్వారా సెలవిస్తున్న ఈ కడపటి స్వరం ఆకర్షించినంతగా, కుమారుడు ఇచ్చిన సందేశమునకు ముందు ఇవ్వబడిన ఏ సందేశమైనను మన సావధానమును ఆకర్షించకూడదు.

కాబట్టి, క్రొత్త నిబంధన దినముల తరువాత బయలువెళ్లిన మతపరమైన ఏ సందేశమైనను "దైవికమైనదని" పిలువబడజాలదని, దాని ధ్వనింపు ద్వారా, గ్రంథకర్త ప్రదర్శిస్తున్నాడు. క్రీస్తు ద్వారా బయలుపరచబడిన చిట్టచివరి ఈ ప్రత్యక్షత పరలోకమందలి దేవదూతల చేతనైనను మార్చుచేయబడజాలనిదై యున్నది (గలతీయులకు 1:6–9).

అది “ఒక్క సారే అప్పగింపబడిన విశ్వాసమై” యున్నది, అనగా అది “ఎల్ల కాలమునకు పనికివచ్చులాగున” అప్పగింపబడిన విశ్వాసమై యున్నది (యూదా 3; NLT). క్రీస్తు ప్రత్యక్షత దేవుడు పాత నిబంధన కాలములో తన ప్రవక్తల ద్వారా కొంచెము కొంచెముగా బయలుపరచిన ప్రత్యక్షతతో పోల్చబడింది. పాత నిబంధన యందంతటా మరియు క్రొత్త నిబంధన లోనికిని “ప్రగతిశీలమైన ప్రత్యక్షత” అనుగ్రహింపబడింది, కాని అది క్రీస్తుతో ముగిసింది.

క్రీస్తు ప్రత్యక్షత ఆయన అపొస్తలుల మరియు క్రొత్త నిబంధన కాలములో ప్రేరేపింపబడిన ఇతరుల రచనలను ఆవరించి యున్నది. ఆయన వారిని ఆ యా స్థలములకు పంపించాడు, మరియు వారిని ప్రేరేపించు నిమిత్తము ఆయన పరిశుద్ధాత్మను పంపించాడు; కాబట్టి, వారిని చేర్చుకొనువాడు క్రీస్తును చేర్చుకొనువాడవుతాడు (లూకా 10:16), క్రీస్తు ద్వారా, ఇప్పుడు మనము “శ్రేష్ఠమైన దానిని” కలిగియున్నాము, ఈ లోకం నిలిచియున్నంత కాలం దీని స్థానాన్ని మరొకటి ఎన్నడును తీసికొనకూడదు.

## క్రీస్తు, ప్రవక్తల కంటె ఉన్నతమైనవాడు (1:1–3)

### దేవుడు మాటాలాడాడు (1:1, 2)

**1పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు 2ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను ...**

**వచనము 1.** దైవికమైన ప్రత్యక్షత గూర్చి అత్యంత గొప్పదైన ఒకే ఒక్క వాస్తవమును ప్రకటించడంతో ఈ గొప్ప పుస్తకం మొదలవుతుంది: **దేవుడు ... మాటలాడెను**. దేవుడు పరిశుద్ధ బైబిల్‌లో గల తన వాక్యము ద్వారా మరియు తన కుమారుడు. యేసు ద్వారా మానవునితో మాటలాడాడు, గనుక ఈ సత్యము విశ్వాసమునకే కేంద్రంగా ఉంటున్నది. ఆహా, దేవుడు మానవులమైన మనతో మాటలాడాడని తెలిసికొనడం మన ఆత్మలకు ఎంత ప్రోత్సాహకరమైన విషయమై యున్నది కదా! సమస్త సత్యము మరియు సమస్త ప్రత్యక్షతకు అంతిమ మూలాధారమై యున్నవాడు మనతో మాటలాడాడు. “దేవుడు” (*theos*) అనే మాటకు ముందు *ho* అనే నిర్దిష్టోపపదమున్నది, ఇది పాఠకులు పాత నిబంధన రచనల సహాయంతో ఎరిగియుండి ఆయనను ఒప్పుకుంటూ ఆరాధించుచుండిన దేవునినే నిర్దిష్టంగా సూచించు “the God” అనే అంతర్భావమును ఇచ్చుచున్నది.

*Theos* అనగా, “మానవుల వ్యవహారాలలో అసాధారణమైన ఆధీనమును వినియోగించు సర్వాతిశయమయిన వ్యక్తి ...” అని అర్థము[1] దేవతలు సమస్తమును వాటి వాటి స్థానాల్లో ఉంచారని భావింపబడుచుండింది.[2] పాత నిబంధనలో దేవుడు, ఎలోహిమ్ (’*elohim*), అనగా శక్తిమంతుడైనవాడు, లేదా నిరపేక్షమైన అధికారముగలవాడు అని పిలువబడ్డాడు. ఆయన అటుతరువాతి కాలంలో “**ఉన్నవాడు**” లేదా “నిరపేక్షమైన వ్యక్తి” అని అర్థమిచ్చు “Yahweh” (*YHWH*)గా, మోషేకు తనను తాను బయలుపర్చుకున్నాడు, అనగా ఆయనే నిత్యమైన “నేను ఉన్నాను” అనువాడై యున్నాడనియు, ఇతరమైన సమస్తము ఆయన నుంచే

ప్రాప్తించుకొనబడిందనియు అర్థము (నిర్గమకాండము 3:14; 6:3).

పూర్వకాలమందు అనగా "గతించిన కాలములో" (KJV) అని అర్థం. ఈ పదజాలమునకు "పాత కాలపు" లేదా "ప్రాచీన కాలములలో" అనేది అక్షరార్థమై యున్నది. ఈ పదజాలము పాత నిబంధన కాలమంతటి వర్ణనయై యున్నదని మనము అనుకొనవచ్చు.

మలాకీ గ్రంథమునకు తరువాత వ్రాయబడిన ఏ పుస్తకమునైనను యూదులు ప్రామాణికమైనదిగా అంగీకరించలేదు. ఉదా॥ వారు అపక్రిఫను (సందిగ్ధ గ్రంథమును) తృణీకరించారు.[3]

దేవుడు వారికి నిర్దేశనములిచ్చుచుండిన ప్రకారం, పాత నిబంధన **ప్రవక్తలు** రచించారు. వారు పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడ్డారు (2 పేతురు 1:20, 21), వారి రచనలు కొనసాగినంత కాలం ఆయన వారితో కూడ ఉండి వారిని నడిపించాడు. వారు మాటాడుచుండిన విషయాలను వారు ఎల్లవేళలందు అర్థంచేసికొనలేదు, కాని వారి ప్రవచనాల చేత యే కాలము మరియు ఎట్టి కాలము సూచింపబడిందో అని వారు రచించుచుండిన విషయాలను అత్యంత శ్రద్ధతో పరిశీలించారు లేదా అధ్యయనం చేసారు (1 పేతురు 1:10-11).

యాంప్లిఫైడ్ బైబిల్ (AB), దండాన్వయముల మరియు భాషాంతరీకరణముల ఒక సంకలనం, మొదటి వచనంలో ఇలా వ్రాయబడియున్నది: "పాత కాలంలో దేవుడు మన పితరులతో అనేక వెవ్వేరు ప్రత్యక్షతలలోను (ప్రతి ఒక్కటి సత్యమునకు సంబంధించి కొంత భాగాన్ని కలిగియుండింది) మరియు వెవ్వేరు విధానములలోను ప్రవక్తల ద్వారా మాటలాడాడు." ఈ వచనములోని చివరి భాగాన్ని థామస్ జి. లాంగ్, "అనేక ముక్కలుగాను మరియు అనేక రూపములలోను" అని అనువదించాడు.[4] ఈ పదజాలము "నానా సమయములలో" అనియు (KJV), "ఆ యా సమయములలోను ఆ యా విధానములలోను" అనియు (NKJV), "అనేక పర్యాయములు మరియు ఆ యా విధానములలో" అనియు (NIV), "అనేక వెవ్వేరు క్షణికదర్శనములతో" అనియు (ఫిలిప్స్) అనువదింపబడింది.

క్రీస్తు రాక మునుపు, దేవుని నిత్య లేఖనములు కొంచెము కొంచెమైనవై యుండిన ప్రత్యక్షతల ద్వారా అనుగ్రహింపబడినవి. *Polumerōs* అనగా "అనేక భాగాలు," "వాటా," లేదా "కొంచెము" అని అర్థం. అలాగైతే, భాగాలుగా, విడి విడిగా, లేదా ముక్కలు ముక్కలుగా, ఏమేమి అప్పగింపబడినప్పటికిని, అనివార్యంగా అవి అసంపూర్ణమైనవై ఉంటాయి; కాని Brooke Foss Westcott గమనించినట్టుగా, "క్రీస్తు, అనగా కుమారుని యందలి ప్రత్యక్షత, దాని విశిష్ట విషయములోను మరియు దాని రూపములోను సంపూర్ణమైనదై యున్నది"[5] ఇది ఆత్మసబంధమైన వరముల గూర్చిన ఉద్దేశ్యంతో సామరస్యముగలదై యున్నది, ఇది "కొంత మట్టుకు" ప్రధానము చేయబడాల్సిన ప్రత్యక్షతయై యుండింది (1 కొరింథీయులకు 13:8-10). ఈ వాక్యభాగమునకు యాంప్లిఫైడ్ బైబిల్ చెప్పుచున్న అర్థవివరణ, ప్రవక్తలకు ప్రధానం చేయబడిన ప్రేరేపణ - దేవుడు ప్రవక్తల ద్వారా మానవునితో మాటలాడుట - గూర్చిన అత్యంత సమున్నతమైన దృష్టికోణమును సాధికారంతో కోరుతుంది. ఇదే సత్యమును ఎఫ్. ఎఫ్. బ్రూస్ ఇలా వ్యక్తం చేసాడు: "యాజకుడు మరియు ప్రవక్త, మునీశ్వరుడు మరియు గాయకుడు వారి పరిపరి విధాలుగా

వారు ఆయన యొక్క అధికారపూర్వక ప్రతినిధులై యుండిరి; అట్లయినను తదనంతర సమస్త చర్యలు మరియు క్రీస్తుకు ముందటి యుగములోని ప్రత్యక్షతకు సంబంధించిన విభిన్నమైన విధానములు, దేవుడు చెప్పదలచిన దాని సంపూర్ణతను వృద్ధిచేయ లేదు."[6]

అలాగైతే, సత్యము ఇలా ఉన్నది: దేవుడు పాత నిబంధన లేఖనములను అనుగ్రహించినప్పుడు ఆయన **నానా భాగములుగాను మరియు నానా విధములుగాను** మాటలాడాడు. ఆయన కొన్ని పర్యాయాలు యాజకులు, స్వప్నముల, సంఘటనలు, మరియు చరిత్ర ద్వారా మాటలాడాడు. కొన్ని పర్యాయాలు ప్రవక్త ఒక సందేశమును రచించాడు, కొన్ని పర్యాయాలు దేవుడు ప్రవక్త యొక్క ముకాభినయ నటుని ద్వారా కూడ మాటలాడాడు.

**దేవుడు** ఇశ్రాయేలీయులతో లేదా మన **పితరులతో** ఒకే ఒక్క సుదీర్ఘమైన, కొనసాగుచునే యుండిన సంభాషణలో మాటలాడలేదు, కాని వెవ్వేరు సమయములలో, స్థలములలో, మరియు భాగాలుగా మాటలాడాడు. "యెహోవా వాక్కు ప్రత్యక్షమగుట అరుదుగా" జరుగుచుండిన, మరియు "దర్శనములు తరచుగా తటస్థించని" దినములుండినవి (1 సమూయేలు 3:1). అట్లయినప్పటికిని, అవన్నీ ఒక్క చోట సమకూర్చబడినప్పుడు, అదంతా సామరస్యపూర్వకమైన ఒక్క మొత్తమయ్యింది. ఎందుకు? ఎందుకనగా, అది ఒక్క దేవుని నుంచి మాటలాడు అదే "ఆత్మ" చేత ప్రేరేపింపబడింది. కాబట్టి, పాత మరియు క్రొత్త నిబంధనలు మానవునికి బయలుపరచబడిన ఒక్క ప్రత్యక్షతయై యున్నది. గనుక రెండు ఒడంబడికలు ఉన్నప్పటికిని, "రెండు ప్రత్యక్షతల" గూర్చి మాటలాడనవసరం లేదు.

**వచనము 2.** "ఈ చివరి రోజుల్లో" లేదా "ఈ దినముల అంతమందు" (ASV), అనే పదజాలము "ఇటీవలి కాలము" కంటె ఎంతో ఎక్కువైన అర్థము నిచ్చుచున్నది. కడపటి యుగము యొక్క కాలము ఆరంభమయ్యిందని అది ధ్వనిస్తుంది. అవి "అంత్య దినములై" యుండినవని (అపొస్తలుల కార్యములు 2:17; యాకోబు 5:3), "కడవరి కాలములై" యుండినవని (1 పేతురు 1:20–21), లేదా "అంత్య కాలమని" (యూదా 17–18), వారు సజీవులై యుండిన కాలము గూర్చి అపొస్తలిక రచయితలు మాటలాడారు. స్పష్టంగా, మనమిప్పుడు జీవిస్తున్న యుగం, కడవరి యుగమై యున్నది. అంత్య దినములు అని సంబోధింపబడుతున్న ఈ దినములు యేసు పునరుత్థానుడైన తరువాతి పెంతెకొస్తు దినాన మొదలయ్యాయి, ఆయన తిరిగి వచ్చు పర్యంతం ఇవి కొనసాగుచుండును.

కాబట్టి, ఇచ్చట ప్రయోగింపబడిన "అంత్య దినములు" అనే అభివ్యక్తము మెస్సీయ సంబంధమైన యుగమును సూచిస్తుంది; అటుతరువాత వెయ్యేళ్లుండవు, లేదా ఇవి అంత్య దినములై యుండవు. జాక్ పి. లూయిస్ ఇలా చెప్పుచున్నాడు, " 'ఈ' దినముల అంతమందు" అని చెప్పడం ద్వారా, రచయిత "తాను సజీవుడై యుండిన కాలమును గుర్తించుచుండెను."[7] తారతమ్యమనేది దేవుడు ప్రవక్తల ద్వారా మాటలాడిన *పూర్వ కాలములకును, ఈ కడవరి యుగమునకును* మధ్య ఉన్నది, మొదటిది, "ప్రారంభికమైన" కాలము, రెండవది "కడవరి" "కాలమై యున్నది."[8] చిట్టచివరి సందేశం సర్వశక్తిమంతుడైన దేవుని నోట నుండి వచ్చుచున్న కడవరిది మరియు కచ్చితమైనదై యున్నది. కాబట్టి, మనము మరొక కాలము కొరకు ఆశించకూడదు. నూతన నిబంధన, "పాత నిబంధన వలె గాక, కడవరిది మరియు శాశ్వతంగా నిలియుండేదై యున్నది ఎందుకనగా దాని నాయకత్వం, దాని యాజకత్వం, మరియు దాని రాజ్యము నిత్యుడైన కుమారునికి విశిష్టంగా

చెందియున్నవి."[9] క్రీస్తు ద్వారా బయలుపరచబడిన దాని తరువాత, ప్రస్ఫుటమైన క్రొత్త ప్రత్యక్షతకు కేవలం ఏ మాత్రమును తావులేదు. పాత మరియు క్రొత్త నిబంధనలకు, ఈ రెండింటికిని దేవుడే కర్తయై యున్నాడు, కాని కడవరి నిబంధన సందర్భంలో ఆయన ఒక భిన్నమైన విధానంలో మాటలాడాడు.

దేవుడు ప్రవక్తల ద్వారా మరియు కుమారుని ద్వారా మాటలాడిన విషయాన్ని చెప్పడానికి *laleō* అనే గ్రీకు క్రియా పదము యొక్క (వ్యాకరణ రీతిలోని) అనిర్దిష్ట కాలమును సూచించు కాలమును ప్రయోగించుట ద్వారా, దేవుడు యిక మాటలాడుట లేదని హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక సూచించుచున్నది. బ్రూస్ వ్యాఖ్యానము సముచితంగా ఇలా ఉన్నది, "దేవుని ప్రత్యక్షత గూర్చిన కథ క్రీస్తు వరకు గల పురోభివృద్ధి గూర్చిన కథయై యున్నది, కాని ఆయనకు ఆవల యిక పురోభివృద్ధి లేదు."[10] క్రొత్త నిబంధన, దేవుడు మానవునికిచ్చిన చివరి ప్రత్యక్షతయై యున్నదను విషయాన్ని నిర్ధరించడంలో ఇది అత్యంత ప్రాధాన్యమైనదై యున్నది. ప్రాణాధారమైనంతటి ఈ సత్యమును కాదనుట, మనకు ఒక క్రొత్త బైబిల్‌ను ఇవ్వడానికి లేదా కనీసం మనకు ప్రస్తుతమున్న బైబిల్‌కు అదనపు సమాచారమును చేర్చడానికి ఎవరో మరొకరికి సామర్థ్యము కలదని సాధికారంతో చెప్పుకొనడమనవుతుంది!

గతించిన దినములలోని స్వరాలు యేసు స్వరానికి తక్కువైనవని తెలియుచున్నది. ఇందులో దేవదూతలు (1:4–2:18), మోషే (3:1–4:7), యెహోషువ (4:8–13), మరియు అహరోను వంశస్థులైన యాజకులు (4:14–7:28) ఉన్నారు. గ్రంథకర్త మానవ మధ్యవర్తిని అనుమతిస్తున్నాడు, కాని పాత నిబంధనలో నిజముగా మాటలాడినవాడు దేవుడే అయియుండెను (3:7 చూడుము; కీర్తనలు 95:7 ఆధారంగా ఉల్లేఖింపబడింది). పాత నిబంధనలోని ఒక వాక్యభాగము "దేవుడు మీతో చెప్పిన మాట" అని ఆయన పేర్కొన్నట్లుగా (మత్తయి 22:31–32), ఇది క్రీస్తుకుండిన ప్రేరేపణ గూర్చిన అదే ఉన్నతమైన దృష్టికోణమై యున్నది. ఇంకా, "దేవుని వాక్యము ఎవరికి వచ్చెనో (లేఖనము నిరర్థకము కానేరదు)" అని యేసు సెలవిచ్చినప్పుడు, ఆయన లేఖనములలో గల సజీవ శక్తిని యోహాను 10:35లో సూచించాడు. దేవుని వాక్యము చిరకాలము నిలిచియుంటుంది. అది సదాకాలము అన్వయింపబడదగినది మరియు సార్థకమైనదై యున్నది.

పాత నిబంధన కాలములలో దేవుడు సెలవిచ్చినది హెబ్రీ పత్రిక రచయిత మరియు ఆది క్రైస్తవుల చేత LXXలో నుంచి పఠింపబడింది. బైబిలులోని ఒక వాక్యభాగము సరైన విధంగా అనువదింపబడినప్పుడు, ఆ వాక్యభాగము ద్వారా దేవుడు తన ప్రజలతోను, ప్రపంచమంతటితోను మాటలాడుచున్నాడని ఈ వాస్తవము సూచిస్తుంది. ఏది ఏమైనా, అనువాద ప్రక్రియకు లేదా అది ఆధునికమైనదైనా లేక ప్రాచీనమైనదైనా, భాషాంతరీకరణమునకు అవసరమైన దైవిక ప్రేరేపణను ఈ దృష్టికోణము సాధికారపూర్వకంగా సొంతం చేసుకొనడం లేదు! అన్నింటిని అలుముకొనుచున్న ఈ ప్రకటనను మనము అంగీకరించుదాము: సత్యమును గూర్చిన కడవరి మూలాధారం ఒక్కటే ఉన్నది.

అపొస్తలుడు బోధించినది క్రీస్తు బోధలకు అదనంగా ఏదియు చేర్చలేదు; అదంతా అదివరకే పరలోకంలో అధికారమియ్యబడినదై యుండింది గనుక ప్రభువు తానే సెలవిచ్చుచున్నదై యున్నదని పరిగణింపవలసి యుండింది. సమస్త అపొస్తలిక బోధ,

యేసు యొక్క సొంత పెదవుల మీదుగా జారుచుండినట్లుండిన అదే బోధయై యుండింది (మత్తయి 10:19, 20, 40). అపొస్తలులు భూమి మీద బంధింపనై యుండింది, "అది అదివరకే పరలోకంలో బంధింపబడిందని" గ్రీకు భాషలోని మత్తయి 16:19ను హ్యూగో మెక్‌కార్డ్ అనువదించాడు.[11] పాత నిబంధన రచనల ప్రాముఖ్యతను ఇది ఎవ్విధంగాను తగ్గించదు; ఏలయనగా హెబ్రీ పత్రికయందంతటను పాత నిబంధనలో నుంచి ఎత్తి చెప్పబడిన ఉల్లేఖనములు మరియు రిఫరెన్సులు ఉన్నవి, దేవుడు ఆ యా రచనల ద్వారా మాటలాడుచుండెనని అవి సూచించుచున్నవి.

క్రీస్తు రాకడ గూర్చిన సూచనలు ఆదికాండము 3:15; 12:1-3; మరియు 49:10లో ఇవ్వబడినవి.[12] మోషేకు బదులుగా అతని స్థానంలో ఒక నూతన ప్రవక్త వచ్చునని ఘోషింపబడినప్పుడు, ద్వితీయోపదేశకాండము 18:15లో ఇది ఇంకా విశదమయ్యింది (ఈ వాక్యభాగము అపొస్తలుల కార్యములు 3:22లో పేతురు చేత ఉల్లేఖించి చెప్పబడింది). అటుతరువాత, మెస్సీయా యొక్క పని మరియు స్వభావము యింకా ఎక్కువ నిర్దిష్టమైనవయ్యాయి. కీర్తనలు 22:14-18లో, యేసు సిలువవేయబడుట గూర్చి ప్రవచనాత్మకమైన వర్ణన ఇవ్వబడింది. కీర్తనలు 16:8-11లో, క్రీస్తు పునరుత్థానము ముందుగానే తెలియజెప్పబడింది, ఇది అపొస్తలుల కార్యములు 2:25-28లో పేతురు చేత ఉల్లేఖించి చెప్పబడిన ప్రవచనమై యుండింది.

దేవుని సంపూర్ణ ప్రత్యక్షత - ఆయన స్వభావము, శక్తి, మరియు చిత్తము - యేసు క్రీస్తు ద్వారా మాత్రమే తెలిసికొనబడగలదు (యోహాను 10:30; 14:9; 17:3-8). ఇందుచేతనే క్రొత్త నిబంధన, అది ఒకసారి పూర్తిచేయబడిన మీదట, సమస్త ప్రత్యక్షత సమాప్తమయ్యింది. క్రీస్తు వచ్చినప్పుడు, ఆయన అపొస్తలులకు దేవున్ని బయలుపర్చాడు. క్రీస్తు ఆరోహణుడైన తరువాత, ప్రత్యక్షతను పూర్తిచేయుటకును, అద్భుతముల ద్వారా అపొస్తలుల నోటి మాటలను ధృవీకరించుటకును ఆయన పరిశుద్ధాత్మను పంపించాడు (మార్కు 16:20; యోహాను 16:12, 13; హెబ్రీయులకు 2:1-4). ఈ రోజుల్లో ఒకనికి ఎడతెరిపిలేని ప్రత్యక్షత అవసరమవుతుందని చెప్పుకొనడం, దేవుడు చివరిసారిగా క్రీస్తు ద్వారా మాటలాడలేదను అంతర్భావమునిస్తుంది!

రక్షణార్థమైన విశ్వాసమును పుట్టించు లక్ష్యమును సాధించడానికి అద్భుతములు మరియు కడవరి ప్రత్యక్షత కలిసి సాగుతుంటాయి (మార్కు 16:15-20; యోహాను 20:30, 31). "రాబోవు యుగసంబంధమైన శక్తుల ప్రభావమును" అనుభవించడానికి (హెబ్రీయులకు 6:5-6), మనకు అతి గొప్ప శక్తులు అంటుబాటులో నుండు నిత్య "యుగము"తో, ఆది పరిశుద్ధులు సాక్షికంగా పాల్గొన్నారు.

పాత మరియు క్రొత్త నిబంధనల మధ్య గల ఈ తారతమ్యములను గమనించండి:[13]

| **పాతనిబంధన: ప్రవక్తలు** | **క్రొత్త నిబంధన: క్రీస్తు** |
|---|---|
| దేవుని చేత పిలువబడిన మనుష్యులు | దేవుని కుమారుడు |
| ప్రవక్తలు అనేకులు | ఒక్క కుమారుడు |
| కొంచెము కొంచెముగాను అసంపూర్తిగాను ఉండిన సందేశం | చిట్టచివరి మరియు సంపూర్తి సందేశం |

ఈ దినముల అంతమందు దేవుడు **కుమారుని ద్వారా మనతో మాటలాడెను.** ఇక్కడ "మాటలాడెను" (*laleō*) అని అనువదింపబడిన మాట దైవికమైన ప్రత్యక్షతలను సూచించడానికి హెబ్రీ పత్రికలో తరచుగా ప్రయోగింపబడింది (2:2–4; 3:5; 7:14; 9:19–20; 11:16; 12:24, 25). యూదా 3 ఇదే భావమును ప్రస్తావిస్తుంది. "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధ."

ఒకడు ఈ జీవితంలో దేవుని యొద్దకు ఆయన నిత్యుడైన కుమారుని ద్వారా అత్యంత సమీపంగా సమీపింపగలడు. తండ్రి యొద్దకు చేరడానికి కుమారుని ద్వారా అందుబాటులో నున్నదే ఒక మార్గమై యున్నది (యోహాను 14:1–6). పాత నిబంధన ద్వారా మాటలాడింది మరియు ఇంకను క్రొత్త నిబంధనలో మాటలాడుచున్నది, దేవుడే. పౌలు పత్రికల్లో "ప్రభువు వాక్యము" అని చెప్పబడిన పదజాలము యేసు అంతకు మునుపు బోధించిన సంగతులకు సంబంధించినదై యున్నది (1 థెస్సలొనీకయులకు 1:7–8; 4:15). "నేను కాదు, ప్రభువే" అని జారీచేయబడిన ఆజ్ఞ, దాని ధ్వనింపు ప్రకారం, "ప్రభువు యొక్క మాయయే" అయియుండింది (1 కొరింథీయులకు 7:10; 14:37 చూడుము).

"మృతుల పునరుత్థానము గూర్చినదయితే, *'నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, మరియు యాకోబు దేవుడనని'* మీతో దేవుడు చెప్పిన మాటలను మీరు చదువలేదా? ఆయన సజీవులకే, గాని మృతులకు దేవుడు కాదు" అని పలుకు, దేవుడు మోషేతో మాటలాడాడు, ఈ విషయం నిర్గమకాండము 3:6లో వ్రాయబడి యున్నది (మరియు అటుతరువాత LXXలో నుంచి యేసు చేత ఉల్లేఖించి చెప్పబడింది). మొదటి శతాబ్దము నాటి జనులతో దేవుడు మాటాలాడుచుండెనని హెబ్రీ పత్రిక మూల గ్రంథ పాఠము యొక్క సరైన అనువాదము ద్వారా ఇది నిర్ణాయాత్మకంగా రుజువవుతుంది.

ఆయన నేడు అదే విధంగా – తన కుమారుడు మరియు ప్రేరేపింపబడిన అపొస్తలులు మరియు వారి సహచరుల రచనల ద్వారా – మనతో మాటలాడుచున్నాడు. వారి మాటలు చాలినంతగా చేయబడిన అనువాదముల ద్వారా నానా విధములైన భాషాంతరీకరణములలో మనకు అందుబాటులోనికి వచ్చాయి. యేసు మరియు అపొస్తలులు ఆదిమ హెబ్రీ భాషకు బదులుగా, ఇటువంటి భాషాంతరీకరణము (the LXX) నుంచి ఉల్లేఖించి పలికారు. నిజముగా, దేవుడు మనతో ఇంకను బైబిల్ యొక్క ఆ యా అనువాదముల ద్వారా మాటలాడుచునే యున్నాడు!

యేసును గూర్చి మనకున్న సర్వోచ్ఛమైన దృష్టికోణమును అవినీతిమయం చేయు దేనినైనను అనుమతించ రాదు. ఆది క్రైస్తవులు ఆయన ప్రాధాన్యతను అవగాహన చేసికొనలేని అపాయంలో పడిపోయారు, గనుక యేసు గుర్చి మన దృష్టిలో గల గౌరవప్రదమైన స్థాయిని తగ్గించడానికి అది సందేహములు లేక అపనమ్మకమును పొగమంచు చేత మసకబార జేయబడకుండునట్లు మనము తగు జాగ్రత్తలు వహించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

యేసు, దేవుని కుమారుడని ఎందుకు పిలువబడవచ్చునో, రాబర్ట్ మిల్లిగన్ సుదీర్ఘంగా ఇలా వివరించాడు: (1) లోకాతీతమైన రీతిలో కన్య మరియ ఆయనను గర్భమున ధరించుట మరియు ఆయనకు జన్మనిచ్చుటనుబట్టి (లూకా 1:35); (2) అపొస్తలుల కార్యములు 13:32–33లో పౌలు సెలవిచ్చుచున్నట్టుగా, మృతులలో నుంచి ఆయన తిరిగి లేచుటనుబట్టి (ప్రకటన 1:5 చూడుము); మరియు (3) "తండ్రి వలన అద్వితీయ

కుమారునిగా పుట్టినందునుబట్టి”[14] పిలువవచ్చును. యేసు ఆది యందు తండ్రి చేత సృజింపబడెననే అవగాహన చొప్పున ఆయన “పుట్టినట్లయితే,” దేవుడు సమస్తమును ఆయన ద్వారా చేసియుండలేదు (హెబ్రీయులకు 1:2; యోహాను 1:1-3).

మిల్లిగన్ చెప్పుతున్న ప్రకారం, క్రీస్తు శరీరధారి యగుట ద్వారా కుమారుడయ్యాడు, కాని ఆయన శరీరధారి కాక మునుపు ఆయన “వాక్యమై” యుండెను (యోహాను 1:1, 2) మరియు ఆ కాలమునకు ముందు తండ్రితో కూడ అనాది స్థితిలో ఉండెను. “దేవుని కుమారుడు” అనే పదజాలమును మనము యేసునకు వర్తింపజేయవచ్చు, ఏలయనగా అటుతరువాతి కొంత కాలము వరకు అబ్రాహాము, అబ్రాము అయియుండెనని మనకు తెలిసి కూడా, “అబ్రాహాము కల్దీయుల దేశమైన ‘ఊరు’ను విడిచివెళ్లెనని” మనము చెప్పుకొనుచుండు విధంగా, యేసు తన నిత్య స్వభావములో ఉపస్థితుడై యుండెను. “దేవుని కుమారుడు” అనే పదజాలము క్రీస్తు యొక్క దైవిక స్వభావమునకు ఇప్పుడు మరియు ఆయన యొక్క పూర్వ శారీరక ఉనికికి వర్తింపజేయబడవచ్చు. మత్తయి 4:3, 6లో, అపవాది సంశయాత్మకంగా యేసుతో మాటలాడుచుండెనని స్పష్టమగుచున్నట్టు, వాడు ఇట్టి వ్యక్తీకరణమును ప్రయోగించాడు; మత్తయి 14:32-33లో, అపొస్తలులు ఆయనను కీర్తిస్తూ, క్రీస్తును “దేవుని కుమారుడుగా” ప్రస్తావించారు. ఇదే బిరుదును పౌలు రోమీయులకు 1:2-7లో ప్రయోగించినట్టు అగుపిస్తుంది. “దేవుని కుమారుడు” అనే పదజాలము, తండ్రి మహిమలో ఆయన సంపూర్ణ ఏకత్వముగలవాడని అర్థమిచ్చునట్లు, దేవునితో ఏకమైయున్నవాడని అర్థమిచ్చుచున్న పదజాలంగా హెబ్రీ పత్రిక పరిగణిస్తుంది. “దేవుని కుమారుడు” అనే నామము యేసు యొక్క గుణశీలమంతటిని సూచిస్తుంది.

దేవుడు తన తండ్రియై యున్నాడని యేసు సెలవిచ్చినప్పుడు, ఆయన తానే దేవుడై యున్నట్టు చెప్పుచున్నాడని యూదులు సాధికారంతో చెప్పుకున్నారు (యోహాను 10:33). ఇదొక తప్పుడు సాధికారపూర్వక ప్రకటన అయియుండినట్లయితే, యేసు నిజముగా మరణమునకు అర్హుడవుతాడు. “దేవుని కుమారుడు” అని చెప్పబడడు “దేవునితో ఏకమై యున్నవాడు” అనే అర్థం చెప్పుకుంటే, అది తండ్రి యొక్క దేవత్వములో గల సంపూర్తి ఏకత్వమును సూచిస్తుంది. ఆయన “కుమారుడు” అయియున్నాడు గనుక, ఆయన “సమస్తమునకు [సకల సృష్టికి] ప్రభువై” యున్నాడు (అపొస్తలుల కార్యములు 10:36). 2వ వచనంలోని ఈ పదజాలము యొక్క అక్షరార్థమైన అనువాదం “ఒక కుమారుని చేత” అనేదైయున్నప్పటికిని, “పదమును గూర్చిన నిరపేక్షమైన గ్రహింపుతో నామవాచకము ప్రయోగింపబడింది మరియు అది క్రమబద్ధమైన నామమునకు సమానమైనదై యున్నదని” సైమన్ జే. కిస్టెమేకర్ వ్యాఖ్యానించాడు.[15]

ఈ పత్రికలోని మొదటి మూడు నాలుగు వచనములు పత్రిక అంతటికి సరిపడు ప్రధానాంశమును ఏర్పరచుచున్నవి. దేవుడు తన ప్రత్యక్షతలను బయలుపరచిన పద్ధతి, కాలము, మరియు ప్రతినిధులు పేర్కొనబడియున్నవి.[16] వచనములు ఒకటి మరియు రెండు ప్రధానాంశమును నిర్దిష్టంగా తెలుపుచుండగా, వచనములు మూడు మరియు నాలుగు క్రీస్తు యొక్క దైవికమైన గుణలక్షణములను గూఢముగా విశదపర్చుచున్నవి.

**కుమారుని స్వభావము మరియు మహిమ (1:2, 3-4)**

**[2]... ఆయన ఆ కుమారుని సమస్తమునకును వారసునిగా నియమించెను. ఆయనద్వారా ప్రపంచములను నిర్మించెను. [3]ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వముయొక్క మూర్తిమంతమునైయుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి.**

క్లుప్తమైన ఈ వాక్యభాగంలోని ఏడు ఆశ్చర్యమును గొలుపు ప్రకటనలు క్రీస్తు యొక్క దైవికమైన స్వభావమును మరియు ఆయన మహిమ యొక్క సారాంశమును తెలుపుతున్నాయి. మనము వీటిని పరిశీలిస్తూ, మనకు ఆయనతో గల సంబంధమునకు సంబంధించినంత వరకు, దైవికమైన ఒక్కొక్క గుణలక్షణము యొక్క అర్థమేమైయున్నదో లోతుగా యోచించుదాము.

**వచనము 2.** యేసు **సమస్తమునకు వారసుడై యున్నాడని** ప్రకటింపబడింది. ఈ పదజాలము కీర్తనలు 2:8ని ప్రతిధ్వనిస్తుంది, "జనములతోసహా" సమస్తము ఆయనకు వాగ్దానము చేయబడి యున్నవని ఈ రిఫరెన్సు చెప్పుచున్నది. ఇప్పుడు క్రీస్తు సమస్తముపై సర్వోచ్ఛమైన పరిపాలకుడై యున్నాడు (కొలొస్సయులకు 1:18; ఎఫెసీయులకు 1:22, 23). ఈ సత్యమును హెబ్రీ పత్రిక రచయిత 2:5-9లో సవిస్తరంగా తెలియజెప్పాడు: "యేసు, చివరి ఆదాముగా, సమస్తము ఆయన పాదముల క్రింద ఉంచబడినవాడై యున్నాడని" వివరించాడు. ఆయన "సమస్తమును" (*pantōn*, from the word *pas*) అని పేర్కొనుచున్నాడు, ఇదొక విశాలమైన అభివ్యక్తమై యుండి, "మానవ జాతి" అని అర్థమియ్యవచ్చు లేదా ఇహపరలోకమందలి సమస్తమును కలుపబడియున్న "సమస్తము" అయియుండవచ్చు. "సమస్తము"లో యుగయుగాలుగా విమోచింపబడినవారున్నారని నిస్సందేహంగా చెప్పుకొనవచ్చు. కాబట్టి, మనము క్రీస్తువారమై యున్నాము, క్రీస్తు దేవుని వాడు, మరియు క్రీస్తుదై యున్న సమస్తము, మనదై యున్నది (1 కొరింథీయులకు 3:21-23). ఆయన "వారసుడై" యున్నాడు ఎందుకనగా, దేవుని "కుమారుడు" ఒక్కడే. క్రీస్తునకు వేరుగా మనకు కుమారత్వము లేదు, సరికదా వారసత్వము సహితం లేదు. నిశ్చయంగా విమోచింపబడిన వారికి దేవుడు సమకూర్చిన అసంఖ్యాకమైన నిధులకు అందరినీ అహ్వానించడానికి ఆయన బాహాటంగా తెరువబడియున్న ద్వారమై యున్నాడు. గనుక మహిమాన్వితమైన ఈ సత్యమును మననం చేయువాడెవడును ఆశ్చర్యము మరియు ఆనందంతో ఉక్కిరిబిక్కిరై ఊపిరాడకుండా ఉండజాలడు.

యేసు తన ప్రస్తుత స్థానమును ఎప్పుడు చేపట్టాడో మనము కచ్చితంగా చెప్పలేము, కాని "సర్వాధికారము" ఆయనకియ్యబడిందని ఆయన ఘోషించిన కాలము నాటికల్లా, కచ్చితంగా అది జరిగియుంటుంది (మత్తయి 28:18). ఆయన మరణించి, పాతిపెట్టబడి, తిరిగి లేచిన దానికి ఫలితంగా క్రీస్తు హెచ్చింపబడెనని ఫిలిప్పీయులకు 2:5-9లో పౌలు ప్రకటించాడు. ఈ వచనాల్లో మనకు అర్థంకానివి అనేక విషయాలున్నప్పటికిని, దేవుని కుమారుడు గొప్పగా హెచ్చింపబడిన సత్యమును మనము మన మనస్సులో ఉంచుకొనవలెను.

**ఆయన (క్రీస్తు) ద్వారా ఆయన ప్రపంచములను నిర్మించెనని** రచయిత సెలవిస్తున్నాడు. "ప్రపంచములు" (*aiōnas*) అనే పదము బహువచనంలో ఉన్నప్పటికిని, NIV మరియు

మొఫ్ఫట్ అనువదించుచున్నట్టుగా దీనిని "ప్రపంచము" లేదా "విశాల విశ్వము" అని అనువదించవచ్చు.

సృష్టి క్రమములో క్రీస్తు పాల్గొన్నాడు, ఆయన లేకుండా ఏదియు సృజింపబడలేదు (యోహాను 1:1–3). అలెగ్జాంద్రియాకు చెందిన యాజకుడైన ఏరియస్ (క్రీ.శ. సుమారు 250 – సుమారు 336), యేసు సృజింపబడిన వ్యక్తియై యుండెనని సాధికారంతో చెప్పాడు. అతడు చెప్పింది తప్పని నిరూపిస్తూ, గ్రీకు మూలపురుషుడైన అథనేషియస్ (క్రీ.శ. సుమారు 293 – సుమారు 373). యోహాను వ్రాసిన సువార్త, మొదటి అధ్యాయంలో నుంచి సమాధానమిచ్చాడు: సమస్తమును సృష్టించు క్రమములో యేసు జోక్యముగలవాడై యుండెను గనుక, ఆయన తానే ఒక సృజింపబడిన ప్రాణియై యుండజాలడు! యేసు సృజింపబడిన ఒక ప్రధాన దూతయై యుండెనని ఈ రోజుల్లో సాధికారంతో చెప్పుకొనువారెవరైనను ఇదే హేతువు చేత తప్పని నిరూపింపబడుదురు. అనేకులు ఈ విషయాన్ని సందేహించినప్పటికిని, ఆదికాండము 1:1, 26లో వలె దైవత్వములో గల క్రీస్తు యొక్క ఉనికి దేవుని బహువచన నామం "ఎలోహిమ్" ద్వారా (*'elohim*) సూచింపబడవచ్చు.

సృష్టి క్రమములో ప్రదర్శింపబడిన అమితంగా ఆశ్చర్యమునుగొలుపు శక్తిని మనము ఊహించుకొనగలిగినట్లయితే, దేవునిని మనము ఎట్టి గ్రహింపులోనైనను పరిమితం చేయలేకపోదుము. ప్రతి అవిశ్వాసి చేసేది సరిగ్గా ఇదే, ఏలయనగా అందులో సమస్తమునుగల అంతరాళము యొక్క విస్తృతమును సృజించగలిగినంత గొప్పవాడైయున్న దేవుని గూర్చి వాడు భావించుకొనజాలడు. యేసు సమస్తమును సృజించాడని అంగీకరించడానికి విశ్వాసియైన వాడు ఎటువంటి సమస్యను ఎదుర్కొనడు. వాడు నల్ల నక్షత్రాలు (*black holes*), నవ్యతార (*novae*) అంతకు పూర్వం తెలియని అంతరిక్షంలోని నక్షత్రములు లేదా గ్రహముల గూర్చిన ఆవిష్కరణముల చేత ఆందోళనచెందాల్సిన అవసరమే లేదు. అనుదినము మనకందుచుండు కొత్త కొత్త వార్తలు మనము అతి గొప్ప ఆశ్చర్యముతోను, హర్షధ్వానాలతోను ఆరాధించునట్లు మనలను చేయవలెను ఎందుకనగా తద్వారా మనము దేవుని అధికారము, శక్తి, మరియు జ్ఞానము గూర్చి ఇంకా ఎక్కువ తెలిసికొనుచున్నాము.

నూతన ఆవిష్కరణలు మన విశ్వాసమును కుదిపివేసినట్లయితే, మన దేవుని గొప్పతనము మరియు మహాత్మ్యము గూర్చి మనకు గల పరిమితమైన దృక్పథమే ఇందుకు కారణం. అమితమైన ఆశ్చర్యమును గొలుపు అధికారము మరియు సామర్థ్యముగల సృష్టికర్తను గూర్చిన నిదర్శనము మన నరనరాల్లో ధ్వనించుచున్నది. మన తలలో ఎన్ని వెంట్రుకలున్నాయో ఎరిగియుండునంతగా దేవుడు తన బిడ్డలైనవారి ఒక్కొక్కరి గూర్చి శ్రద్ధ వహిస్తున్నాడు. గనుక ఆయన మనల గూర్చి అత్యల్పమైన విషయాల్లో సహితం శ్రద్ధవహించు దేవుడై యున్నాడని నిస్సందేహంగా చెప్పుకొనవచ్చు (లూకా 12:6, 7).

"ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెనని" చెప్పబడిన పదజాలం, ఆది సంఘంలోని ఒక క్రైస్తవ గానమును గూర్చిన లేదా విశ్వాసము విషయమై ఒప్పుకోలును గూర్చిన జాడయై యుండవచ్చునని చెప్పడంలో, ఎఫ్. ఎఫ్. బ్రూస్ సరైనవాడై యుండవచ్చు (యోహాను 1:3; కొలొస్సయులకు 1:16 చూడుము).[17] మొదటి నాలుగు వచనాల్లో గల భాష క్రీస్తును గూర్చిన స్తుతిలో ఎంతో మహనీయమైనదై యున్నది గనుక అది ఆది క్రైస్తవులు

పాట పాడుచుండగా వారిలో చేసిన స్వరాలతో కూడ ప్రతిధ్వనిస్తున్నట్టు అగుపిస్తుంది.

**వచనము 3.** కుమారుడు దేవుని **మహిమ యొక్క తేజస్సు** అయియున్నాడని చెప్పబడుతుంది. ఇచ్చట మనము క్రీస్తు యొక్క గొప్పతనాన్ని చూస్తున్నాము, తన తండ్రి మహిమను ఆయన ప్రతిబింబిస్తున్నాడు. "తేజస్సు" (*apaugasma*) అనే పదము "ప్రకాశించుట," లేక "దేవుని మహిమను ప్రతిబింబించునది" (RSV) అనే అర్థమీయవచ్చు. "దేవుని మహిమ యొక్క ప్రకాశమానమైన వెలుగు మరియు ఆయన స్వభావము యొక్క సంపూర్ణమైన నకలు" అని జెరూసలేమ్ బైబిల్ చెప్పుతుంది. ఏది ఏమైనా, సూర్యచంద్రులు వాటి వెలుగును పరోక్ష సహాయంతో ప్రతిబింబిస్తున్నట్టుగా, కుమారుడు దేవుని మహిమను ప్రతిబింబిస్తున్నాడని సూచించడం తప్పు. "అది సూటియైన ప్రకాశం" అనేది శ్రేష్ఠమైన వర్ణన.

"ఆయన మహిమ యొక్క తేజస్సు" అనే పదజాలమునకు, "అదృశ్యదేవుని స్వరూపము" (కొలొస్సయులకు 1:15) మరియు "దేవుని స్వరూపము" (ఫిలిప్పీయులకు 2:6) సమానాంతరమైనవై ఉన్నాయి. పాత నిబంధనలో దేవుని మహిమ మానవ కన్నులకు అంధత్వము కలుగజేయునంత ప్రకాశమానమై యుండింది (నిర్గమకాండము 34:29-35). తేజోమంతము యేసు రూపాంతరము చెందిన సమయంలో అగుపించిన దృశ్యమును స్మరణకుతెచ్చు విషయమై యున్నది (మత్తయి 17:2; మార్కు 9:2, 3; లూకా 9:29). ఆ క్షణంలో, ఆయన *shekinah* తో (అక్షరాలా, "నివసించుట") వెలుగుమయమయ్యాడు, అనగా, పాత నిబంధనలో దేవుని సన్నిధి చిత్రింపబడింది. వారు యికమీదట మోషే మాటలు ఆలకించ నవసరం లేదు, కాని యేసును వారి అంతిమ అధికారిగా స్వీకరించవలసి యుంటుందని ఆ సమయంలో అపొస్తలులకు అగుపించిన మహిమ వారిని ఒప్పించి యుంటుంది. ఈ సత్యమును ఉద్ఘాటించడానికి దేవుడు, "ఈయన మాట వినుడి!" అని చేర్చాడు.

ఇచ్చట వర్ణింపబడిన మహిమ దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత క్రీస్తునందున్నదని తెలియజెప్పే ప్రదర్శనయై యున్నది (కొలొస్సయులకు 2:9). యేసు యొక్క స్వభావమే దేవత్వమై యున్నదని చూపించడం, గ్రంథకర్త యొక్క తాత్పార్యమై యున్నదనుటకు ఒక నిదర్శనమై యుండింది.

ఆయన దేవత్వమును రుజువు చేయడానికి నాలుగవ శతాబ్దములో చర్చోపచర్చ అవసరమై యుండింది, ఎందుకనగా క్రీస్తు స్వభావమును అపార్థం చేసికొనడమంటే, తత్ఫలితంగా సువార్త యొక్క లక్షణమంతటిని బలహీనపర్చుటయే అవుతుంది. వాస్తవానికి, మనకు క్రీస్తును గూర్చిన తప్పుడు భావం ఉన్నట్లయితే, దేవుని సంగ్రహ సారముగా గాక, దేవత్వము యొక్క ఒక "సాక్షాత్కారముగా" మాత్రమే ఆయనను లెక్కించినట్లయితే, మన జీవితాలన్నీ తప్పవుతాయి. ఈ ఘోషణ, "వాక్యము దేవునితో ఉండెను, వాక్యము దేవుడై యుండెను" అని యోహాను చేసిన ప్రకటనకు సమానాంతరమైనదై యున్నది (యోహాను 1:1).

దేవుడు మనకు తన చిత్తమును తెలియజేయు విధానము గూర్చి చెప్పి, క్రీస్తునందు సాక్షాత్కారమైన దేవుని మహిమను గ్రంథకర్త తదుపరి ఉద్ఘాటిస్తున్నాడు. మొదటి శతాబ్దములో ఈ సత్యము ఎందుకింత ప్రధాన్యమైనదై యుండినట్టు? యూదులు దేవాలయము యొక్క

అందచందాలలో అతిశయించారు గనుక దానిని వారితో కూడ నున్న దేవుని సన్నిధి యొక్క సాక్ష్యాత్కారముగా దృష్టించారు. క్రీస్తు మహిమ దేవాలయము మహిమ కంటె ఎంతో అధికమైనదనియు, ఈ దేవాలయం త్వరలోనే (క్రీ.శ. 70లో) ఎప్పటికీ నిలువకుండా విధ్వంసమగుననియు క్రైస్తవులై యుండిన యూదులు అర్థంచేసికొనవలసిన అవసరం ఏర్పడింది.

**క్రీస్తు, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యున్నాడు**. ఎలాగైతే ఒక నాణెముపై గల ప్రతిరూపము, అది తయారుచేయబడిన మూస[18] రూపమునకు సమరూపముగలదై యుంటుందో, అలాగే దేవుని కుమారుడు "ఆయన స్వభావము యొక్క (మూసలో పోసిన) ముద్రను ధరించియున్నాడు" (RSV). "మూర్తిమంతము" (*charaktēr*) అనే పదం క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడింది, మరియు అది సరియైన ప్రత్యుత్పత్తిని సూచిస్తుంది. అయితే "character" అనే ఆంగ్ల పదం ఇచ్చే అర్థంతో నిమిత్తం లేదు. మరొక చోట యేసు, దేవుని *eikēn* ("అదే స్వరూపం") అని సంబోధింపబడ్డాడు (2 కొరింథీయులకు 4:4; కొలొస్సయులకు 1:15). మానవుడు "దేవుని పోలికయై [eikōn]" యున్నాడని 1 కొరింథీయులకు 11:7 సెలవిస్తుంది. *Charaktēr* అనే పదం సరిగ్గా మరొకదాని నకలును సూచిస్తుంది, అయితే *eikōn* అనే పదం ప్రతినిధిపరమైన గుణములను మాత్రమే సూచిస్తుంది. యేసు, దేవుని అనగా ఆయన తండ్రి యొక్క సకల గుణములను కలిగియున్నాడు. ప్రాచీన రచయితయైన Theodore of Mopsuestia (A.D. 350–428) "వాక్యము దేవుడై యుండెను" (యోహాను 1:1) అనే పదజాలము, "ఆయన … సరిగ్గా దేవుని స్వభావము యొక్క అదే మూర్తిమంతమై యున్నాడు" అనే పదజాలమునకు సమానమైనదని చెప్పాడు.[19]

అలాగైతే, ఈ భాషాప్రయోగం చొప్పున, యేసు ఒక "నకలు" అయియున్నాడు – కాని అసలైన దానికి ఏదో ఒక భిన్నమైనదనేది దీనర్థం కాదు. "ఇంద్రియాతీతమైన సత్యమును ఉన్నది ఉన్నట్టుగా, కచ్చితంగా వర్ణించడానికి మానవుల భాష చాలనిదై యున్నందువలన మాత్రమే ఈ పదము ప్రయోగింపబడవచ్చునని" క్రిసొస్తం వివరించాడు.[20] అనువదింపబడిన పదములు మనలను పెడదోవ పట్టించనీయకూడదు, మరొక చోట గల సామాన్యార్థము నిచ్చు వాక్యభాగములను ఉల్లంఘించనీయకూడదు! క్రీస్తు, తండ్రితో కలిగియున్న సన్నిహిత సంబంధమునుబట్టి ఇతరమైన ఏ ప్రాణి కంటెను లేదా దేవదూతల కంటెను అతీతమైనవాడై యున్నాడు. ఆయన తండ్రి నుంచి విశిష్టముగా నున్న మరొక వ్యక్తి అయినప్పటికిని, ఆయన దైవికమైనవాడును, దేవుడు కలిగియున్న అవే స్వభావములను కలిగియున్నవాడునై యున్నాడు (యోహాను 10:30; 17:20–21).[21] విభిన్న పూజా విధానములను అనుసరించువారు, వారు ప్రాచీనమైనవారైనా లేదా ఆధునికమైనవారైనా, యేసు మర్త్యమైన ఒక మానవుడు మాత్రమే లేదా అత్యున్నతమైన దేవదూత మాత్రమే అయియున్నాడని ప్రకటించువారు, హెబ్రీ పత్రికలోని అర్థమునంతా బొత్తిగా అర్థం చేసికొనలేకపోతున్నారు. యేసు, తండ్రి యొక్క స్వభావమును కలిగియున్నాడు: ఇది అమితంగా ఆశ్చర్యమును గొలుపు అంశమై యున్నది, కాని అది లేఖనములలో స్పష్టంగా ఘోషింపబడిన సత్యమై యున్నది! ఈ వ్యక్తీకరణము క్రీస్తు యొక్క దేవత్వమునకు సంబంధించిన అతి గొప్ప మరియు అత్యంత గంభీరమైన ఘోషణయై యున్నది. "మూర్తిమంతము" లేదా "స్వభావము" (*hupostasis*) అనేది ఒకరి

ఉనికి లేదా సారమై యున్నది. ఈ వాక్యభాగము నిస్సందేహంగా, దేవుడు కలిగియున్న అదే స్వభావమును యేసు కూడ కలిగియున్నాడనే దృష్టికోణానికి చేదోడుగా నిలుస్తుంది.

తరువాత, క్రీస్తు, **తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచున్నాడని** రచయిత చెప్పుచున్నాడు. ఇది కొలొస్సయులకు 1:17 గల అదే ఆలోచనయై యున్నది: "ఆయన అన్నిటి కంటె ముందుగా ఉన్నవాడు, ఆయనే సమస్తమునకు ఆధారభూతుడు." ఇదొక దైవాధీనమైన కార్యముతో కూడిన వర్ణనయై యున్నది. సకల సృష్టి దేవుని "వాక్కు" (*rhēma*) చేత సృజింపబడినట్టుగానే, అది ఆయన వాక్కు – కాపాడి సంరక్షించుటకు ఆయనకు గల శక్తి – చేత సంరక్షింపబడుతుంది. ఆయనే సమస్తమును సృజించినవాడనేది ఎంత నిస్సందేహమైనదై యున్నదో, ఆయన లేకుండా ఏదియు ఉనికి కలిగియుండజాలదనేది కూడ అంతే నిస్సందేహమైనదై యున్నది.

ఇచ్చట ప్రకటింపబడిన విషయం ఆయన ఈ విశాల విశ్వము యొక్క క్రమమును మరియు శ్రేయస్సును నిర్వహిస్తున్నాడని కూడ అర్థమీయవచ్చు. "సమస్తము" అన్నప్పుడు, దేవదూతలు, మానవులు, సూర్యచంద్ర నక్షత్రాదులు కూడ అందులో ఉన్నాయి (ఆదికాండము 1:14–19). యేసు ఈ లోక క్రమమును నిర్వహించుటకుగాను, ఏదో ఒకటి చేయడం ద్వారా లేదా ఏదో ఒక వాక్కు సెలవియ్యాడం ద్వారా ప్రతి దినం ఒక అద్భుతకార్యమును చేయుచున్నాడనేది దీని అర్థమా? కాదు, ఏలయనగా ఒక క్రమమైన పద్ధతిలో ప్రవర్తించడానికి కొనసాగుచునే యున్న ఒక భౌతిక విధానమును ఆయన ఆదిలో వ్యవస్థీకరించాడు. ప్రతి రోజు ఉదయం సూర్యుడు ఉదయిస్తున్నాడు ఎందుకనగా ఆది నుంచి కూడ ఆ విధానాన్ని మార్చడానికి యేసు తన వాక్కును సెలవియ్యలేదు. దీనిని మనము దేవుని సామాన్య సమకూర్పు అని చెప్పుకుంటున్నాము.

దేవుడు పలికిన మాట లోకములను శూన్యములో నుంచి సృష్టించింది (హెబ్రీయులకు 11:3). "సమస్తమును దాని పనులను నియమానుసార సరణిలో సాగించునట్లు చూచువాడు యేసే."[22] ఆయన యొక్క శక్తిమంతమైన, అధికారపూర్వకమైన, మరియు కార్యసార్థకమైన శక్తిగల వాక్కు చేత గ్రహాలు వాటి కక్ష్యలో ఉంచబడి ఉన్నాయి. దేవుడు సృష్టికర్తయై యున్నాడను భావము విశ్వసనీయమైనవారై యుండిన పాత నిబంధన యూదులకు సుపరిచితమైనదై యుండింది (యెషయా 40:21, 22 చూడుము). మనము ఈ విషయాల గూర్చి యింకా ఎక్కువ లోతుగా అధ్యయనం చేసి దేవుని సృజనాత్మకమైన శక్తి మరియు సమకూర్పును పూర్తిగా నమ్మవలసిన అవసరమున్నది.

క్రీస్తు, **పాపముల విషయములో శుద్ధీకరణము చేసెను**. ఆయన "పాపముల శుద్ధీకరణమును సమకూర్చాడని" NIV చెప్పుతుంది. సామాన్యమైనదిగా నున్న ఈ వ్యక్తీకరణములో సువార్త యొక్క ప్రధానాంశం కనుగొనబడుతుంది. మోషే ధర్మశాస్త్రం ప్రకారం, నీతి సంబంధమైన శుద్ధీకరణము బల్యర్పణలు గావించుట ద్వారా మాత్రమే సాధ్యమయ్యింది (హెబ్రీయులకు 9:22). యేసు సిలువ మీద చిందించిన రక్తము ద్వారా మన పాపములు క్షమింపబడు నిమిత్తము ఆయన సాధనోపాయమును సమకూర్చాడు. మనకు క్షమాపణ నిరంతరాయంగా అందుబాటులో నున్నదనేది మనము పొందగల మేలై యున్నది (1 యోహాను 1:7). "చేసెను" అనే మాట (*poiēsamenos*, from *poieō*), అనిర్దిష్ట కాలమును సూచించు అసమాపక క్రియా పదమై యుండుటనుబట్టి, ఈ కార్యము

గతంలో నెరవేర్చబడిందని చూపిస్తుంది, క్రీస్తు చేసిన విమోచనా కార్యము సంపూర్తియైనదని ఇది నొక్కివక్కాణిస్తుంది, హెబ్రీ పత్రికలో ఇదొక ముఖ్య విషయమై యున్నది.

యేసు కేవలము నీతి సంబంధమైన సరైన రీతిని బోధించుటకు, లేదా ఒక మాదిరియై యుండుటకు, లేదా ఒక హతసాక్షియై యుండుట కొరకు ఈ లోకమునకు రాలేదు. ఆయన మన పాపములను తొలగించి మనకు నిత్యజీవమును ప్రసాదించడానికి వచ్చాడు. ఏది ఏమైనా, పాపముల విషయములో శుద్ధీకరణము చేయడం ద్వారా దేవుని కుమారుడు మరెవ్వరును సాధించజాలని మహత్కార్యమును నెరవేర్చాడనేది ఇచ్చట మనముందున్న గొప్ప సత్యమై యున్నది. ప్రధాన యాజకుడు దేనిని చేయజాలకపోయెనో యేసు దానిని చేసాడు, ఏలయనగా యాజకుని చర్యలు ఒక్క సంవత్సరమునకు సరిపడు పాపక్షమాపణను మాత్రమే సమాకూర్చగలిగాయి. దీనికి వ్యత్యాసంగా, యేసు మన పాపముల నిమిత్తమైన సంపూర్ణమును, సదాకాలము నిలిచియుండునదైన క్షమాపణను సంపాదించాడు. మన కొరకు విజ్ఞాపనము చేయుటకు నిరంతరము జీవించుట ద్వారా ఆయన ఈ విమోచనా కార్యమును కొనసాగించుచున్నాడు (హెబ్రీయులకు 7:25).

కుమారుడు మన విమోచకుడై యున్నాడు. మన పాపముల విషయములో శుద్ధీకరణము చేసిన మీదట యేసు, **దేవుని కుడి పార్శ్వమున కూర్చుండెను**. యేసు స్తెఫనుకు పరలోకమందలి సింహాసనము యొక్క కుడి చేతి వైపున అగుపించినప్పుడు, ఆయన నిలిచియుండెను (అపొస్తలుల కార్యములు 7:56)! క్రీస్తు ఇప్పుడు "కూర్చుండి యున్నాడని" హెబ్రీ పత్రిక నొక్కి వక్కాణిస్తున్న విషయం, ఆయన విమోచనా కార్యము పూర్తయ్యిందని మనకు తెలియజెప్పుచూ, యేసు తనను తాను ఎడతెరిపి లేకుండా అర్పించుకొనుచున్నాడను ఏ సిద్ధాంతమైనను తప్పని తద్వారా నిరూపిస్తుంది.

ఇచ్చట ప్రస్తావింపబడిన ఉల్లేఖనము కీర్తనలు 110:1కి సంబంధించినదై యున్నది, ఇది హెబ్రీ పత్రికలో పదే పదే ఉల్లేఖించి చెప్పబడిన మూల వాక్యమై యున్నది (1:13; 8:1; 10:12-13; 12:2). హెబ్రీయులకు 10:11 క్రీస్తు కూర్చుండిన పరిస్థితికిని, అహరోను వంశస్థులైన యాజకులు ప్రతి దినము నిలువబడి యుండిన పరిస్థితికిని గల వ్యత్యాసాన్ని చూపిస్తుంది. యూదు మత యాజకులు కూర్చుండుటకు వారికి ఏ ఏర్పాటైనను చేయబడలేదు; గుడారములో కుర్చీ లేదు. చాలినంత రక్షణ నిమిత్తమై యూదు మత యాజకులు ఎడతెరిపిలేకుండా పనులు చేసారు. దీనికి తారతమ్యంగా, క్రీస్తు సిలువ మీద చేసిన కార్యం అనగా ఎప్పటికీ నిలిచియుండు తన విమోచనా కార్యం ద్వారా మనకు సంపూర్ణ రక్షణను తెచ్చాడు!

కీర్తనలు 110 దావీదు కుటుంబానికి చెందిన ఒక యువరాజుకు సంబోధింపబడింది. "దైవ సన్నిధిలో కూర్చుండి యుండుట, దావీదే స్వయంగా 'లోపల ప్రవేశించి' యెహోవా సన్నిధిని కూర్చుండినట్లు, దావీదు కుటుంబమునకు అదొక ప్రత్యేకమైన ఆధిక్యతయై యుండిందని స్పష్టమవుతుంది" (2 సమూయేలు 7:18).[23] ఈ కీర్తన, ఆది సంఘం యేసు యొక్క మెస్సీయాత్వమును ప్రదర్శించడానికి అవసరమై యుండిన ప్రీతిపాత్రమైన రుజువునకు ఒక మూల గ్రంథ పాఠమయ్యింది. (మార్కు 12:37; అపొస్తలుల కార్యములు 2:34; 1 కొరింథీయులకు 15:25; ఎఫెస్సీయులకు 1:20-21 చూడుము.) ఆయన చేసిన పని సంపూర్తి అయ్యింది గనుక ఆయన విశ్రాంతిలో ఉన్నాడని మాత్రమే కాదు, కాని ఆయన

దేవునితో కూడ కూర్చుండి పరిపాలిస్తున్నాడని కూడ చూపించడానికి అది ప్రయోగింపబడింది (అపొస్తలుల కార్యములు 2:33–36). ఆయన "అధిపతి మరియు రక్షకుడునై యున్నాడు" (అపొస్తలుల కార్యములు 5:31) గనుక తన తండ్రితో కూడ సింహాసనాసీనుడై యున్నాడు.

## క్రీస్తు, దేవుని కుమారుడు, దేవదూతల కంటెను ఉన్నతమైనవాడు (1:4–14)

**1:4–7**

**[4]దేవదూతలకంటె ఎంత శ్రేష్ఠమైన నామముపొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై, ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను.**

**[5]ఏలయనగా**

**–నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను అనియు, ఇదియుగాక**

**–నేను ఆయనకు తండ్రినైయుందును, ఆయన నాకు కుమారుడైయుండును అనియు ఆ దూతలలో ఎవనితోనైన ఎప్పుడైనను చెప్పెనా?**

**[6]మరియు ఆయన భూలోకమునకు ఆదిసంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనకు నమస్కారము చేయవలెనని చెప్పుచున్నాడు.**

**[7]–తన దూతలను వాయువులుగాను తన సేవకులను అగ్ని జ్వాలలుగాను చేసికొనువాడు అని తన దూతలను గూర్చి చెప్పుచున్నాడు ...**

4వ మరియు 5వ వచనంలో, దేవదూతలకు సంబంధించి, యేసు హెచ్చింపబడిన స్థానము గూర్చి మరియు ఆయన ఏమైయుండెనో, రచయిత చెప్పాడు. అనగా, ఎవడును క్రైస్తవ్యము నుంచి వెనుదిరుగ కూడదు, ఏలయనగా దేవదూతలు మరియు ప్రవక్తల కంటె క్రీస్తే అధికుడై యున్నాడనేది ఆయన చెప్పదలచిన విషయమై యుండింది. ఈ తారతమ్యమును మూడు సత్యములలో సూచిస్తూ, (1) క్రీస్తునకు ఏమయ్యింది, (2) ఆయన ఎవరై యున్నాడు, మరియు (3) గౌరవనీయమైన ఆయన స్థానము గూర్చి నొక్కివక్కాణిస్తున్నాడు.

"క్రీస్తునకు దేవదూతలపై గల ఆధిక్యత గూర్చి ఎందుకు వాదించాలి?" అని మనము ప్రశ్నించవచ్చు. యూదు మతము ప్రచలితమై యుండిన చివరి రోజుల్లో, దేవదూతలు అత్యధికంగా హెచ్చింపబడిన జీవులై యుండిరనియు,[24] పరలోక సంబంధమైన పరిశుద్ధ స్థలంలో పరచర్య చేయుచుండిన యాజకుడు మిఖాయేలు అయుండెననియు భావింపబడింది.[25] ఆత్మసంబంధమైన ఈ కార్యమునకు అతి గొప్ప దేవదూతల సేవ అవసరమై యుండిందని యూదులు నమ్మారు.

దేవదూతల గూర్చిన గందరగోళము మృత సముద్రపు వ్రాత పత్రుల చుట్టలలోని ప్రేరేపింపబడని మూల గ్రంథ పాఠములలో ప్రతిధ్వనిస్తుంది, ఇవి మెస్సీయా సంబంధమైన రెండు రూపములను నివేదిస్తున్నాయి. ఈ రెండింటిలో ఒకడు రాచరికపు మహానుభావుడై యుండెను, అతని రాచరికపు పరిపాలన దేవుని కుమారుని యాజకత్వపు పనుల కంటె అప్రధానమైదై యుంటుంది. రెండు రూపములు సహితం ప్రధాన దూతయైన మిఖాయేలు అధీనములో ఉండవలసినవై యుండెను. అనగా, "రాబోవుచుండిన లోకమును"[26] దేవదూతల సంబంధమైన వ్యక్తి పరిపాలించుననేది బోధనాంశమై యుండిందని మరొక

మాటలో చెప్పుకొనవచ్చు.

ధర్మశాస్త్రమునిచ్చుటలో దేవదూతలు పాల్గొనుచుండిరి గనుక, వారు యూదుల మధ్య గౌరవపూర్వకమైన ఉన్నత హోదాలో ఉంటున్నారని ఎంచబడింది. దేవదూతల సంబంధమైన వ్యక్తుల గూర్చిన ఈ సత్యము రచయిత నివేదించుచుండిన చర్చోపచర్చకు చాలిన హేతువై యుంటున్నది.

**వచనము 4.** దేవదూతల కంటె క్రీస్తే అధికుడని ఈ వచనము సెలవిస్తుంది, ఎందుకనగా ఆయన, **దేవదూతల కంటె ఎంత శ్రేష్ఠమైన నామము పొందెనో, వారి కంటె అంత శ్రేష్ఠుడయ్యాడు**. "[శ్రేష్ఠుడు] అయి" అనేది "[శ్రేష్ఠుడుగా] చేయబడినవాడై" అనే దాని కంటె ఉత్తమమైన అనువాదమై యున్నది ఎందుకనగా ఆయన "చేయబడిన" వ్యక్తియై యుండెనని రెండవ పదజాలము ధ్వనింపవచ్చు. "చేయబడినవాడై" అనే పదజాలము, యేసు దేవత్వములోని రెండవ వ్యక్తియై యుండెననియు, గనుక "సమస్తమును" సృజించెననియు యోహాను ఇచ్చిన సాక్ష్యమునకు విరుద్ధోక్తి యవుతుంది (యోహాను 1:3). "చేయబడినవాడై" అనే పదజాలము వాడబడుతున్న అనువాదమై యున్నట్లయితే, అది యేసు యొక్క మానవ స్వభావమును మాత్రమే సూచిస్తుంది. యేసు, దైవికమైనవాడు, నిత్యుడగు కుమారుడు, మానవుడయ్యాడు.

యేసు యొక్క మహోన్నతమైన "నామము" ఆయన ప్రదర్శించిన విధేయత మరియు మహిమపరచబడుట ద్వారా వచ్చింది (ఫిలిప్పీయులకు 2:8–11). ఆయన ఏమైయున్నాడో, ఏమేమి చేసాడో దానంతటినిబట్టి, ఆయనకు "కుమారుడు" అనే నామమున్నది, దేవదూతలను వర్ణించుటకు వాడబడు ఏ నామము కంటెను ఇది ఎంతో ఉత్తమమైనదై యున్నది.

కుమారుడు దేవదూతల కంటెను అతి గొప్ప స్థానమును, ప్రత్యేకార్హతను, మరియు అధికారమును కలిగియున్నాడు. దేవుని దూతలు కేవలము దేవుని సృష్టిజాలములోని పరిచారకులై లేదా పనివారై యున్నారు. RSV అనువదించుచున్నట్టుగా, "శ్రేష్ఠమైన" (*kreittōn*) అనే పదము "అతీతమైన" అనే అర్థమీయవచ్చు. *Tosoutos* అనగా "ఎంతో" మరియు *kreittōn* అనగా "శ్రేష్ఠమైన" అని అర్థమిచ్చు మాటలు, కుమారుని స్థానమును వర్ణిస్తున్నాయి. "ఏదో ఒక దాని కంటె ఉత్తమమైనది" అనే అభిప్రాయము హెబ్రీ పత్రికలో, నానా రూపములలో, పదమూడు పర్యాయములు ప్రయోగింపబడింది (1:4; 6:9; 7:7, 19, 22; 8:6; 9:23; 10:34; 11:16, 35, 40; 12:24).

యేసు, "దేవుని కుమారుడై" యుండి, ఇదే అవగాహన ప్రకారం కేవలము ఒక దేవదూతయై యుండెనని కొందరూహించి యుండవచ్చు (యోబు 1:6; 2:1; 38:7 చూడుము). హెబ్రీ పత్రిక గ్రంథకర్త, దీనికి పరస్పరం విరుద్ధంగా, యేసు దేవదూతలకు ఉన్నతమైనవాడని చూపిస్తూ, ఆయన దేవునితో కూడ కలిగియున్న సన్నిహిత సంబంధంగల స్థానమును వర్ణించుట ద్వారా ఈ సత్యమును ప్రదర్శిస్తున్నాడు. పాఠకులు, యేసు స్వభావము గూర్చి మొట్టమొదట సరైన దృష్టికోణాన్ని అబ్బజేసుకొనకుండానే, వారికి ఎదురయ్యే హింసలు మరియు వారి అల్పవిశ్వాసము వలన ఏర్పడు సమస్యలను ఎన్నడునూ ఎదుర్కొనలేరనే విషయాన్ని రచయిత నొక్కివాక్కాణిస్తున్నాడు.

యేసు శరీరధారి కాక మునుపు, ఆయన "వాక్యము" "Logos" (*logos*) అని పిలువబడ్డాడు. యోహాను 1:1, 14లో ఆయనకు అన్వయింపబడిన పదము, ఇదే. ఒక

సాదృశ్యము, బహుశా అది కూడా ఒక నిస్రాణమైనది, దేవుని గూర్చి తెలిసికొనబడగల సమస్త జ్ఞానము ఒక మాటలో ఉన్నట్లయితే, ఆయన – "వాక్యమై"యున్నవాడు – దానిని వ్యక్తంచేస్తాడనేదై యున్నది. కాబట్టి, యేసు, దేవునినే మూర్తీభవించినవాడై యున్నాడు (యోహాను 14:7–11). ఆయనను గూర్చిన ఈ బోధ, యేసును గూర్చి పౌలు ఎఫెసీయులకు 1:19–21లోను, ఫిలిప్పీయులకు 2:9–11లోను సెలవిచ్చిన దానికి సంపూర్ణంగా సరిపడునదై యున్నది.

గ్రంథకర్త వాస్తవానికి మౌనమును గూర్చిన చర్చను తర్కించాడు. ప్రాథమికంగా, ఆయన ఇలా సెలవిచ్చాడు, " 'నీవు నా ప్రియ కుమారుడవు, నేడు నేను నిన్ను కనియున్నానని' కుమారుని గూర్చి చెప్పబడింది కాని ఇటువంటిదే దేవదూతల గూర్చి ఎన్నడును సెలవియ్యబడలేదు, గనుక దేవదూతలు కుమారుని కంటె తక్కువైనవారని ఈ వాస్తవము రుజువు చేయుచున్నది." ఒకడు ఈ క్రింది విధములైన ప్రతిపాదనలు చేసికొనకూడదనే అంతర్భావాన్ని ఆయన తెలియజేసాడు: "ఏ దేవదూతయైనను 'కుమారుడు' (ఈ ప్రత్యేక సందర్భములో) అని పిలువబడనప్పటికిని, మనము ఒకరిని 'కుమారుడు' అని బాహాటంగా పిలువవచ్చు, ఎందుకనగా మనము ఇలా చేయకూడదని మనకు ఏదియు తెలియజెప్పబడలేదు." లేదు, ఈ పత్రిక మనపై ఈ క్రింది సహేతుకమును విధిస్తుంది: "దేవదూతలు కుమారులై యున్నారనుట గూర్చి ఏమియు చెప్పబడలేదు; దేవదూతలు కుమారులై యున్నారనుట గూర్చి ఏమియు చెప్పబడలేదు; కాబట్టి, ఇటువంటిది ఏదైనను సత్యమై యుండజాలదు." సత్యమైయున్న దానికి వ్యతిరేకమైన భావములను కలుగజేయు ఏ ఊహలనైనను మనము ఊహించుకొనజాలము.

**వచనము 5.** ఆయన ఎవరై యున్నాడో అనే వాస్తవము, యేసు దేవదూతల కంటె ఉన్నతమైనవాడని రుజువు చేయడానికి హెబ్రీ పత్రికలో ఇవ్వబడిన రెండవ సత్యమై యున్నది: **నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను అనియు, ఇదియుగాక, నేను ఆయనకు తండ్రినై యుందును, ఆయన నాకు కుమారుడై యుండును అనియు ఆ దూతలలో ఎవనితోనైనన ఎప్పుడైనను చెప్పెనా?**

"నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను" అనే ఉల్లేఖనము, మొదటి అధ్యాయంలో, పాత నిబంధనలో నుంచి ఎత్తి చెప్పబడిన ఏడు ఉల్లేఖనములలో మొదటిది, కీర్తనలు 2:7లో నుంచి తీసికొనబడింది. ప్రత్యేకమైన ఈ కీర్తన, ప్రకటన 12:5 మరియు 19:15లోని యేసునకు, మరియు ప్రకటన 2:27 ప్రకారం ఆయన రాజ్యపరిపాలనలో పాల్గొనుచున్న వారికి అన్వయింపవచ్చును.

కీర్తనలు 2:7 ప్రత్యేకమైన ఒక దేవదూతకు అన్వయింపబడిందని యూదులు అనుకొనియుండవచ్చు. ఉదాహరణ "దేవుడు, 'కుమారుడు' అని ఎవరి గూర్చి చెప్పుచున్నాడు?" అని యూదా మత బోధకున్ని, రబ్బీని ప్రశ్నించినట్లయితే, ఆయన, "స్పష్టంగా, దేవుడు బలమైన ఒక దేవదూత గూర్చి చెప్పుచున్నాడు, ఎందుకనగా దేవదూతలు తరచుగా 'దేవుని కుమారులు' అని పిలువబడ్డారు" అనే సమాధానం చెప్పవచ్చు (యోబు 1:6; 2:1; 38:7). ఏది ఏమైనా, క్రీస్తు, కుమారుడై యున్నాడేగాని దేవదూతల సంబంధమైనవాడు కాడనే విషయాన్ని మనముందుంచడం ద్వారా, హెబ్రీ పత్రిక ఈ దృష్టికోణాన్ని ఈ వచనాల్లోను మరియు తరువాతి వచనాల్లోను ప్రతివాదము చేత

పడగొట్టేస్తుంది. యేసు, ఆయన కుమారుడై యున్నాడని రెండు సందర్భములలో దేవునిచేత అంగీకరింపబడ్డాడు (మత్తయి 3:17; 17:5). దేవుడు ఒక దేవదూతను "కుమారుడు" అని సంబోధించానే సంగతిని ఏ ఒక్కరైనను సాధికారపూర్వకంగా చెప్పజాలరని హెబ్రీ పత్రిక రచయిత సెలవిస్తున్నాడు.

కీర్తనలు 2:7లోని ప్రవచనము క్రీస్తు శరీరధారి యగుట గూర్చి ప్రస్తావించడం లేదు, కాని ఆయన పునఃరుత్థానమును సూచిస్తుంది. సమాధిలో నుంచి క్రీస్తు ఆకాశములయందలి సింహాసనమునకు హెచ్చింపబడుట, ఆయన శరీరధారి యగుట కంటె ఎంతో ఎక్కువ ప్రాముఖ్యమైనదై యున్నది. క్రొత్త నిబంధనలో అత్యున్నతమైన సావధానమును ఆకర్షిస్తున్న అంశం, యేసు కన్య మరియు గర్భమందు జన్మించుట కాదు, కాని ఆయన మృతులలో నుంచి తిరిగి లేచుటయే. వాస్తవానికి, యేసు దేవుని కుమారుడై యున్నాడని శక్తిమంతముగా ఘోషించింది ఆయన పునఃరుత్థానమే (రోమీయులకు 1:1–7).

"నేను ఆయనకు తండ్రినై యుందును" అనే పదజాలము 2 సమూయేలు 7:14లో నుంచి తీసికొనబడింది. దేవునికిని యేసు క్రీస్తునకును మధ్య గల తండ్రి కుమారుల సంబంధం, సృష్టికర్త దేవదూతలతో కలిగియున్న సంబంధము కంటే అత్యంత సన్నిహితమైనదై యున్నది.

2వ సమూయేలు గ్రంథంలోని మాటలు మొదట్లో దావీదును లేదా సొలొమోనును సూచిస్తున్నట్టు అగుపిస్తున్నాయి, కాని హెబ్రీ పత్రికలో "రెట్టింపు రిఫరెన్సు" సూచింపబడి, దేవుడు క్రీస్తు గూర్చి కూడ ప్రస్తావించుచుండెనని చూపిస్తుంది. బహుశా, ఈ ప్రవచనాన్ని ఇలా వర్ణిస్తే బాగుండవచ్చు: చరిత్ర సంబంధంగా, ఈ మాటలు దావీదు లేదా దావీదు కుమారుడైన సొలొమోను, మొదటి దేవాలయ నిర్మాణమును పూర్తిచేసిన వాని విషయంలో పాక్షికంగా నెరవేరినవై యుండవచ్చు. ఏది ఏమైనా, "పరిపూర్ణమైన నెరవేర్పు దావీదు యొక్క అతి గొప్ప కుమారుని కాలము వరకు జరుగలేదు."[27]

చిహ్నాత్మకమైన మరియు నిర్దిష్టమైన ఇటువంటి ప్రవచనాలు గలవి, పాత నిబంధనలో అనేక సందర్భాలున్నాయి. ఇశ్రాయేలు, ఒక జనాంగముగా కొన్ని పర్యాయాలు క్రీస్తు మరియు ఆయన చర్యలకు ప్రతినిధులై యుండిరని, "ఐగుప్తులో నుంచి నేను నా కుమారుని పిలిచితిని" గూర్చిన చిహ్నాత్మకమైన నెరవేర్పు (మత్తయి 2:15, హోషేయ 11:1లోనిది) చూపిస్తుంది. ఈ విధంగా పాత నిబంధనలోని ఇశ్రాయేలు ప్రజలు, కొన్ని విధానల్లో, క్రీస్తుకు ఆనవాలుగా ఉండిరి. అదే విధంగా, అరణ్యములో పైకెత్తబడిన సర్పము స్వస్థతను చేకూర్చింది కాని అది కూడ క్రీస్తుకు ప్రతినిధిగా ఉండింది, ఆయన సిలువ మీదికి ఎత్తబడ్డాడు(యోహాను 3:14), అరణ్యములో సంచరించుచుండిన ఇశ్రాయేలీయులు త్రాగడానికి నీళ్ళు, తినడానికి తిండి సమకూర్చబడుట యేసునకు సాంకేతిక చిహ్నములై యుండినవి (1 కొరింథీయులకు 10:1–4). వధింపబడిన ప్రతి పస్కా గొఱ్ఱెపిల్ల యేసును సూచించింది (1 కొరింథీయులకు 5:7). యెషయా 7:14నకు ("ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కనును") యెషయా దినములలో ఒక నిర్దిష్టమైన అర్థముండింది, కాని దాని అతి గొప్ప నెరవేర్పు యేసులో జరిగింది, ఇది మత్తయి 1:21–23లో చూచింపబడింది.

2 సమూయేలు 7:14–17లోని కొంత భాగం దావీదునకు లేదా సొలొమోనునకు

వర్తించింది, కాని అది “అతి గొప్ప సొలొమోనునకు” అనగా యేసునకు కూడ వర్తించింది. “అతడు పాపము చేసినయెడలనరుల దండముతోను మనుష్యులకు తగులు దెబ్బలతోను అతని శిక్షింతును” అనే మాటలు క్రీస్తునకు వర్తింపబడనేరవు, ఏలయనగా ఆయన ఏ పాపము లేనివాడై యుండెను, దావీదు, క్రీస్తునకు ఒక ఆదర్శనమై యుండెను, కాని అతడు చేసినదానంతటిలో కాదు; ఇదే సత్యం ఈ ప్రవచనానికి వర్తిస్తుంది. యెహెజ్కేలు 34:23, 24, “దావీదును” గూర్చి చెప్పుచూ, దావీదునకు తరువాత వచ్చు వానిని సూచిస్తుంది, మరణించిన రాజునకు వారసుడుగా వచ్చు వ్యక్తిగతమైన వానిని కాదు. ఇచ్చట సూచింపబడింది మెస్సీయాయే, క్రీస్తే అయియుండవలెను. ఈ వాగ్దానము క్రీస్తు రాకడలో, అనగా దేవుని కుమారుడు మరియు దావీదు సంతానమై యుండినవానిలో నెరవేరిందని హెబ్రీ పత్రిక రచయిత చెప్పుచుండెను. మృత సముద్రపు వ్రాత ప్రతుల్లో లభించిన *The Midrash*[28] అనబడే పుస్తకంలో గమనింపబడిన ఒక గమనిక, 2 సమూయేలు 7:12–17లో గల వివరాలు, రాబోవు దినములలో లేవనైయుండిన “దావీదు చిగురు”తో ముడిపడియున్న మెస్సీయాకు సంబంధించిన వాక్యభాగమై యున్నవని స్పష్టంగా అనువదిస్తుంది.

వాటి అసలు సందర్భానుసారమైన అర్థమును పరిగణలోనికి తీసికొనకుండానే, రుజువును చూపించు మూల గ్రంథ పాఠముల కొరకు గ్రంథకర్త సరియైన ఆలోచన లేకుండా వెదకలేదు. “వాస్తవంగా పాత నిబంధనలో నుండి తీసికొనబడి క్రొత్త నిబంధనలో ఉల్లేఖించి చెప్పబడినవన్నియు, ముక్కలు ముక్కలుగా విడదీయబడినవై యుండుటకు బదులుగా, అవి ఎక్కువగా మొత్తమంతటిలోని ఒక భాగమైన యున్నవి – రచయితలు అడపాదడపాగా నున్న సందర్భాలలో నుండి తీసికొనలేదు కాని వారు ఉల్లేఖించి చెప్పడానికి సముచితమైన ఆధారములై యున్నవని వారు గుర్తించిన సంపూర్ణమైన సందర్భాలలో నుంచి తీసికున్నారని సి, హెచ్, డాడ్ చెప్పుచున్నాడు.”[29] లేఖనాలను ఉల్లేఖించి చెప్పడంలో హెబ్రీ పత్రిక రచయిత చేత ప్రయోగింపబడి విధానం విషయంలో విమర్శనాత్మకమైనవారై యున్న కొందరు దానిని అన్యాయంగా విమర్శించారని ఆయన చెప్పడం ద్వారా, ఆర్. వి. జి. టాస్కర్ ఏకీభవించాడు.

> బైబిలు సంబంధమైన పండితులు, ఒక ప్రవక్త ఉచ్చరించిన ప్రవచనములను ప్రోత్సాహించుటలో గల కచ్చితమైన చారిత్రాత్మక పరిస్థితి కొరకు వెదకుచు, “దైవికమైన ప్రత్యక్షత పూర్తిగా అది మొట్టమొదట వెల్లడింపబడిన పరిస్థితుల చేత నిర్బంధింపబడలేదు, సరికదా దాని ప్రాధాన్యత గూర్చి మొట్టమొదట మానవుడు పలికిన చారిత్రాత్మకమైన పరిస్థితులకే పరిమితమైనది కాదు కాని దానికి అంత కంటే ఎక్కువైన పరిధిగల ప్రస్తావన ఉన్నదనే సత్యాన్ని మర్చిపోయారు.”[30]

ఈ భావన పాత మరియు క్రొత్త నిబంధనలకు మధ్య గల సంబంధమంతటిని ప్రభావితం చేస్తుంది:

> హెబ్రీయులకు వ్రాయబడిన పత్రిక, పాత మరియు క్రొత్త నిబంధనల నడుమ గల సంబంధమును నిర్వచించడానికి ఎంతో కాలమునకు ముందుగాను, అత్యంత సఫలీకృతముగాను చేయబడిన ప్రయత్నములలో ఒకటై యున్నది, గనుక … పత్రికకు

ఈయబడగల విలువలో అధిక శాతం భాష్యము చేయబడిన విధానంలో కనుగొనబడుతుంది, ఇది పూర్వము తిరస్కారముతో కొట్టివేయబడింది.[31]

పాఠములలోని పరంపరను ప్రయెగించుట ఆది సంఘంలో ఆదర్శవంతమైన అభ్యాసమై యుండింది. రచయిత ఒక వాక్యభాగాన్ని పరిచయం చేస్తూ, యూదు సంబంధమైన దృక్పథాన్ని ప్రతివాదంతో పడగొట్టేస్తాడు, ఆ తరువాత అది క్రీస్తుకు ఎలా వర్తిస్తుందో చూపిస్తాడు. సంబంధిత ఉదాహరణములు అపొస్తలుల కార్యములు 2:25–28, 33–36; 13:34–37లో చూడనగును. కాబట్టి, హెబ్రీయులకు 1:5–13, పాత నిబంధనలో నుంచి తీసికొనబడి పేర్కొనబడిన ఏడు ఉల్లేఖనములతో కూడ, లేఖనములను అన్వయించుటలో అనుసరించాల్సిన సరైన విధానమును చూపిస్తుంది.

**వచనము 6. అని చెప్పుచున్నాడు** అనే భూమిక, ఈ సత్యమును దేవుడు ఘోషించాడనే సామాన్యార్థము నిస్తుంది! వాక్యభాగము ద్వారా దేవుడే మాటలాడును. ఈ పదజాలము మనకు లేఖనముల దైవికమైన ప్రేరేపణ గూర్చి గ్రంథకర్తకుగల దృక్పథము లోనికి అంతర్దృష్టి నిస్తుంది. దీని వెనుక గల దైవికమైన అధికారమును గుర్తించి, రచయిత ఈ వాక్యభాగమును ఉల్లేఖిస్తున్నాడు.

ఈ వచనములోని ఉల్లేఖనము కీర్తనలు 97:7లోనిదని ఎంచబడుతుండగా, అది LXX లోని ద్వితీయోపదేశకాండము 32:43లో గల పదసముదాయంతో ఎక్కువగా దగ్గరి సంబంధంగలదై యుంటున్నది. దీనికి సంబంధించిన ఇదే విధమైన నిర్మాణము మృత సముద్రపు చేతి వ్రాత ప్రతుల్లోని ఒకదానిలో కూడ కనబడుతుంది.[32] ద్వితీయోపదేశకాండము 32:43, రోమీయులకు 15:10లో కూడ ఉల్లేఖింపబడింది, అచ్చట పౌలు దానిని హెబ్రీ పత్రికలో ఇచ్చట కనబడుతున్న, "చెప్పుచున్నాడు" అనే భూమికతో కూడ నివేదిస్తున్నాడు.[33] ఇది హెబ్రీ పత్రిక రచయిత పౌలే అని చెప్పడానికి మరొక సూచనయవుతుందా, లేక అది సామాన్యంగా ప్రయోగింపబడుచుండిన వ్యక్తీకరణమై యుండిందా?

కొలొస్సయులకు 1:15, 18లో యేసు **ఆదిసంభూతుడు** (*prōtotokos*) అని పిలువబడుచున్నాడు. ఈ వచనాల్లోని "ఆదిసంభూతుడు" అనే పదము "మృతులలో నుంచి లేచిన ఆదిసంభూతుడు" అని అర్థమిచ్చుచున్నది, గనుక హెబ్రీ పత్రికలో ఇచ్చట కూడ ఇదే అర్థాన్నియ్యవచ్చు. మరలా ఎన్నటికినీ మరణించాల్సిన అవసరమే లేనివాడనే అవగాహన చొప్పున, ఈ వర్ణనకు యేసు సరిపోతాడు. లాజరు మృతులలో నుంచి లేపబడ్డాడు, కాని చనిపోయి తిరిగిలేచి యేసు పునరుత్థానుడైన తరువాత యెరూషలేము లోనికి వచ్చిన వారి వలనే (మత్తయి 27:52, 53), కచ్చితంగా మరొక పర్యాయం మరణానికి గురయ్యేవాడై యుండెను (యోహాను 11). యేసు మృతులలో నుంచి తిరిగి లేవడం ద్వారా, ఆయన మరణమును మరియు "మరణము యొక్క బలముగలవానిని, అనగా, అపవాదిని" (2:14) జయించాడనియు, ఆయనకు మరణముపై కూడ ఉండిన అతీతమైన తన శక్తిని ప్రదర్శించాడు.

ఏది ఏమైనా, ఆయన హోదాలో ఇంతకు మించినది కలిసియున్నట్టు అగుపిస్తుంది. "ఆయన 'ఆదిసంభూతుడు' అని పిలువబడుచున్నాడు ఎందుకనగా ఆయన సమస్త సృష్టికి మునుపే ఉపస్థితుడై యున్నాడు మరియు సమస్త సృష్టియు ఆయన స్వాస్థ్యమై యున్నదని"

ఎఫ్. ఎఫ్. బ్రూస్ చెప్పాడు.[34] దేవదూతలు సృజింపబడిరి కాని ఆదిసంభూతుడు "జన్మింపబడెను" అనేది మరొక విశిష్టమైన విషయమై యున్నది.[35] కీర్తనలు 2లో గల మెస్సీయా సంబంధిత అర్థం అపొస్తలుల కార్యములు 4:25, 26లో స్పష్టమవుతుంది, అచ్చట కీర్తనలోని మొదటి రెండు వచనాలు ఉల్లేఖించి చెప్పబడి యేసునకు, "క్రీస్తే" అయియున్నవానికి, దేవుడు అభిషేకించిన వానికి అన్వయింపబడినవి.

"ఆదిసంభూతుడు" అనే పదజాలమునకు "పవిత్రమైన" లేదా "ప్రభువునకు ప్రతిష్ఠింపబడినవాడు" అనే ప్రత్యకమైన అర్థము కలదు ఎందుకనగా ఈ పదజాలము "తొలి సంతానమై" యుండిన దేవుని ప్రజల విషయంలో ప్రయోగింపబడింది (నిర్గమకాండము 13:2; 22:29; సంఖ్యాకాండము 3:12, 13). దావీదు "మొదట పుట్టినవాడు" కాకపోయినప్పటికిని, "ప్రథమ సంతతి"గా చేయబడ్డాడు (కీర్తనలు 89:27). సంబంధిత బిరుదు సంతాన వరుస క్రమము కంటె ఎక్కువగా, శ్రేణి మరియు గౌరవమునకు సంబంధించినదై యున్నది.[36] "ఆదిసంభూతుడు" అనే పదజాలము ప్రాధాన్యతను లేదా ఔన్నత్యమును సూచింపవచ్చు; స్పష్టంగా, ఇచ్చట అది ఔన్నత్యమును సూచిస్తుంది.[37] ఈ పదజాలము నరావతారము దిశగా మళ్లుచు, ఆయన ఈ లోకములో జన్మించినప్పుడు దేవదూతలు ఆయనకు ఆరోపించిన ఆరాధనను సూచిస్తుంది (లూకా 2:13–15); కాని ఆనాటి ఆరాధన సర్వోన్నతమైన స్థలములో దేవునికి మహిమ అర్పింపబడుచుండినదై యుండింది.

ఈ వచనములోని మొదటి భాగము ఏ అర్థమునిచ్చినా, వారు **ఆయనను ఆరాధించవలెనని** ఆజ్ఞాపింపబడునంతగా **దేవదూతలు** క్రీస్తు కంటె తక్కువైనవారై యున్నారేది ప్రాధాన్యమైన విషయమై యున్నది. దైవికమైన జీవులు మాత్రమే ఆరాధనను సరైన విధంగా అంగీకరించగలరు; మానవులు వారిని ఆరాధించకూడదని దేవదూతలు సహితం మానవులను నిషేధించారు (ప్రకటన 22:8, 9 చూడుము) కీర్తనలు 97:7లో దేవదూతల గూర్చి ప్రయోగింపబడిన "సకల దేవతల" అనే పదమున్నది; కాని ఏ ఒక్క దూతయైనను ఎప్పుడైనను వాని గూర్చి "కుమారుడు" అయియున్నాడని చెప్పబడినవాడు లేడు.

హెబ్రీ పత్రిక రచయిత యేసు మరియు దేవదూతలకు మధ్య ఒక తారతమ్యమును వెలికి తీయుచున్నాడు. ఆయన ఏమయ్యాడో, ఆయన ఏమైయున్నాడో మరియు ఆయన తండ్రితో కలిగియుండిన సంబంధమునుబట్టి, యేసు దేవదూతల కంటె మహోన్నతమైనవాడని హెబ్రీయులకు 1:4–6 ఇదివరకే తెలియజెప్పింది. తరువాతి వాక్యభాగము, 1:7–14, ప్రాధాన్యమైన ఇతర భాగములను ఈ తారతమ్యమునకు చేర్చుచున్నవి.

**వచనము 7.** కీర్తనలు 104:4లోని మాటలను అరువుతెచ్చుకుంటూ, యేసు, దేవుని అద్వితీయ కుమారుడై యుండగా, **దేవదూతలు** కేవలము **పరిచారకులై** యున్నారని రచయిత రూఢిపరుస్తున్నాడు. దేవదూతలు సృజింపబడిన జీవులు మాత్రమే గనుక దారి తప్పుటకును, దండింపబడి శిక్ష విధింపబడుటకును స్తోమతగలవారై యున్నారు (2 పేతురు 2:4) దేవదూతలను నానా విధాలుగా, వారు "పరిచారకులుగా" సేవించునట్లు లేదా వారిని **ఒక్క అగ్ని జ్వాలగా** పంపిస్తూ, దేవుడు వారిని వాడుకున్నాడు (నిజముగా వాడుకుంటాడు).

దేవుడు తన దూతలను **వాయువులుగా** చేయునని NASB మరియు NIV చెప్పుచున్న చోట, KJV మరియు NKJV ఇదే పదాన్ని "ఆత్మలు"గా చెప్పుచున్నవి. *Pneuma* అనే

పదము క్రొత్త నిబంధనలో 375 కంటె ఎక్కువ పర్యాయములు ప్రయోగింపబడింది. అధిక శాతం సందర్భాలలో, ఈ పదము "ఆత్మ" అని (పరిశుద్ధాత్మ, దేవుని ఆత్మ, లేదా మానవుని ఆత్మను సూచిస్తూ) అనువదింపబడింది.

*Pneuma* అనే పదమును 7వ వచనంలో "వాయువులు" అని అనువదించటం అనేక హేతువులనుబట్టి సహేతుకమనిపిస్తుంది. మొదటిగా, దేవుడు తన చిత్తమును నెరవేర్చడానికి దూతలను ఎలా వాడుకుంటాడో యోచించుము. వారు ఆయనను శక్తిమంతమైన విధానాల్లో సేవిస్తుంటారు, గాలి వలె బలముగాను మరియు మెరుపు రేఖ వలె విధ్వంసకరంగాను ముందుకు దూసుకొని వెళ్తుంటారు. ఇంతే గాక, "వాయువులు" అనే పదం, ప్రజలను నాశనము చేయవలెనని ఆయన కోరినప్పుడు వారిని నాశనం చేయడానికి దేవుడు ప్రకృతి శక్తులను ప్రయోగించుకుంటాడు అని సూచింపవచ్చు. దేవదూతలను వర్ణించడానికి ఈ పదమును ప్రయోగించడం ద్వారా దేవదూతల పనులను మరింత మర్మసహితమైనవిగా చేయడానికి రచయిత ప్రయత్నించుచుండెనేమో అని *pneuma* అనే పదంలో స్వతస్సిద్ధంగా అంతర్గతమైయుండు సాధ్యతలు మనలను ఆశ్చర్య చకితులనుగా చేయగలవు.

ఈ పదము 7వ వచనంలో "ఆత్మలు" అని అనువదింపబడుటకు గల వాదములను మనము ఈ క్రింది విధంగా చెప్పుకొనవచ్చు:

1. సందర్భం ఇందుకు మద్దత్తు పలుకుతుంది. క్రీస్తు, దేవదూతల కంటె ఉన్నతమైనవాడని చూపించడం రచయిత ఉద్దేశమై యుండింది, గనుక ఈ పదము "ఆత్మలు" అనే అనువదింపబడాలని ఈ వాస్తవము బలముగా వాదిస్తున్నది. దేవదూతలు దేవుని చిత్త ప్రకారం చేయడానికి స్పష్టంగా పరిచర్య చేయుచుండిన "ఆత్మలై" యుండిరి. 1:14 చక్కగా చెప్పుతున్నట్టు, వారు కేవలము "వాయువులు" మాత్రమే కాదు.

2. పొందిక దీనిని కోరుతున్నది. 1:7లోని పదము, 1:14లో గల పదమునకు భిన్నమైన అర్థాన్ని ఎందుకు ఇవ్వాలి?

3. గతంలో దేవుడు చేసిన కార్యాల చరిత్ర దీనిని సూచిస్తుంది. దేవదూతల సేవలు పాత నిబంధనలోను, మరియు క్రొత్త నిబంధనలోను తరచుగా కనబడుచున్నవి. పాత నిబంధన కాలములో, దేవుడు దూతలనంపి సొదొమ మరియు గొమొఱ్ఱా పట్టణములను నాశనం చేసాడు (ఆదికాండము 19:1–26). ఐగుప్తులోని తొలి సంతానమును సంహరించుటలో (నిర్గమకాండము 12:23), దేవుడు నిశ్చయంగా ఒక దూతను వాడుకొనుచుండెను, ఆయన వ్యక్తిగతంగా ఆ పని చేయలేదు. ధర్మశాస్త్రము ఇవ్వబడుటలో దేవదూతలు ప్రయోజకులై యుండిరి (అపొస్తలుల కార్యములు 7:53; హెబ్రీయులకు 2:2). దావీదు తన ప్రజల సంఖ్యను లెక్కించిన సందర్భంలో ఇశ్రాయేలీయులు శిక్షింపబడినప్పుడు దేవదూతలు సముచితమైన సాధనాలుగా పనికివచ్చారు (2 సమూయేలు 24:15–17). దేవుడు సన్హెరీబు సైన్యములను కూలద్రోసినప్పుడు ఆయన తన దూతను వాడుకున్నాడు (2 రాజులు 19:35). క్రొత్త నిబంధనలో, క్రీస్తు జన్మము ప్రజలందరికి ప్రకటింపబడాల్సి వుండిన సందర్భంలో, పునఃరుత్థాన సమయంలో, ఆది సంఘంలో ఇతర విషయాలను నెరవేర్చుకొనిన సందర్భాలలో దేవుడు దూతలను వాడుకొనినట్లు మనము చూడగలము.

ఈ ప్రశ్నను రెండు కోణాల్లో పరికించిన తరువాత, *pneuma* అనే పదము "ఆత్మలు" అని అనువదింపబడుటకే ప్రయోజనపడుతున్న బలమైన రుజువు లభిస్తుంది ఏది ఏమైనా,

ఈ పమము "వాయువులు" అని కూడా అనువదింపబడినప్పటికిని, ఇటువంటి అనువాదం రచయిత రూఢిపరుస్తున్న విషయం యొక్క అర్థాన్ని మాత్రం అది మార్చదు. దేవుడు దూతలను ఎలా వాడుతున్నాడో రచయిత స్పష్టంగా తెలియజెప్పుచు, ఇలా వాడుకొనిన తీరును క్రీస్తు స్థానంతో పోల్చుచున్నాడు.

కీర్తనలు 104లో నుంచి తీసికొనబడిన పదజాలము విశిష్టంగా దేవుని సూచిస్తుంది. దేవుని గొప్పతనమును మరియు వైభవమును వర్ణించుటలో ఈ కీర్తన ఎక్కువగా అలంకారికమైనది మరియు పద్య రూపకమైనదై యున్నది. దేవుడు గాలి మీద నడిచాడనియు, మేఘములను తనకు రథముగా చేసికున్నాడనియు, వెలుగును తన పైవస్త్రముగా కప్పుకున్నాడనియు వర్ణింపబడి యున్నాడు. దేవుని గూర్చిన ఈ వర్ణనల తరువాత, కీర్తనకారుడు ఇలా రాస్తున్నాడు, "వాయువులను తనకు దూతలుగాను, అగ్ని జ్వాలలను తనకు పరిచారకులుగాను ఆయన చేసికొని యున్నాడు." పాత నిబంధనలోని ఈ వచనంలో గల *ruach* అనే పదం, ఆ యా భాషాంతరీకరణములో చేయబడినట్టుగా, "వాయువులు" అని అనువదింపబడవలెను. ఈ కీర్తన దేవుని శక్తిమంతమును సృష్టి యావత్తు కోణంలో చిత్రిస్తుంది. "అగ్ని జ్వాల" దేవుని అధికారము మరియు శక్తిని సూచించు అలంకారిక పదమై యున్నది. ఆయన తన శత్రువులను నాశనముచేయుచు వారి మీదికి తీర్పును పంపించు వాదానాన్ని ఈ అలంకారము సోదాహరణంగా చిత్రీకరిస్తుంది. దాని ప్రాథమిక అర్థం ప్రకారం, అది దేవుని యొక్క "నాశనము చేయుటకుగల సామర్థ్యము"ను తెలియజెప్పుతుంది.

రచయిత ఈ వచనమును కీర్తనలకు సంబంధించిన LXX అనువాదంలో నుంచి ఎన్నుకొని 4వ వచనము యొక్క పదసముదాయమును తన సొంత తాత్పర్యం కోసం ప్రయోగించుకున్నాడు. ఆయన కీర్తనలో గల పదములను వాడుకున్నాడు, కాని వాటికి ఒక ప్రత్యేకమైన సందర్భమును ఆయన సమకూర్చాడు. ప్రేరేపింపబడిన రచయితగా, ఆయన ఈ పని చేయగలిగాడు. హబక్కూకు 2:4లోని మాటలు పౌలు రోమీయులకు 1:17లో ఉల్లేఖించి చెప్పినప్పుడు ఈ పనే చేసాడు.

LXX లోని, ప్రేరేపింపబడిన పాత నిబంధన మూల గ్రంథ పాఠము గూర్చిన సరైన తాత్పర్యమును తెలియజేయడానికి హెబ్రీ పత్రిక రచయితను దేవుని ఆత్మ సమర్థవంతుని చేసాడని R. C. H. లెన్స్కి నమ్మాడు. హెబ్రీ పత్రిక, "పాత నిబంధన పదముల లోతైన భావాల్లోనికి మరియు సంబంధిత ప్రభావంలోనికి సంపూర్ణంగా చొచ్చుకొని పోయింది ... క్రొత్త నిబంధన పాఠకుల కోసం గ్రంథస్థం చేయబడవలెనని ఆయన కోరిన యథార్థమైన అర్థవివరణల్లోనికి రచయితను పరిశుద్ధాత్మ నడిపించాడు" అని ఆయన చెప్పాడు.[38] ఏది ఏమైనా, ఆయన దృక్పథం ఈ సందర్భంలో కీర్తన తెలియజెప్పుచున్న వాస్తవములకు సరిపడునదై యున్నట్టు అగుపించడం లేదు.

యేసును మరియు దేవదూతలను పోల్చడానికి, కీర్తన 104:4లో నుంచి ఆయన అనుకూలింపజేసుకొనుచుండిన పదములను పరిశుద్ధాత్మ పర్యవేక్షించాడనేది రచయిత యొక్క ఉత్తమమైన దృక్పథమై యున్నదని అర్థమవుతుంది. ఈ పని చేస్తూవుండిన పరిశుద్ధాత్మ, దేవుని గూర్చిన ఇట్టి వర్ణనగల గ్రీకు అనువాదములో నుంచి గ్రంథకర్త ఒక ఉల్లేఖనమును ఎన్నుకొనుటకు అతనికి నిర్దేశనముల నిచ్చాడు. రచయిత ఈ వచనాన్ని తన పత్రికలో

భాగంగా చేర్చినప్పుడు, ఇది ప్రేరేపింపబడిన లేఖనమయ్యింది.

**1:8-12**

**8గాని తన కుమారునిగూర్చియైతే**
**-దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది;**
**నీ రాజదండము న్యాయార్థమయినది.**
**9నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి అందుచేత దేవుడు నీ దేవుడు**
**నీతోడివారికంటె నిన్ను హెచ్చించునట్లుగా ఆనందతైలముతో అభిషేకించెను.**
**10మరియు**
**-ప్రభువా, నీవు ఆదియందు భూమికి పునాది వేసితివి**
**ఆకాశములుకూడ నీ చేతిపనులే**
**11అవి నశించును గాని నీవు నిలియుందువు**
**అవన్నియు వస్త్రమువలె పాతగిలును**
**12ఉత్తరీయమువలె వాటిని మడిచివేతువు**
**అవి వస్త్రమువలె మార్చబడును గాని**
**నీవు ఏకరీతిగానే యున్నావు**
**నీ సంవత్సరములు తరుగవు అని చెప్పుచున్నాడు.**

**వచనము 8. గాని తన కుమారుని గూర్చియైతే, దేవా, నీ సింహాసనము నిరంతరము నిలుచునది** అనే మాటలతో ఈ వాక్యం మొదలవుతుంది. 8వ మరియు 9వ వచనములలో, రచయిత కీర్తనలు 45లోని పదసముదాయమును ప్రయోగించాడు, 45వ కీర్తనలోని మెస్సీయకు సంబంధించిన అర్థమున్నదనే అవగాహన మొదటి శతాబ్దములో యూదు పండితుల మధ్య సవిస్తరమైన గుర్తింపు పొందింది.[39] "ఈ కీర్తనలోని మాటలను యేసు క్రీస్తు నెరవేర్చాడని మొదటి మరియు రెండవ శతాబ్దము నాటి క్రైస్తవులు యోచించారనే విషయం, హెబ్రీ మొదటి అధ్యాయంలోని సందర్భం మరియు దాని అన్వయం, మరియు కీర్తనలు 45:6, 7ను లెక్కలేనన్నిసార్లు ఉల్లేఖించు జస్టిన్ మార్టియర్ మరియు ఐరినెయ్యస్ వంటి రచయితలనుబట్టి స్పష్టమవుతుందని" కిస్టెమేకర్ చెప్పాడు.[40] ఒక రాజ కుటుంబ వివాహాన్ని మహోత్సవంగా జరుపుకోడానికి రచించిన తెలియని కీర్తనకారుడు, మొదట పెండ్లికుమారున్ని ఆ తరువాత పెండ్లికుమార్తెను సంబోధిస్తున్నాడు. రాజు (బహుశా ఒక యువరాజు లేదా దావీదు వంశములోని రాజు) "దేవుని చేత ఏర్పరచుకొనబడినవాడని" సంబోధింపబడ్డాడు; కాని భాషను చూచినట్లయితే, దాని అర్థంలో వాస్తవంగా ఉండే దాని కంటే ఉత్తమమైనదానిగా పరిగణింపబడుచు, అది మెస్సీయనే అనగా రాజైన దావీదు సంతానమునే సూచించాలి!

ఈ వాంగ్మూలము యేసును వర్ణిస్తుంది, ఆయన "దేవుడు" అని పిలువబడుచున్నాడు (వ 8). "రాజును, దేవుడు అని సంబోధించాలనేది హెబ్రీ భాషలోని అసలు పాఠ్యభాగము యొక్క ఉద్దేశమై యుండిదో లేదో ఒకరు నిశ్చయమైనవారై యుండజాలరని" జేమ్స్ థాంసన్ సెలవిచ్చాడు.[41] యాంకర్ బైబిల్ శ్రేణులలోని ఇరువురు గ్రంథకర్తలు, 1972లో జార్జ్ వెస్లి బుఖానన్, 2001లో క్రెయిగ్ ఆర్. కొఎస్టర్, ఈ విషయంలో తమ భిన్నాభిప్రాయాలను

వెలిబుచ్చారు. అది యేసు, దేవుడై యున్నాడని కాదు, కాని “దేవుని సింహాసనమును, అనగా ఏ సింహాసనము మీదనైతే కుమారుడు ఆసీనుడగునో దాని యొక్క నిత్యత్వమును” సూచించిందని బుఖానన్ నమ్మాడు.[42] “ఈ వాక్యభాగము ప్రాథమికంగా దేవునిని సంభోధిస్తుంది, కాని ఇప్పుడు కుమారున్ని ‘దేవుడు’ అని సంబోధించున్నది దేవుడే అయియున్నాడని” క్రెయిగ్ ఆర్. కొఎస్టర్ సెలవిచ్చాడు; “దేవుని చేత అభిషేకింపబడినవాడు ‘దేవుడు’ అని సంబోధింపబడవచ్చునని 1:8–9లో ఉల్లేఖించి చెప్పబడిన కీర్తన సూచిస్తుంది. దేవుని చేత అభిషేకింపబడినవాడు యేసు, లేదా క్రీస్తు అయినట్లయితే, ఆయనను ‘దేవుడు’ అని సంబోధింపవచ్చుననే అధికారం ఈ వాక్యభాగమిచ్చుచున్నది.”[43] “క్రీస్తు దేవత్వమును అభివ్యక్తము చేయడానికి” అది వాడబడిందని కిస్టెమేకర్ నమ్మాడు.[44] ఈ సందర్భము యేసు దేవుడై యున్నాడను అర్థము నిచ్చుచున్నదని అనుమతించుట, LXXను సరైన రీతిలో అనుసరించుచున్నదవుతుందని ఎఫ్. ఎఫ్. బ్రూస్ సెలవిచ్చాడు.[45] నా నిర్ణయం ప్రకారం, ఈ వాక్యభాగమునకు సంబంధించిన సందర్భం స్పష్టంగా ఉన్నది: యేసు, దేవుడని సంబోధింపబడుచున్నాడు.

యేసు దేవత్వమును గూర్చిన ఈ చిత్రము యెషయా 9:6లో కూడ ఇవ్వబడి యున్నది, అచ్చట “బలవంతుడైన దేవుడు” అని పిలువబడబోవు బాలుని గూర్చిన చిత్రీకరణమున్నది. దావీదు నిమిత్తము “నీతి చిగురు” పుట్టి పెంచబడి రాజుగా ఏలుననియు, “యెహోవా [Yahweh] మనకు నీతియని” అతనికి పేరు పెట్టబడుననియు ప్రవక్తయైన యిర్మీయా ముందుగానే ప్రవచించాడు (యిర్మీయా 23:5, 6).[46] యేసు దేవుని కుమారుడు, “దేవుడు” అని కూడ పిలువబడుచున్నాడు – ఆయన దేవత్వమై యున్నాడు, దైవికమైనవాడై యున్నాడు, తండ్రికి గల అదే సారాంశముగలవాడై యున్నాడనే విషయం బహుగా స్పష్టం చేయబడింది. ముగ్గురు వ్యక్తులుగా, లేదా ముగ్గురు మూర్తిమంతములై యుండి అదే సారాంశముగల ఒకే దేవుడున్నాడు.

ఈ వచనంలో చెప్పబడుచున్న విషయం The New World Translationలో “దేవుడు నీ సింహాసనమై యున్నాడు” అని వ్రాయబడి యున్నది, కాని ఈ అనువాదము సమర్థింపబడజాలదు. “నీ సంహాసనం, ఓ దేవా, నిరంతరము నిలుచును” అనేది సరైన అనువాదమై యున్నది. బైబిల్ పండితులలో అధిక శాతం – NASB, KJV, ASV, RSV, మరియు NEB అనువాదకులతో సహా – “నీ సింహాసనము, ఓ దేవా, నిరంతరము నిలుచును”లో వలె, అది సంబోధనాత్మకమైనదై యుండాలని సమ్మతించుచున్నారు. ఇంత మాత్రమే గాక, ఈ అనువాదం 2 సమూయేలు 7:16లో నాతాను దావీదుతో చెప్పుచున్న మాటలతో సామరస్యంగలదై యున్నది. ఈ పరిభాషాశాస్త్రం, ముఖ్యంగా దావీదు వంశావళి గూర్చిన ప్రస్తావనలో, రాజుకు అన్వయింపబడుట విశిష్టమైన విషయమై యుండలేదు, ఏలయనగా రాజు ప్రజల ముందర దేవుని ప్రతినిధియై యుండెను.

కడపటి పునరుత్థానముతో మెస్సీయా ఏలుబడి అంతమవుతుందని 1 కొరింథీయులకు 15:24 మనకు ఉపదేశిస్తుంది. నిజముగా, రక్షింపబడినవారు తండ్రికి అప్పగింపబడినప్పుడు మధ్యవర్తిగా క్రీస్తు చేపట్టు ఏలుబడి అంతమవుతుంది, కాని దేవునితో కూడ పరిపాలకుడుగా ఆయన తన ఏలుబడిని నిరంతరం కొనసాగిస్తుంటాడు (లూకా 1:33; 2 పేతురు 1:11; దానియేలు 7:14). అటుతరువాత ఆయన మధ్యవర్తిత్వపు పనులను

చేపట్టక పూర్వము దేవునితో కూడా ఉండిన అదే పెత్తనం కలిగియుంటాడు.

**రాజ దండము అనే మాటలు** ఒక రాజు చేతిలో నుండు దండమును పరోక్షంగా పోల్చుచున్నవి, ఇది రాజు అధికారానికి గురుతై యున్నది. దండమును చూపుతూ "ఇటు రమ్ము" అనే సంజ్ఞలుగల పిలుపునకు, రాజు చేత సెలవియ్యబడు ఆజ్ఞకుండినంత అధికారముండింది (ఎస్తేరు 4:10-11). ఈ పదజాలము యొక్క ఉద్ఘాటన మెస్సీయా చర్యల నీతిపై ఉన్నది.

**వచనము 9. నీవు నీతిని ప్రేమించితివి** అని రచయిత చెప్పుచున్నాడు. క్రీస్తును మించి ఇంత గొప్ప నీతితో లేక ప్రేమపూర్వకమైన నీతితో ఎవరును ఎప్పుడైనను పరిపాలించలేరు. ఈ విధంగా ఇతరమైన ఏ రాజ్యము ఏలబడింది? సామాన్యంగా, ఎంత మంచి రాజైనా ఆయనకు నిరపేక్షమైన అధికారం ఎక్కువ కాలం ఇవ్వబడినప్పుడు నిరంకుశుడవుతాడు. క్రీస్తు ఏలుబడి ఎల్లవేళలందును న్యాయమైనది మరియు నిష్పాక్షికమైనదే. ఆయన "నీతిని ప్రేమించుచున్నాడు" గనుక సమస్త విషయములలో ఆయన ఇదే నియమమును అనుసరించాడు (1 పేతురు 2:21-23 చూడుము).

**అందుచేత దేవుడు ... నిన్ను అభిషేకించెను.** ఆనందజనకమైన సందర్భములలో లేదా ఒక రాజు యొక్క పట్టాభిషేక సమయములలో అభిషేకించడం ప్రాచీన ప్రపంచంలో అమితమైన ఆనందాన్ని కలిగించింది. ఒకరిని తైలముతో అభిషేకించడం ఒక సార్థకమైన సంఘటన లేదా నియామకము గూర్చిన సమిష్టి సంతోషమునకు సూచనగా నిలిచింది. రాజులు, యాజకులు, మరియు ప్రవక్తలు వారి వారి అధికార హోదాలకు ప్రతిష్ఠింపబడుచున్నారనుటకు గుర్తుగా తైలముతో అభిషేకింపబడ్డారు. ఉదాహరణ అహరోను (లేవీయకాండము 8:12), అహరోను కుమారులు (సంఖ్యాకాండము 3:3) మరియు సౌలు విషయంలో (1 సమూయేలు 10:1) ఈ విషయాన్ని గమనించవచ్చు.

పరలోకమందున్న తండ్రి యొద్దకు ఆయన తిరిగి వెళ్లిన సందర్భంలో యేసు అభిషేకింపబడ్డాడు, అప్పుడు ఆయనపై ఆదరాభిమానాలు అధికంగా కుమ్మరింపబడ్డాయి, ఆయన సంఘానికి శిరస్సుగా, పరలోక రాజ్యమునకు రాజుగా నియమింపబడ్డాడు. యేసు బిరుదైయుండిన "క్రీస్తు" అనే పేరు, "అభిషేకింపబడినవాడు" అని అర్థమిస్తుంది మరియు ఇది "మెస్సీయ" అని అర్థమిచ్చు గ్రీకు పదమునకు సమానం (కీర్తనలు 2:2 చూడుము). ఆయన దేవునితో కూడ మహిమలో పరలోకమునకు తిరిగి వచ్చినప్పుడు, క్రీస్తు కంటె ఎక్కువగా ఎవరైనను ఎప్పుడైనను గౌరవింపబడలేదు, గౌరవింపబడరు.

KJVలో **నీ తోడివారి కంటె అనే** పదజాలము "నీ సహచరుల కంటె ఎక్కువగా" అని అనువదింపబడింది. అలాగైతే, క్రీస్తు దేవదూతలకు పైన ఉన్నవాడని దీనర్థమా? దేవదూతలు నిజముగా క్రీస్తు కంటె అల్పులై యున్నారు, కాని వారు ఆయన "తోడివారు" అని పిలువబడవచ్చునా (KJV)? 2:10లో పేర్కొనబడిన "అనేకులైన కుమారులు" విమోచింపబడినవారై, దేవుని కుమారుడు తన "సహోదరులనుగా" పిలుచుటకు సిగ్గుపడనివారై యున్నారు (2:11). 3:13-15లో విమోచింపబడినవారు మెస్సీయలో "పాలివారు" (*metochoi*) అని పిలువబడ్డారు, ఇది "తోడివారు" అని అనువదింపబడిన గ్రీకు పదము యొక్క అర్థమై యున్నది. ఏది ఏమైనా, ఈ సందర్భంలో, యేసు నిత్యుడగు కుమారుడు మరియు దేవదూతలు సృజింపబడినవారై యున్నప్పటికిని, తోడివారని

భావింపబడుచున్నారు దేవదూతలై యుందురు.

**వచనములు 10-12.** ఈ వచనంలో కీర్తనలు 102:25-27 ఉల్లేఖించబడింది. ఈ కీర్తనలో క్రీస్తును గూర్చి ప్రత్యక్షంగా ప్రస్తావింపబడుచున్న విషయం ప్రస్ఫూటంగా అగుపించనందునుబట్టి, అది యాహ్వేకు సంబోధించబడిందని సర్వసాధారణంగా అర్థంచేసి కొనబడుతుంది. ఏది ఏమైనా, పాత నిబంధన సంఘటనలు మరియు వ్యవస్థలు తరచుగా తమకు మించిన అర్థాన్ని సూచిస్తాయని హెబ్రీ పత్రికలోని ఉల్లేఖనము విదితంగా గుర్తుచేస్తుంది. నజరేతువాడైన యేసులో నెరవేరిన కడపటి వెరవేర్పు ఈ కీర్తనలో లేదని చెప్పడానికి ఒకడు హెబ్రీ పత్రికనంతటిని నిరాకరిస్తూ దాని అధికారాన్ని అంగీకరించకుండా ఉండాల్సి వుంటుంది. క్రొత్త నిబంధనలో, దృష్టాంతములు నమూనాలు, ప్రవచనాత్మకమైన నెరవేర్పులు, మరియు పదవిన్యాసం ద్వారా పాత నిబంధన ప్రయోగించబడుట, రెండు నిబంధనలను తెగింపులేని క్రమంలో కలుపుతుంది. కీర్తన 102 దేవుడు తన ప్రజలకు అనుగ్రహిస్తున్న కాపుదలకు స్తుతులు చెల్లిస్తుండగా, ఈ కీర్తన మెస్సీయ సంబంధమైందని గుర్తింపబడునట్లు రచయిత దీనిని క్రీస్తుకు అన్వయిస్తున్నాడని మనకు తెలియజెప్పుచున్నది.

పాత నిబంధనలో యాహ్వేకు మాత్రమే అన్వయింపబడిన పదములు మరియు భావనలు క్రొత్త నిబంధనలో ఎటువంటి సంకోచమైనను, సందేహమైనను లేకుండా సమానంగా యేసునకు అన్వయింపబడినవి. హెబ్రీ 1:2-4, సృష్టి క్రమంలో క్రీస్తు పాల్గొనిన విషయాన్ని ఇదివరకే సూచించింది. 10-12 వచనాల్లో, క్రీస్తునకు కీర్తన 102 అన్వయింపబడుతున్న విషయం కొనసాగుచున్నది.

వాటి పరిధుల లోపలే, తండ్రి గూర్చి ఏ యే విషయాలు చెప్పుకొనబడునో అవి కుమారుని గూర్చి కూడ చెప్పుకొనబడవచ్చు. ఏది ఏమైనా, తండ్రి తన సొంత మహిమను కలిగియున్నాడు, అలాగే కుమారుడు కూడ తన సొంత మహిమను కలిగియున్నాడు (యోహాను 17:4, 5). లోకమును రక్షించడానికి దేవుడు తననుతాను పంపలేదు (1 యోహాను 4:14). లోకమును పాపము గూర్చి ఒప్పింపజేయడానికి, దేవుడు తననుతాను కాదు, కాని పరిశుద్ధాత్మను పంపించాడు (యోహాను 16:7, 8). ఈ కీర్తనను క్రీస్తునకు అన్వయించుట మొదటి శతాబ్దము నాటి క్రైస్తవ పాఠకులకు కష్టమనిపించలేదు.

కొన్ని గ్రహింపుల ప్రకారం, దేవుడు, క్రీస్తు, మరియు పరిశుద్ధాత్మ ఒక్కటై యున్నారు; అట్లయినను వారు వేర్వేరు పనులు మరియు ఉద్దేశములు కలిగియున్నారు (యోహాను 10:30; 14:9-17). కాబట్టి, పాత నిబంధనలోని కొన్ని సందర్భాలలో, "ఎలోహిమ్" అనబడే బహువచన నామంలో తండ్రి మరియు కుమారుడు కలుపబడి యుండుట సాధ్యమే. సృష్టి క్రమంలో దేవదూతలు కేవలం ప్రేక్షకులై యుండిరి; ఈ విషయంలో కుమారుడు, దేవుని ప్రతినిధియై యుండెను (హెబ్రీయులకు 1:10). ఇంతకు మునుపటి ఉల్లేఖనము ఆయనను "దేవుడు" అని సంబోధించింది, ఇది "ప్రభువు" అని సంబోధించుచున్నది.

**ఉత్తరీయము వలె వాటిని మడిచివేతువు, అవి వస్త్రము వలె మార్చబడును** అని గ్రంథ పాఠం చెప్పుచున్నది (వ 12). ఒకడు తన వస్త్రమును దులిపివేసినట్టుగా, క్రీస్తు భూమిని వణికించును. ఈ పుడమి తీసివేయబడుచూ, మడతపెట్టబడుచూ ఉండగల ఉత్తరీయము వలె ఉన్నది. "వస్త్రము" అని అర్థమిచ్చుచున్న పదం మత్తయి 5:40లో కూడ వాడబడి యున్నది. క్రీస్తు ఈ విశాల విశ్వాన్ని మడతపెట్టుట, మనము ఒక అంగీని

మడతపెట్టగలుగుచున్నంత కంటె ఎక్కువ కష్టమైన కార్యమేమీ కాదు! దేవుడు ఈ లోకాన్ని ఏ నిమిషంలోనైనా అంతంచేయవచ్చు. అట్లయినప్పటికిని, యేసు, నిలిచియుండును. ఆయన నిరంతరము నిలిచియుండును, గనుక ఆయనతో కూడ స్థిరంగా నిలుచుండువారిని ఆయన ఎన్నడును విడిచిపెట్టడు (హెబ్రీయులకు 13:5, 6). ఈ జగత్తు (cosmos) మరొక పర్యాయం కుదిపివేయబడునని హెబ్రీయులకు 12:26 మనకు తెలియజెప్పుచున్నది; కాని యేసు రాజ్యము, మనము అందులో భాగమై యున్నాము, ఈ విధంగా కుదిపివేయబడదు లేదా నాశనముచేయబడదు. దానియేలు 2వ అధ్యాయంలోని స్వప్నమునకు అర్థవివరము చెప్పబడిన విషయాన్ని ఈ భావము మనకు గుర్తుచేస్తునంది. ప్రభువు చేత ఏర్పాటుచేయబడిన రాజ్యం చిరకాలము నిలిచియుండునని ఆ స్వప్నం ప్రవచనరీత్యా చూపిస్తుంది (వ 44, 45).

"అవి మార్చబడును" అనే మాటలు భూమ్యాకాశములను సూచిస్తున్నాయి (మత్తయి 24:35; 2 పేతురు 3:10–13). దీనికి తారతమ్యంగా. నిరంతరము **ఏక రీతిగా** నిలిచియుండువాడు, క్రీస్తే (హెబ్రీయులకు 13:8).

ఈ వాక్యభాగము మరియు 2 పేతురు 3వ అధ్యాయం ఈ భూమి నాశనమగుటను ప్రస్తావిస్తున్నాయి. పస్కా (నిర్గమకాండము 12:11–14) మరియు సబ్బాతు (లేవీయకాండము 24:8) నిరంతరము జంటగా కలిసి ఉంటాయి. ఏది ఏమైనా, "నిరంతరము" ('*olam*) అనే మాట సామాన్యంగా ఉనికి కలిగి ఒక నిర్దిష్ట కాలంలో ఉంటున్న విషయాన్ని సూచిస్తుంది, ఈ విధంగా "నిరంతరము" నిలిచియుండుట, లేదా నిర్దిష్టమైన ఆ కాలమంతా నిలిచియుండుటను సూచిస్తుంది.

"భూమి యెల్లప్పుడును నిలుచునని" ప్రసంగి 1:4 చెప్పుచున్నది. ఏది ఏమైనా, భూమి *సహించు* స్వభావం కలిగియున్నదని సొలొమోను చెప్పుచుండెను; అంతేగాని, అది *నిత్యమైన* స్వభావంగలదై యున్నదని చెప్పలేదు. ప్రసంగి గ్రంథాన్ని చదివినప్పుడెల్లా, సంబంధిత సందర్భం మొత్తాన్ని దృష్టిలో ఉంచుకొని చదువాలి. ప్రసంగిలో వ్రాయబడిన ప్రకటనలు తరచుగా పదార్థమే ప్రాముఖ్యమైనదనియు, ఆత్మసంబంధమైన విషయాల వలన జీవితంలో ప్రయోజనమేమియు లేదనియు భావించు భౌతికవాది దృష్టికి అగుపించు విషయాలుగా ఉన్నట్టు అగుపిస్తాయి. జీవితంలోని ప్రతీ విషయం వ్యర్థమైనదే లేదా "ఒకడు గాలికై ప్రయాసపడునటువంటిదే" అని నీవనుకొనుచున్నావా? (ఉదాహరణ ప్రసంగి 1:14 చూడుము.) విషయాలన్నిటిని ఆయన యింకా కొంచెం ఎక్కువ లోతుగా యోచించి, ఆత్మసంబంధమైన మరియు నిత్యత్వమును సూచించు విషయాలు ఆ యా సంగతులలో జోడించి, చివరకు తన తుది అభిప్రాయమును (ప్రసంగి 12:13, 14) ఏర్పరచుకొనునంత వరకు కూడ ప్రసంగి గ్రంథం యొక్క రచయితకు సమస్తము వ్యర్థంగానే అగుపించింది.

**1:13, 14**

**13 అయితే**

**–నేను నీ శత్రువులను నీ పాదములకు**
**పాదపీఠముగా చేయు వరకు**

**నా కుడిపార్శ్వమున కూర్చుండుము**

**అని దూతలలో ఎవనినిగూర్చియైనయెప్పుడైనను చెప్పెనా? [14]వీరందరు రక్షణయను స్వాస్థ్యము పొందబోవువారికి పరిచారముచేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?**

**వచనము 13.** రెండు అలంకారములను రచయిత కీర్తనలు 110:1లో నుంచి తీసుకున్నాడు:

1. యేసు (తండ్రి) **కుడిపార్శ్వమున కూర్చుండుటకు** కోరబడుచున్నాడని తనకు తాను ఊహించుకుంటున్నాడు. "కుడి పార్శ్వమున కూర్చుండుట" గొప్ప గౌరవముతో కూడిన విషయమై యున్నది. ఒక ప్రాచ్యదేశీయ ప్రాంగణములో రాజు సింహాసనంపై కూర్చుండి యుండగా ఆయన చుట్టూర ఆయన దాసులు నిలువబడి యుండుట కంటికి ఎదురుగానున్న ఒక దృశ్యంగా ఈ మాటలు ఊహించుకొనుచున్నవి. ప్రాచ్య దేశాల్లో ఇది సాధారణ భోజన సమయాల్లో పాటింపబడుచుండిన ఒక వాడుకయై యుండింది, ఇట్టి సమయాల్లో ఒకని అంతస్తునకు బహు ప్రాధాన్యత ఇవ్వబడింది, ఏలయనగా అతిథేయుడు మరియు అతని ముఖ్య అతిథి ఒకరితో మరొకరు సులభంగా సంభాషించుకొనగల శరీర భంగిమలో అత్యధికంగా గౌరవింపబడుచుండిన అతిథి, "అనుకొని" (కూర్చుండి కూడ ఉండవచ్చు) కూర్చుంటాడు.

వారు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండవలసిందని దేవదూతలకు ఎన్నడును చెప్పబడలేదు. యేసు మాత్రమే కోరబడియున్నాడు. మత్తయి 22:41–46లో తన సొంతం గూర్చి ప్రస్తావిస్తూ యేసు కీర్తనలు 110:1ని రిఫరెన్సుగా ఉపయోగించుకున్నాడు (మార్కు 12:36; లూకా 20:43 కూడ చూడుము). ఈ కీర్తన క్రొత్త నిబంధనలో అతి తరచుగా ఉల్లేఖింపబడిన కీర్తనలలో ఒకటై యున్నది. 110వ కీర్తన యొక్క ప్రేరేపణను మరియు దావీదుకు సంబంధించిన గ్రంథకర్తృత్వమును ఆయన అంగీకరించుచుండెనని యేసు (మత్తయి 22:34–46లో) చెప్పాడు.

ఇంత మాత్రమే గాక, ఈ ఉల్లేఖనమును ఉపయోగించడం ద్వారా, ఇద్దరు "ప్రభువులు" ఉన్నారని ఆయన చూపించాడు, ఏలయనగా ఈ కీర్తనలో, "ప్రభువు నా ప్రభువుతో చెప్పెను" అని వ్రాయబడి యున్నది (కీర్తనలు 110:1). గనుక, ఈ "రెండవ ప్రభువు" "దావీదు కుమారుని" (మెస్సీయాయై యుండినవానిని) సూచించుచుండిందని యూదు నాయకులు ఎరిగియుండిరి. అటుతరువాతి కాలంలో యూదు మత బోధకులు ఈ సత్యమును నిరాకరించుట కేవలము ఈ కీర్తన నజరేతువాడైన క్రీస్తులో నెరవేరిందని సామాన్యంగా తెలియజెప్పుచుండిన అపొస్తలిక బోధల పట్ల వారు ప్రదర్శించుచుండిన ప్రతిస్పందనయై యుండింది. పెంతెకొస్తు దినాన యేసు యొక్క దేవత్వమును రుజువు చేస్తూ హెబ్రీ పత్రిక రచయిత ఇచ్చిన అదే విధమైన తర్కమును పేతురు కూడ ప్రయోగించాడు (అపొస్తలుల కార్యములు 2:34, 35). కీర్తనలు 110లో ఇరువురు ప్రభువుల గూర్చిన చర్చ, మొదటి శతాబ్దములో యేసు దేవత్వమును ఒప్పుకొనక దానిని అంగీకరించని వారికి ఎంతటి అడ్డుబండ యుండెనో, ఆయన దేవత్వమును ఈ రోజుల్లో అంగీకరించనివారికి కూడ అదే విధమైన ఆటంకంగా ఉంటున్నది.

మరొక పర్యాయం, మౌనంలో నుంచి ఒక తర్కము తలెత్తుచున్నది. దేవదూతలు దేవుని

కుడిపార్శ్వమున కూర్చున్నట్టుగా ఎక్కడను పేర్కొనబడలేదు, గనుక కూర్చుండవలసిందని వారు ఎప్పుడైనా కోరబడియుందురని భావింపబడజాలదని రచయిత చెప్పుచున్నాడు. క్రీస్తు, దేవదూతలందరి కంటెను గొప్పవాడై యున్నాడు. దేవుని కుడిపార్శ్వమున కూర్చుండుట అనగా, సర్వోచ్ఛమైన ఆధిపత్యము మరియు అధికారముగల స్థానానికి క్రీస్తు హెచ్చింపబడ్డాడని అర్థం. ఈ మనఃకల్పనను యేసు ఆయనకును ఆయన విమర్శకులకును జరిగిన తర్కములలో ఒక సాధారన ఆధారంగా ఉపయోగించుకున్నాడని రుజువగుచున్నది. ఈ కీర్తన మెస్సీయకు అన్వయింపబడిందని ఆయన నమ్మాడు, యూదులు కూడ నమ్మారు. ప్రవచనమును ఆయన తనకు తానే అన్వయించుకొనడం ద్వారా చేయబడిన దేవదూషణ గూర్చి యూదులు ఆయనను నిందించడానికి అదొక చక్కని ఆధారమయ్యింది, ఏలయనగా ఆయన సాధికారంతో చెప్పుచుండిన విషయం అబద్ధమని వారు నమ్మారు.[47]

2. **పాదపీఠము**గా చేయబడిన **శత్రువులను** గూర్చినది కీర్తనలు 110:1లో నుంచి తీసికొనబడిన రెండవ అలంకారమై యున్నది (హెబ్రీయులకు 10:12-13 చూడుము). ప్రాచీన కాలంలో తన శత్రువును ఓడించిన మీదట ఆ రాజు తన పాదమును ఆయన శత్రువు మెడపై (లేదా తలపై) ఉంచుచుండిన వాడుకను ఈ చిత్రము ప్రతిబింబించుచున్నది (యెహోషువ 10:24).

**వచనము 14. వీరందరును ... పరిచారము చేయుటకై పంపబడిన సేవకులైన ఆత్మలు కారా?** అని రచయిత ప్రశ్నిస్తున్నాడు. "అందరును" అనే మాట, పరిచారము చేయకుండా విశ్రాంతి తీసికోడానికి ఏ దేవదూతకైనను అవకాశము లేదనే విషయాన్ని సూచిస్తుంది. వారు కూర్చుండుటకు" మరియు సేదదీర్చుకొనుటకు అవకాశముండదు! యేసు ఈ లోకంలో ఉన్నప్పుడు సహాయం చేసే పనుల్లో వారు ప్రత్యేకంగా నిమగ్నులై యుండిరి. మరియు మెస్సీయను తన గర్భమున ధరించునని వారు ఆమెకు తెలిపారు (లూకా 1:26-38). యేసు జన్మించినప్పుడు వారు దేవుని కీర్తించారు (లూకా 2:13). ఆయన శోధింపబడుట ముగిసినప్పుడు వారు ఆయనకు పరిచారము చేసారు, బహుశా ఆ సందర్భంలో ఆయన బహు బలహీనుడై యుండవచ్చు (మత్తయి 4:11). ఒక దేవదూత ఆయనను గెత్సెమనే తోటలో బలపర్చాడు (లూకా 22:43). ఆయన పునఃరుత్థానమును దేవదూతలు ప్రకటించారు (యోహాను 20:12) మరియు ఆయన తిరిగి వచ్చునను అభయమొసగారు (అపొస్తలుల కార్యము 1:10, 11). వారు ఆయన దాసులకు సహాయకరముగా ఉండినారు, ఆ మాటకొస్తే పేతురు చెరసాలలో నుంచి తప్పించుకొని బయటపడుటకు వారిలో ఒకరు ఆయనకు తోడ్పడ్డారు (అపొస్తలుల కార్యములు 5:19). ఫిలిప్పు ఎప్పుడు, ఎక్కడికి వెళ్లాలో అతనికి తెలియజెప్పడం ద్వారా ఒక దేవదూత సౌవార్తీకరణములో సహకరించాడు (అపొస్తలుల కార్యములు 8:26).

"పరిచారము చేయుట" (*leitourgikos*) అని అర్థమిచ్చు మాట "బానిసలుగా సేవ చేయుట" అని కాదు, కాని "ఒక ప్రత్యేకమైన హోదాలో లేదా కార్యము ద్వారా దేవుని సేవించుట" అనే అర్థమునిస్తుంది. ఈ విధంగా పనిచేయడం, ఒక యాజకుడు బలిపీఠము యొద్ద నిలువబడి యండినప్పుడు చేయుచుండిన పనై యుండింది. దేవదూతల ప్రయాసముల గూర్చి చెప్పుచూ, హెబ్రీ పత్రిక రచయిత రెండవ పదమును కూడ ప్రయోగించాడు: *diakonia*, అనగా "సేవ" అనే అర్థం.

"పరిచారము చేయుట" అనేది "దేవుని ఉపచారము చేయడమును" మరియు "సేవకులు" అనేది "మనుష్యులకు చేయబడు సేవను" వ్యక్తము చేయవచ్చునని Thomas Hewitt సూచిస్తున్నాడు. ఏది ఏమైనా, ఇది "ఈ సందర్భంలో సందేహాత్మకమై యుంటున్నది ఏలయనగా *diakonia* అనగా *రక్షణకు వారసులైనవారి* నిమిత్తము దేవునికి పరిచారము చేయుట అనే ధ్వనింపునిస్తుందని" కూడ ఈయన అంగీకరిస్తున్నాడు.[48] LXX లో గుడారము మరియు దేవాలయములో పరిచారము చేసినవారి గూర్చి "పరిచారకుడు" (*leitourgika*) అని అర్థమిస్తున్న పదం వాడబడింది; ఈ విధంగా అది "దైవికమైన సేవ" అయ్యింది. "ఆరాధన" అని అర్థమిచ్చు మూల పదము ఈ సందర్భంలో "ఆరాధించుట" అనే అర్థమీయాల్సిన అవసరం లేదు. "దైవికమైన సేవ" అనగా అది "ఆరాధన" అయియుండవచ్చు, కాకపోవచ్చు, దేవుడు ఆజ్ఞాపించిన ప్రతి చర్య ఇందులో కలిసియున్నది.

రెండవ శతాబ్దము నాటి యూదు రచనలలో దేవదూతలు "ఆత్మలు" అని పిలువబడుచున్నారు.[49] దేవుడు తెలియజేయు సందేశములను మోసికొనిపోవుచు, దేవదూతలు దానియేలుకు సత్యములను బయలుపర్చారు (దానియేలు 9:21–23) మరియు పత్మసుద్వీపములో ఉండిన యోహానుకు బయలుపర్చారు (ప్రకటన 1:1; 5:2; 7:2; 10:9, 10; 11:1; 14:8, 9, 15, 18; 16:5–8; 17:7; 18:1–3; 19:17, 18; 22:6, 9–11). వారు యోహానుకు అనేక చిహ్నాత్మకమైన స్వప్నములను మరియు ప్రదర్శనలను చూపించారు. పాత నిబంధనలో, కోరబడినట్టుగా కనీసం పది మందైనా నీతిమంతులు ఉండినట్లయితే, వారు సొదొమ పట్టణమును కాపాడియుండెడివారే (ఆదికాండము 18:32–19:15).

దేవదూతలు కుమారునితో సమానులు కాకపోయినప్పటికిని, గనుక వారు మహాత్మ్యముగల మహోన్నతమైన స్థలములలో కూర్చుండకపోయినప్పటికిని, వారు ఒక కార్యార్థము కొరకైన **పరిచారము చేయుటకై, రక్షణను స్వాస్థ్యముగా పొందబోవువారికి –** పరిశుద్ధులకు సేవచేయుటకై పంపబడవచ్చును. "పంపబడిన" అనేది *apostellō* కు అనువాదమై యున్నది, ఇది "అపొస్తలుడు" (*apostolos*) అనే పదము యొక్క క్రియా రూపమై యున్నది. అందరికి అవసరమై యుండిన, అందరికిని వర్తించిన రక్షణ సువార్తమానమును ప్రకటించవలెనను బృహత్కార్యముపై అపొస్తలులు పంపబడినట్టుగానే, రక్షింపబడినవారికి సహాయం చేయడమే వారు చేసే సార్థకమైన సేవయై యున్నది. వారు కేవలము దేవుని పరిచారకులై యున్నారు, దేవుని కుమారుడు కాదు.

పరిశుద్ధుల కోసం దేవదూతలు ఏంచేయగలరు? వారు మనకు చేయగల గొప్ప కార్యముల గూర్చి ఆలోచించినట్లయితే మనము అమితాశ్చర్యములో ముంచెత్తబడుదుము, అట్లయినను మనకు ఏదైనా సహాయం లభించినప్పుడు, అందజేయబడినప్పుడు అది ఎక్కడ నుంచి వస్తుందో, దాని మూలమేమిటో మనకు తెలియదు. మనము సంఘంలోనికి చేరామంటే, నీతిమంతుల ఆత్మల గొప్ప సైన్య సమూహంలోను అసంఖ్యాకమైన దేవదూతల సైన్యములోను మనము భాగమయ్యాము (హెబ్రీయులకు 12:22, 23). యేసు పట్టబడబోవుచుండిన సమయంలో, ఆయన "పంద్రెండు సేనా వ్యూహములను" అప్పటికప్పుడే పిలువగలిగినంతగా వారు సంఖ్యలో సమృద్ధిగా ఉండుట మాత్రమే కాదు, కాని తక్షణ చర్యకై వారు సంసిద్ధులై యుండిరి (మత్తయి 26:53). రోమీయులకు సేన

యొక్క ప్రతి వ్యూహములోని సంపూర్ణ బలము 6,000 సమానమైనట్లయితే, దేవదూతల ఈ "సేనా వ్యూహము" 72,000లకు సమానమై యుంటుంది; కాని మనకు ఇంతకు మించిన దేవదూతలు అందుబాటులో ఉన్నారు!

కాబట్టి, ఈ రోజుల్లో దేవదూతలు క్రైస్తవ విశ్వాసులకు సహాయం చేస్తున్నారని తెలిసికొనడంలో ఆశ్చర్యమేమియు లేదు. మన రక్షణ గూర్చియు, రక్షణ కార్యము జరిగినప్పుడు సంతోషించుటకును వారు బహుగా ఆసక్తిపరులై యున్నారనే విషయం మనమెరుగుదుము (లూకా 15:7, 10). మనము ఎప్పుడు రక్షింపబడినవారమై యుందుమో, ఎప్పుడు నశించినవారమై యుందుమో వారు ఎరిగియుండాలి. ఆయన సంఘములో సభ్యులైయున్న "చిన్నవారి" సంక్షేమము గూర్చి వారు ఆందోళన చెందుతున్నారనే విషయాన్ని యేసు బయలుపర్చాడు (మత్తయి 18:10). రక్షణ సమకూర్చబడకున్న మునుపే వారు మన రక్షణ విషయంలో అత్యాసక్తిపరులై యుండిరని అగుపిస్తుంది (1 పేతురు 1:10-12).

హెబ్రీయులకు 12:22, క్రైస్తవులు "వేవేల కొలది దేవదూతల" సహవాసం లోనికి వచ్చారనే రుజువును తెలిజెప్పుచున్నప్పటికిని, వారు మనకు చేసేదేమిటో నిర్దిష్టంగా పేర్కొనబడలేదు. 1:14లో పేర్కొనబడిన రక్షణ భవిష్యత్తుకొరకైనదై యుండగా, మనము ఇప్పుడు దాని కొరకు ఎదురుచూడగల ఆశీర్వాదం మనకున్నది. "మనము విశ్వాసుల మైనప్పటికంటె ఇప్పుడు రక్షన మనకు మరి సమీపముగా ఉన్నదని" మనకు తెలియజెప్పబడుచుంది (రోమీయులకు 13:11). "కడవరి కాలమందు బయలుపరచబడుటకు సిద్ధముగా నున్న" రక్షణ ఉన్నది (1 పేతురు 1:5).

దేవదూతలు ప్రతి యొక్క క్రైస్తవునికి సరైన దానిని చేయగల శక్తినిచ్చెదరనేది మానవులు సాధికారపూర్వకంగా చెప్పుకొనుచున్న ఆలోచన, అంతేగాని అది లేఖనము సెలవిస్తున్న విషయం కాదు. దేవదూతలు నిజముగా ఇటువంటి శక్తిని సమకూర్చుచున్నట్లయితే, దానిని ప్రయోజనకరంగా ప్రయోగించడానికి వారు కొద్దిమందిని మాత్రమే అనుమతించవచ్చు! లోకాతీతమైన ప్రత్యక్షత మరియు ప్రేరేపణ అపొస్తలులకు అనుగ్రహింపబడినవి (యోహాను 16:12, 13; 14:26; మత్తయి 10:19, 20 చూడుము), కాని వారి జీవితాల్లో ఎదురయ్యే సకల పాపములను జయించడానికి అవసరమైన శక్తి వారికి కూడ ఇవ్వబడలేదు. పాపములను జయించడానికి వారు కూడ ఆత్మసంబంధంగా ఎదుగవలసినవారై యుండిరి, అలాగైతే మనము కూడ ఆత్మసంబంధంగా ఎదుగవలసినవారమై యున్నాము (1 పేతురు 2:1, 2; 2 పేతురు 1:5-11; 3:18). దేవుడు, తన కటాక్షము చొప్పున, మనము పాపముపై విజయమును సాధించడానికి మన విశ్వాసమును అన్వయించునట్లు మనకు తోడ్పడగల పరిస్థితులను కల్పింపవచ్చు. ఏది ఏమైనా, చలన చిత్రాలు దేవదూతలను చిత్రీకరిస్తున్నట్టుగా, ఈ రోజుల్లో రహదారిలో పయనించువానికి అకస్మాత్తుగా ఎదురయ్యే అపాయం నుంచి ఆయన తప్పించకపోవచ్చు.

దేవదూతలు చేసే మహా గొప్ప పరిచర్య, రక్షణపొందు వారి విషయంలో చేయబడుచున్నది. యేసు క్రీస్తునందు విశ్వాసముంచని వారిని వారు కాపాడుదురు లేదా పరిచర్య చేయుదురనే వాగ్దానము లేఖనములలో లేదు.

**దేవుడు తన కుమారుని ద్వారా మాటలాడుచున్నాడు (1:1-3)**

దేవుని ప్రత్యక్షత మానవునికి మన ప్రభువైన క్రీస్తు, అనగా ఆయన కుమారుడైనవాని ద్వారా లభించింది. దేవుని మరియు క్రీస్తు యొక్క సంపూర్ణ గుణలక్షణముల వివరము దేవుని వాక్యంలో వ్రాయబడియున్నది. ఈ సత్యం దేనిని అనివార్యమైన విషయంగా చేయుచున్నది?

*దేవుడు తన వాక్యము సుస్పష్టమైందిగాను, గ్రహింపతగినదిగాను ఉండునట్లు చేసాడు, లేదంటే అది నిరుపయోగకరము మరియు అనుచితమైనదవుతుంది.* మానవుడు గ్రహించగలిగిన సందేశమును దేవుడు ఇవ్వకుండినట్లయితే, రక్షణ మార్గమేమిటో మానవునికి తెలిసేదే కాదు. మన రక్షణ కోసం అవసరమైన అన్ని విషయాలను, వివరాలను ఆయన సామాన్యమైన తన ఆదేశాల్లో పొందుపర్చి మనకు అందజేసాడు.

*ఆయన వాక్యమును అర్థంచేసికోడానికి మనలను మనము సంపూర్ణంగా అంకితం చేసుకోవాలి.* మనము దానిని అర్థంచేసుకోవాలని ఆజ్ఞాపింపబడి యున్నాము (ఎఫెస్సీయులకు 5:17). తండ్రి చిత్తమును నెరవేర్చవలెనని మనము కోరుచున్నట్లయితే, మనము ఆయన ఉపదేశములను తెలిసికొనగలము (యోహాను 7:17).

*మనము ఇతరులకు బోధించగలుగునట్లు ఆయన వాక్యమును అర్థంచేసికొనుటలో మనము ఎదుగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.* దేవుని వాక్యమును గూర్చిన జ్ఞానములో మనము ఎదుగవలెనని విన్నవించుకొనబడి యున్నాము (1 పేతురు 2:1-3; 2 పేతురు 3:18). దేవుని వాక్యమును సరైన విధంగా ప్రయోగించుట వలన మనము ఉపదేశకులముగా ఎదుగుటకు అది మనకు సహాయకరంగా ఉంటుంది (హెబ్రీయులకు 5:12-14). "బలమైన ఆహారము"ను అధ్యయనం చేయడం వలన మనము పరిపక్వతకు ఎదుగుదుము, మరియు పురోభివృద్ధిచెందిన దేవుని ఉపదేశములలోని సత్యములను ప్రేమించడం పరిపక్వతకు ఒక కచ్చితమైన సంకేతమై యున్నది.

**వ్యక్తిగతమైన దేవునియందలి విశ్వాసము (1:1, 2)**

దేవుడు క్రీస్తు ద్వారా మనతో బైబిల్‌లో మాటాలాడాడని విశ్వసించడంలో గల ఆవశ్యకత మన అనుదిన అనుభవాల్లో స్పష్టంగా రుజువగుచున్నది.

*వారికి బైబిల్ తెలియనందువలన అనేకులు వారి నైతిక నిర్ణయాలలో తికమకపడుతున్నారు.* వ్యక్తిగతమైన దేవుని యందలి విశ్వాసం అత్యావశ్యకమై యున్నది; విశ్వాసం లేనందువలన, సమాజ వ్యవస్థలో మనము విధ్వంసం సృష్టిస్తున్నాము. వ్యక్తితో సంబంధంలేని దేవుని గూర్చిన ఆలోచన, భక్తివిశ్వాసములకు సంబంధించిన మూడు ముఖ్య విషయాలను అపహరిస్తుంది: "ప్రత్యక్షత" ("revelation"), "పునఃరుజ్జీవం" ("regeneration"), మరియు "బాధ్యత" ("responsibility"), అని William F. Buckley, *National Review* అనే పత్రికలో ప్రచురింపబడిన వ్యాసంలో వ్యక్తంచేసాడు.[50]

*మనము లెక్క ఒప్పజెప్పడానికి మనకు వ్యక్తిగతమైన దేవుడు లేనట్లయితే, ప్రతి ఒక్కరు తన సొంత దేవుడు అవుతాడు గనుక అన్ని విషయాల్లో అతడే అంతిమ అధికారి అవుతాడు.* ఈ స్ఫూర్తి వర్ధిల్లుచూ దాని పెత్తనాన్ని చేపట్టునప్పుడు, నేరం కచ్చితంగా అదుపులేకుండా

ప్రబలిపోతుంది. అల్లకల్లోలం మరియు అరాచకం జనసమూహాల అనుదిన జీవిత విధానమవుతుంది. చివరకు దేశమే దేనిని తిరస్కరించిన పరిస్థితి ఏర్పడినప్పుడు, ప్రతి గృహము ఒక దుర్గంగా మారుతుంది, గనుక ప్రతి ఒక్కరు స్వయంసంరక్షణ కోసం ఒక ఆయుధాన్ని ఎల్లప్పుడూ కూడ ఉంచుకొనాల్సి వస్తుంది.

1989లో, గయాన, దక్షిణ అమెరికాలో దైవసందేశాలు అందించాల్సిన కార్యక్రమాన్నిబట్టి నేను అక్కడికి వెళ్లినప్పుడు, స్వయంసంరక్షణ లేకుండిన బీదలు మరియు వయస్సుమళ్లిన వారి ఇళ్లల్లో నుంచి కోళ్లు దొంగిలించబడుచుండినవనే ఫిర్యాదు నా చెవినిబడింది. ప్రతి ఇంటి చుట్టూర ఏదో ఒక విధమైన కంచె ఉండింది, ధనికులైతే ఎత్తుగా ఉండిన ఉక్కు కంచెలను వారి ఇళ్ల చుట్టూర ఏర్పాటు చేసుకున్నారు. 2003 నాటికి, పరిస్థితులు మరింత ఘోరంగా తయారయ్యాయి గనుక మిషనెరీలు అచ్చటికి తిరిగివెళ్లడానికి భయపడుచుండిరి. అందువలన అనేకుల జీవితాల్లో దేవుడే లేకుండాపోయాడు.

## ప్రభావితం చేయడానికి ఏ విషయం వ్యత్యాసమైనదై యుంటుంది?

పాత నిబంధన ప్రవక్తలు ఎంతో ప్రధాన్యమైనవారై యుండినప్పటికిని, వారు క్రొత్త నిబంధనను నివేదించడానికి అరుదెంచిన కుమారునితో సాటి కాలేకపోయారు. పాత మరియు క్రొత్త నిబంధనల నడుమ గల తీవ్ర తారతమ్యములను హెబ్రీ పత్రిక మనకు చూపిస్తుంది, వీటిలో చివరి వార్తాహరుని స్వభావం కంటె ఎక్కువ విలక్షణమైనదిగా ఉండినది ఏదియు లేదు. పాత నిబంధన వార్తాహరులు మహిమాన్వితమైన సత్యములను అందజేసారు, కాని ఇప్పుడైతే అంత కంటే ఉత్తమమైనవి మనకున్నాయి.

*పాత నిబంధన – దానిలోని "అనేక భాగాల్లో మరియు ... అనేక విధాల్లో" అసంపూర్ణమైనదై యుండెను; క్రొత్త నిబంధన సంపూర్తియైనదిగా నున్నది గనుక ఇదే కడపటి నిబంధన.* అది "పరిశుద్ధులకు ఒక్కసారే అప్పగింపబడిన బోధయై" యున్నది (యూదా 3). అనగా దేవుడు తన సత్యాన్ని ఒక్కసారే తన పరిశుద్ధులకు అనుగ్రహించాడనేది దీనర్థమై యున్నది.

*కుమారుడు, ఆయన ద్వారా తండ్రి మాటలాడిన ఒక సామన్య మాధ్యమమును మించినవాడై యుండెను.* సమస్తమును, మరియు సమస్తమునకు వారసుడైనవాడు కూడా ఆయన ద్వారా సృజింపబడిన సాధనమై యున్నాడు (వ 2; యోహాను 1:1–3). ఇది అద్భుతములలో మహాద్భుతమై యున్నది! మనము ఆయనకు "జోడివారసులము" (సమాన వారసులము) కూడ అవుతాము (రోమీయులకు 8:17). కుమారుని గూర్చిన ఇంతటి మహిమాన్వితమైన వ్యాఖ్యానములను మనము ఎలా మామూలుగా పరిగణించగలము?

*పరలోకమందు అంతా సుస్పష్టం చేయబడుతుంది.* "తత్వము యొక్క మూర్తిమంతము" (వ 3) అనే మాటల అర్థం విదితమైనదైనప్పుడు, దానియందు మనము కచ్చితంగా యింకా ఎక్కువగా ఆనందిస్తాము. సిద్ధపరచబడియున్న ఆ స్థలం కోసం సిద్ధపడటానికి, మహనీయమైన వాటి గూర్చి మనమిప్పుడే లోతుగా ధ్యానించాల్సిన అవసరమున్నది. క్రీస్తును గూర్చిన ఈ వచనాలను చదువాలని ఆశించడం, "క్రీస్తూ, మేమందరము నిన్ను గాఢంగా గౌరవిస్తున్నాము" మరియు "లోకం కొరకైన క్రీస్తును మేము గానంచేస్తున్నాము" అని గానం చేయడానికి తాపత్రయపడుట అవుతుంది.

**కుమారుని సందేశమును అంగీకరించుట**

సువార్త సందేశంలో, అన్ని కాలములకు అన్వయింపబడగల అతి గొప్ప సత్యమును మనము తెలుసుకుంటాము. మనము ఈ లోకంలో ఎందుకు బ్రతుకుచున్నాము, మనము ఎక్కడ నుంచి వచ్చాము, ఎక్కడికి వెళ్తాము మొదలైన విషయాలను ఎరుగుటతో ఏదియు పోల్చబడజాలదు. పై విషయాలన్నింటికి బైబిలే మనకు సరైన సమాధానాలను సమకూర్చుతుంది.

*క్రీస్తును గూర్చిన సందేశమును బోధించుట క్రీస్తును బోధించుట అవుతుంది.* క్రీస్తు సిద్ధాంతమును యాథార్థంగా హత్తుకొనకుండా మనము క్రీస్తును హత్తుకొనియున్నామని ఒప్పుకొజాలము. మరేవిధంగానైనను నమ్ముట మూర్ఖత్వమే, మరియు అది పొంతన లేనిదవుతుంది. ప్రత్యేకంగా, కుమారుని గూర్చిన యింకా ఎక్కువ గొప్పదైన ప్రత్యక్షతను మనకు ప్రసాదించు నిమిత్తం పాత నిబంధన సందేశం ఇవ్వబడిందనే విషయాన్ని మనము హెబ్రీ పత్రిక ద్వారా నేర్చుకొనుచున్నాము. అదంతా కూడ క్రీస్తునే సూచిస్తుంది. మృత సముద్రపు రాత ప్రతులను రచించినవారు తాము అంత్యకాలపు అంచున ఉండిరని తమ్మును గూర్చి తాము ఆలోచించారు. వారు పొరపాటుపడ్డారు, కనీసం కొంతవరకైనా, ఎందుకనగా వారు లేఖనల్లో నున్న క్రీస్తును తెలిసికొనలేదు. వారి "నీతి బోధకుడు మెస్సీయ కాదు."[51]

*దేవుడను మనతో ఈ రోజుల్లో కుమారుని ద్వారా మాటలాడుచున్నాడు.* ఈ సత్యము రూపాంతరం కథ ద్వారా నొక్కి పక్కానింపబడింది (మత్తయి 17:1–8; మార్కు 9:2–7; లూకా 9:28–36). ఆ సందర్భంలో, "ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేనానందించుచున్నాను; ఈయన మాట వినుడి!" అని పలికిన దేవుని స్వరం వినబడింది (మత్తయి 17:5). మనము ఈ రోజుల్లో క్రీస్తు వాక్యమును మాత్రమే మన అధికారమని ఆలకించాల్సి వున్నది.

*సహజంగానే, అపొస్తలుల సందేశమును అంగీకరించువారు క్రీస్తును అంగీకరించుచున్నారు* (మత్తయి 10:40). ఆయన సందేశముతో పంపబడినవారు మన యొద్దకు రాకుండినట్లయితే మనకు యేసు గూర్చి ఏమీ తెలిసియుండేది కాదు. యేసు రూపాంతరము చెందినప్పుడు చేయబడిన ప్రకటన వెనువెంటనే, "యేసు మాత్రమే అగపడెను" అని లేఖనము చెప్పుచున్నది (లూకా 9:36). ఆయన మోషే మరియు ఏలీయాలను – ధర్మశాస్త్రము మరియు ప్రవక్తలను కైవశం చేసుకొని వారిని అధిగమించియున్నాడు అనే అభయంపై మన ప్రబోధ కేంద్రీకరింపబడాలి. సమస్త విషయాల్లో ఆయన మాత్రమే మన అధికారయై యుంటాడు. మనకు యేసు గూర్చి తెలియుచున్నదంతా అధికారమియ్యబడిన రచయితల ద్వారా ఆయన నుంచి తెలియవచ్చింది. ఈ విధంగా దేవుడు ఈ లోకమునకు తన కుమారుని పంపించడం బైబిలు సంబంధమైన చరిత్రను మనము గ్రహించడానికి కీలకమై యుండింది.

*యేసు ప్రత్యక్షత అసమానమైనదై యున్నది.* యేసు దేవత్వము గూర్చి నేడు ప్రపంచంలో ప్రబలముగా ప్రబలియున్న సందేహాల విషయం Raymond Brown వివరించాడు. ఆయన సార్థకంగా ఇలా సమాధానమిచ్చాడు, "కాని హెబ్రీ పత్రిక, ఎవరి పాపరాహిత్యమైన పరిపూర్ణ స్వభావం ఒక *అసమానమైన ప్రత్యక్షత*యైయున్నదో, మన రక్షణ కోసం ఎవరి *బలియాగం* మాత్రమే కార్యసార్థకమైయున్నదో, మరియు ఎవరి *అధికారం* పరలోకమందును

భూమి మీదను ప్రత్యర్థిలేనిదైయున్నదో ఆ క్రీస్తును పరిచయం చేయుచున్నది."[52] ఇదొక సామాన్యమైన విషయమే కాని గొప్ప ప్రతిరక్షణ విధానమై యున్నది.

**దేవుడు, "సమీపింపరాని తేజస్సైయున్నవాడు" (1:3; 1 తిమోతి 6:16)**

వెలుగు తప్పించుకొని ప్రసరించడానికి దాని గురుత్వాకర్షణ శక్తి అనుమతించనంతగా అది ఘనీభవించిన రాశితో కూడిన నక్షత్రమై యున్నందు వలన, కంటికి కనబడని దేవుని విషయంలో రోదసీలోని కాల రంధ్రం (black hole) ఒక భౌతిక సాదృశ్యమై యుంటుందా? రోదసీలోని కాల రంధ్రాన్ని మనము చూడలేము, కాని దాని గురుత్వాకర్షణ శక్తి దానికి "సమీపమున" నున్న ఇతర వస్తువలపై అది చూపుతున్న ప్రభావం మూలమున అది ఉన్నదని మాత్రమే మనకు తెలియును. అంగీకరించదగినదిగా, ఈ సాదృశ్యము "సమీపించరాని దానికి" వ్యతిరేకమైనదై యున్నది ఎందుకనగా కాల రంధ్రం దానిని సమీపించు ప్రతి దానిని అది తప్పించుకొనిపోలేనంతటి బలవంతంగా దానిలోనికి కర్షించుకుంటూ, దానికి సమీపమున నున్న ప్రతీ దానిని దాని రాశిలోని భాగంగా చేసుకుంటుంది. ఏది ఏమైనా, దాని నుంచి ఏదియు తప్పించుకొనిపోలేనిది దేవుడు ఏదో ఒకటి సృజించియుండినట్లయితే, ఖచ్చితంగా ఏదియు సమీపించలేనట్టి శక్తిని సహితం ఆయన సృజించగలడు – లేదా అదే శక్తి ఆయనే అయియుండవలదు, కనీసం, దేవుని అపరిమితమైన శక్తికి ఇదొక సాదృశ్యమై యుంటుంది. ఆయన ఈ విశాల విశ్వంలో అసమానమైన విషయాలను చేసాడు, సమీపింపరాని, లేదా సమీపింప కూడని భౌతిక విషయాలు ఉన్నాయని అవి పరిమితమైనవై యున్న మన మనస్సుల యెదుట ప్రదర్శిస్తున్నాయి. ఏది ఏమైనా, భౌతిక ప్రపంచంలోని ఏ సాదృశ్యమైనను దేవుని స్వభావాన్ని చాలినంతగా వర్ణించజాలదు.

**"మూర్తిమంతము" (1:3)**

1988లో, అలబామా స్టేట్ హౌజ్‌ను సందర్శించుచుండిన సందర్భంలో, అలబామా రాష్ట్రము యొక్క అధికారపూర్వకమైన ముద్రను నా చేతిలో పట్టుకొని యుంటిని, ఆ ముద్రలోని చెక్కడపు పనితో చిత్రింపబడిన అక్షరాలు ఆ రాష్ట్ర అధికారమునకు ప్రాతినిధ్యం వహించుచుండినవి. అది నా చేతిలో ఉండినప్పటికిని, బహుశా ఆ ముద్రను ఒక కాగితం మీద ముద్రించుకోడానికి నేను అనుమతింపబడినప్పటికిని, దానిని ఉపయోగించుకోడానికి నాకు అధికారము లేదు. ముద్రా నా చేతిలో ఉన్నది, కాని సంబంధిత అధికారం నాకు లేదు. తత్ఫలితంగా అది నాకు నిష్ప్రయోజనమైందిగా ఉండింది. దేనికి తారతమ్యంగా, యేసు – దేవుని సంపూర్ణ అధికారంతో మరియు "ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యుండినవాడు" – దైవికమైన తన అధికారంతో దేవుని పక్షాన మాటలాడగలిగాడు. ఆయనే ప్రతినిధియై యుడెను, గనుక ఆయనకు అధికారమున్నది.

**తన మహత్తుగల మాట (1:3)**

సర్వశక్తిమంతుడైన మన దేవుడు మరియు ఆయన చేత అభిషేకింపబడినవాని గూర్చి మనము చాలినంతగా ప్రబోధిస్తున్నామా, ప్రకటిస్తున్నామా? యెషయా 40:22, 26–28 దేవునికి అసమానమైన లక్షణములను అరోపిస్తున్నాయి, అవి హెబ్రీ పత్రికలో కూడ

క్రీస్తు విషయంలలో సాధికారపూర్వకంగా పేర్కొనబడి యున్నవి. ఆయన శక్తి సృష్టిలోని సకల సమస్యలకు పరిష్కారమును సమకూర్చుచున్నది. ఆయన మనలను వాటన్నిటి నుంచి విడిపించునని వాగ్దానము చేయనప్పటికిని, అవన్నీ కూడా మన మంచికే పనిచేయునట్లు అనుమతిస్తున్నాడు (రోమీయులకు 8:28).

క్రీస్తు మూలమున సమస్తము "నిర్వహింపబడుతుంది." ఆయన మాటలాడుచున్నాడు, గనుక ఈ లోకము నాశనము కానున్నది. అదే విధంగా, "నీటిలో ఈదు చేపలు కలుగునుగాక" అని దేవుడు పలుకగా, ఆయన పలికిన ప్రకారం అవి అగుపించాయి. ఇట్టి భావము సమస్తము దేవునిచేత సృజింపబడినదను ఆలోచనలు తప్ప ఇతరమైన దేనికైనను తావీయదు. వెన్నుపూస లేని జంతువులను వెన్నుపూసగల జంతువులనుగా మార్చునటువంటి పరిణామ సృష్టి క్రమమునకు సంబంధించిన నివేదికలు జీవస్థశిలలకు సంబంధించిన ఏ దస్తావేజుల్లోను కనిపించవు. పరిమాణ సృష్టి క్రమము సత్యమును సూత్రమును స్థాపించడానికి ఇటువంటి మార్పునకు సంబంధించిన రుజువు అవసరమవుతుంది, అయితే దీనిని రుజువు చేయడానికి జీవస్థశిలలకు సంబంధించిన దస్తావేజుల్లో అనేక "వైవిధ్యాలు" ఉన్నాయి. ఇటువంటి పరిణామ సృష్టి క్రమ సిద్ధాంతమును పరిశుద్ధ బైబిల్ నిరాకరిస్తుంది. సమస్తమును దేవుడు తన అధీనములో ఉంచుకొని దానిని నిర్వహిస్తున్నాడు, యేసు ఆయన కార్యనిర్వాహక ప్రతినిధియై యుంటున్నాడు.

**"పాపముల విషయములోని శుద్ధీకరణము" (1:3)**

ప్రతి ఒక్క ఆత్మ పాపము, సంబంధిత దోషభావము మరియు దాని నిత్య పరిణామముల నుంచి శుద్ధీకరింపబడు ఏర్పాటును యేసు చేసాడు. క్రొత్త నిబంధనకు ముద్రవేస్తూ ఈ కార్యము సంభవించుటకుగాను ఆయన తన ప్రాణాన్ని అర్పించాడు, రక్తాన్ని ధారపోసాడు (మత్తయి 26:28). సంస్కృతిపరంగా ఉన్నత శ్రేణికిచెందినవారని పిలువబడేవారు దీనిని ఒక వికారమైన మరియు క్రూరమైన ఆలోచనగా పరిగణిస్తారు. సమస్త మానవాళిని రక్షించడానికి ఒకడు మరణించాలి లేదా మరణిస్తాడనే ఈ అభిప్రాయం హేయమైన ఆలోచనయని ఎంచుతారు. ఏది ఏమైనా, విశ్వసించుచున్న మనకైతే, ఇదొక అందమైన పద్యంగా లేదా సంగీతంలోని భాగంగా ఉన్నది. కథలన్నింటిలో అతి వైభవోపేతమైన కథయై యున్నది. మనము బ్రతుకునట్లు ఆయన ఒక గొప్ప బలియాగము చేసాడని లేదా మరణించాడని తెలిసికొనడం కంటె ఎక్కువగా ఒకరిని మనము ప్రేమించునట్లు మనలను కొన్ని విషయాలు ప్రేరేపించగలవు. ఇతరమైన దేనికినీ లేని శక్తి ఈ సందేశమునకు కలదు. మన పాపముల క్షమాపణ సాధింపబడు నిమిత్తం మరొక మార్గం లేదు, ఉండియుంటే దేవుడు దానిని ఉపయోగించేవాడే. యోగ్యమైన ప్రతీ విషయానికి వెల చెల్లించాల్సి ఉంటుందని ప్రేమామయుడైన మన తండ్రికి తెలియునని క్రైస్తవులు తెలిసికున్నారు. పాపము కొరకై సముచితమైన వెల చెల్లింపబడవలెనని న్యాయము కోరుతుందనియు, అసంపూర్ణమైనది తనంతట తానే సంపూర్ణతను సాధించలేదనియు ఆయనకు తెలియును. కాబట్టే, దివ్యమైన, గొప్ప ప్రాయశ్చిత్తపూర్వకమైన వెల – యేసు రక్తము – చెల్లంచి ఆయన దీనిని సమకూర్చాడు!

**యేసునా లేక దేవదూతనా? (1:4)**

పరలోకం దేవదూతల నివాసం, గనుక వారు మహిమలో యేసుతో కూడ వస్తారు (మత్తయి 25:31). బలములో వారు "బలశూరులు" (కీర్తనలు 103:20), గనుక తండ్రి ఒక మాట చెబితే చాలు, పరుగెత్తి ఆ పనులు చేస్తారు; వారు దేవుని వార్తాహరులై యున్నారు (కీర్తనలు 104:4; NASB మరియు KJV అనువాదములను పోల్చిచూడుము); వారు పరిశుద్ధులు (మత్తయి 25:31), వారు దేవుని సింహాసనమును చుట్టుముట్టి యుంటారు (ప్రకటన 5:11). దేవుడు ఈ లోకమును నిర్వహించునది వారి ద్వారానే కదా? మనము ఆయనను ప్రేమించినప్పుడు ఆయన తన కటాక్షము చొప్పున సమస్తము మన మేలు కోసమే సమకూడి జరుగునట్లు ఆయన ఏర్పాటుచేసేది వారి ద్వారానే కదా? (రోమీయులకు 8:28 చూడుము.)

హెబ్రీ పత్రిక వ్రాయబడినప్పుడు, యేసును కొందరు "దేవదూత" అని పిలిచియుండవచ్చు, ఆయనను "మనుష్యుల విషయాలను ప్రభావితము చేయువారని నమ్మబడిన ఆత్మసంబంధమైన ప్రాణుల కంటె తక్కువవానిగా చేసియుండవచ్చు."[53] అయితే ఆయన దేవదూతల కంటెను ఎంతో ఉన్నతముగా హెచ్చింపబడి యున్నాడు.

**ఉల్లేఖనముల పరంపర ఆరంభమవుతుంది (1:5)**

3వ వచనం, కీర్తనలు 110:1లోని ఆలోచనను పరోక్షంగా ప్రస్తావిస్తూ, కుమారుడు దేవుని కుడి పార్శ్వమున కూర్చుండుననియు, అక్కడ నుంచి ఆయన ఏలుననియు చెప్పుచున్నది. 5వ వచనం పాత నిబంధనలో నుంచి ఎత్తి చెప్పబడిన ఏడు ఉల్లేఖనములున్న పరంపరను ఆరంభిస్తుంది, వీటిలో అధిక శాతం కీర్తనల గ్రంథంలోనివే (2:7; 104:4; 45:6, 7; 102:25–27; 110:1). రెండవ మరియు మూడవ ఉల్లేఖనములు మినహాయింపైనవి (2 సమూయేలు 7:14 మరియు ద్వితీయోపదేశ కాండము 32:43; LXXలో నుంచి తీసికొనబడినవి). మొదటి ప్రకటన, కీర్తనలు 2:7లో నుంచి ఉల్లేఖింపబడింది, క్రొత్త నిబంధన రచయితలకు మరియు సంఘానికి ఎంతో ప్రాముఖ్యమైనదై యుండింది; అది పదే పదే ప్రయోగింపబడింది. కీర్తనలు 2 మెస్సీయకు సంబంధించినదై యున్నదని అదివరకే గుర్తింపబడింది ఎందుకనగా అందులో దేవుని చేత "అభిషేకింపబడినవాడు" గూర్చి సూచింపబడింది (*Messiah* in Hebrew, *Christos* in Greek). అలా కానట్లయితే, దాని ఆధారంగా ఈ పత్రికలో చేయబడుచున్న సహేతుకమైన తర్కము దాని తొలి పాఠకులకు ఎక్కువ విలువైనదై యుండదు. అది యేసునకు అనేక రీతుల్లో అన్వయింపబడింది. అపొస్తలులు అపొస్తలుల కార్యములు 4:25, 26లోని ప్రార్థనలో కీర్తనలు 2:1, 2ను ఉల్లేఖించారు. కీర్తనలు 2:7 హెబ్రీయులకు 1:5లోను 5:5లోను ఉల్లేఖింపబడింది. కీర్తనలు 2:8, "నన్ను అడుగుము, జనములను నీకు స్వాస్థ్యముగాను భూమిని దిగంతముల వరకు సొత్తుగాను ఇచ్చెదను" అని సెలవిస్తూ, క్రీస్తే "సమస్తమునకు వారసుడు" అనే సత్యాన్ని సూచిస్తుంది (హెబ్రీయులకు 1:2). యేసు దేవదూతల కంటెను ఉన్నతమైనవాడని నొక్కిచెప్పడానికి కీర్తనలు 2:7లోని మాటలు హెబ్రీయులకు 1:5లో చెప్పబడి యున్నవి, అపొస్తలుల కార్యములు 13:33, 34లో ఇవే మాటలను క్రీస్తు పునఃరుత్థానమునకు అన్వయిస్తూ పౌలు ఉల్లేఖించాడు. క్రీస్తు కుమారత్వమును గూర్చిన అపొస్తలిక ఒప్పింపును

మరియు యేసే మెస్సీయ అని యూదులకు చూపించుటలో ఈ కీర్తన ప్రాముఖ్యమైనదై యుండిందనియు, ఈ కీర్తన ఇంతగా ఉపయోగించుకొనబడుట సూచిస్తుంది. తమ విశ్వాసమును ప్రతిరక్షించుకొనగోరువారు వారి యూదు స్నేహితులతో, ఈ స్నేహితులు వారి సొంత పరిశుద్ధ లేఖనములను విశ్వసించుచున్నట్లయితే, వారితో సంభాషించడానికి ఈ రోజుల్లో సహితం, సరైన విధంగాను సార్థకంగాను ఈ వచనమును సద్వినియోగము చేసికొనవచ్చు.

**లేఖనముల మౌనము (1:5)**

"నీవు నా కుమారుడవు" అని దేవుడు ఎన్నడును ఒక దేవదూతతో చెప్పలేదు, గనుక సృజింపబడిన ఒక దేవదూత ఎప్పుడైనా గాని ఈ విధంగా సంబోధింపబడునని సూచించడం బొత్తిగా అక్రమమవుతుంది. మౌనం అవకాశమిచ్చేది కాదు కాని అది ఆంక్షాపూర్వకమైనదై యున్నది! ఈ విషయాన్ని గమనించకపోవడం, దాని బోధలకు కలుపగలుగునట్లు బైబిల్ యొక్క మౌనము గూర్చి భావించుకొనడమవుతుంది, లేఖనములు మరియు వాటి అధికారము పట్ల ఉండాల్సిన గౌరవమునకు సంబంధించిన ఉన్నతమైన మరియు పరిశుద్ధమైన ప్రతి సూత్రమునకు ఇదొక ఉల్లంఘన అవుతుంది. మనము ఇటువంటి హేతువాదమును అనుసరిస్తూ లేఖనముల మౌనములో గల ప్రాధాన్యతను పక్కనబెట్టేసినట్లయితే, బైబిలు సంబంధమైన బోధల యొక్క సకల విధములైన "ఆవిష్కరణములు" అనుమతించదగ్గవని ఎంచబడును. సంఘములో అనధికారపూర్వకమైన మార్పులు ప్రవేశపెట్టాలని ఆశించువారు మౌనము అనుమతించదగినదని తర్కించాలి, కాని వారు దానిని చేపట్టు విధానాన్ని హెబ్రీ పత్రిక స్పష్టంగా నిరాకరిస్తుంది.

**"నీవు నా కుమారుడవు" (1:5)**

యేసు, దేవుని కుమారుడు మరియు అదే సమయంలో, దావీదు కుమారుడును అయియుండెను. మనము ఆయనను మరీ ఎక్కువగా, మితిమీరినంతగా, మహిమపర్చజాలము. ఆయన మూర్తిమంతమును లేదా ఆయన స్వభావమును ఏ విధంగానైనను కించపరచడం, ఒకనిని ఆయన యెఴల అయోగ్యునిగా చేస్తుంది. 1:5లో గల రెండు ఉల్లేఖనములు 2 సమూయేలు 7:14 మరియు 1 దినవృత్తాంతములు 17:13లో నుంచి తీసికొనబడినవి. మొదటి అన్వయము సొలొమోనుకు వర్తింపబడింది, కాని అతి గొప్పది మరియు కడవరిదైన నెరవేర్పు క్రీస్తులో చోటుచేసుకున్నది. 2 సమూయేలు 7:14లోని రెండవ భాగం ("అతడు పాపము చేసిన యెడల") క్రీస్తుకు వర్తించదు, ఏలయనగా క్రీస్తు ఏ పాపము చేయలేదు (1 పేతురు 2:21, 22). ప్రవచనములలో కొన్ని రెండర్థములుగలవై ఉంటాయని మన శ్రోతలు అర్థంచేసికొనునట్లు మనము వారికి సహాయం చేయాలి.

**దేవుడు ఇప్పుడు కూడ మాటలాడును (1:7)**

1:7లోని "ఆయన చెప్పుచున్నాడు" అనే మాటలు మనకు ఎంతో ప్రోత్సాహము నిచ్చుచున్నవి. లేఖనముల ద్వారా దేవుడు మాటలాడాడని మనమెరిగి యున్నాము, గనుక ఆయన అదే మాధ్యమముతో – అనగా లేఖనముల ద్వారా, మనతో ఈ రోజుల్లో కూడ

మాటలాడుచున్నాడని మనము ఈ వచనము ఆధారంగా చెప్పుకొనవచ్చు.

**"దేవా, నీ సింహాసనము" (1:8)**

క్రీస్తు దేవత్వమును గూర్చి లేఖనములలో అతి స్పష్టంగా నున్న రుజువులలో ఒకటి హెబ్రీ 1:8లో నున్నది. కీర్తనలు 45:6, 7లో దేవుడు తానే ఈ సాక్ష్యమునిచ్చాడు. యేసు, తండ్రి చేత "దేవా" అని సంబోధింపబడుచున్నాడు. ఆయన ఏమైయున్నాడో దానినిబట్టి మనము ఆయనను గౌరవించాలి మరియు ఆయనను స్తుతించాలి. ఆయన దేవుడై యున్నాడని యేసు తానే ఎన్నడను సాధికారపూర్వకంగా చెప్పలేదని చెప్పబడింది. బహుశా ఆయన ఈ ఘోషణను అక్షరాలా అవే మాటల్లో చెప్పియుండకపోవచ్చు, కాని క్రొత్త నిబంధనలో ఈ విషయం పదే పదే ధ్వనిస్తుంది. ఉదాహరణ "నా ప్రభువా, నా దేవా!" అని తోమా పలికినప్పుడు యేసు తోమాను గద్దించలేదు (యోహాను 20:28, 29). కచ్చితంగా, మనము కూడా ఆయనను ప్రభువుగాను, దేవునిగాను అంగీకరించినప్పుడు ఆయన మనలను ఆశీర్వదిస్తాడు.

**"న్యాయార్థమయిన నీ రాజదండము" (1:8)**

"న్యాయార్థము" ("నీతి") అనగా, సరైనది చేసిన దాని పరిణామమే నీతి అనేది సామాన్యార్థమై యున్నది. మనము సరైన పనులు చేస్తే తప్ప మనము నీతిమంతులముగా ఎంచుకొనజాలము (1 యోహాను 3:7 చూడుము). దేవుడు ఆజ్ఞాపించినదంతా నీతితో కూడినదై యున్నది – ఒకడు తప్పు చేయవలెనని ఆయన ఎన్నడును ఎవరికైనను ఆజ్ఞాపింపలేదు (కీర్తనలు 119:172).

బాప్తిస్మమిచ్చు యోహాను యేసుకు బాప్తిస్మమియ్యకుండునట్లు దూరంగా ఉండుటకు ప్రయత్నించినప్పుడు, "ఇప్పటికి కానిమ్ము; నీతి యావత్తు ఈలాగు నెరవేర్చుట మనకు తగియున్నది" అని యేసు యోహానుకు మనవిచేసాడు (మత్తయి 3:15). ఈ మాటలు యోహానుకు సంతృప్తినిచ్చాయి. యేసు కీర్తనకారుని ఆలోచనను పంచుకున్నాడు: "నీ ఆజ్ఞలన్నియు న్యాయములు" (కీర్తనలు 119:172). ఆయన దేవుడు సెలవిచ్చిన సకల ఆజ్ఞలకు విధేయతతో లోబడుటకే దృఢసంకల్పంగలవాడై యుండెను. యేసు అంతటి మంచివాడు (పాపరహితుడు), అతడు ప్రబోధించుచుండిన బాప్తిస్మము పొందాల్సిన అవసరమేమున్నదో యోహాను అర్థంచేసికున్నట్టు అగుపించడంలేదు, ఎందుకనగా యోహాను ఇచ్చుచుండిన బాప్తిస్మము "పాపక్షమాపణ నిమిత్తమైనదై" యుండింది (మార్కు 1:4 మరియు లూకా 3:3 చూడుము). ఏది ఏమైనా, యేసు ఈ లోకంలో ఉండినప్పుడు ఎటువంటి సందిగ్ధత లేకుండా, తనను తాను దేవుని సకల ఆజ్ఞలకు లోపర్చుకున్నాడు. గనుక మన దేవుడు సెలవిచ్చిన ఆజ్ఞల పట్ల అల్పమైన అభిప్రాయంతో కూడిన మర్యాదగల కొందరు వాటికి లోబడకుండుటకే ఆశించువారి వలె గాక, ఆయన బాప్తిస్మము పొందకుండా ఉండలేదు. ఆయన శిష్యులకు వర్తించిన ప్రతి ఆజ్ఞకు రక్షకుడు లోబడుట, "ఇప్పటికి" అది సరైనదే అని యేసు సెలవిచ్చాడు – అదొక మినహాయింపబడిన నియమమయ్యింది. శిష్యుడు తన ప్రభువు కంటె అధికుడని చెప్పుకొనకూడదు, కాని మనము అతి సామాన్యమైన ఒక ఆజ్ఞకు లోబడనప్పుడు మనము సాధికారంతో చెప్పుకునేది ఇదే.

యేసు నీతిని ప్రేమిస్తున్నాడు. ఆయన కీర్తనకారునితో కూడ, "మీ ధర్మశాస్త్రము

నాకెంతో ప్రియమైనది! దినమెల్ల నేను దానిని ధ్యానించుచున్నాను" అని చెప్పుచున్నాడు (కీర్తనలు 119:97). ఆయన ధర్మశాస్త్రము, లేదా దేవుని ఆజ్ఞలు గాక మరేదైనా ధ్యానించాడా? యేసు తన దృష్టినంతా ప్రధానంగా తన తండ్రి చిత్తమును నెరవేర్చుటపైనే కేంద్రీకరించాడు, గనుక మన మనస్సంతా కూడా ఇలాగే కేంద్రీకరింపబడినదై యుండాలి.

**దేవుడు దుర్నీతిని ద్వేషించుచున్నాడు (1:9)**

నీతి కార్యములు చేయడంలోను, నీతిని ప్రేమించడంలోను యేసుకుండిన వైఖరికి వ్యత్యాసంగా, కొందరు నీతిని ద్వేషిస్తారు. మన ప్రభువును రక్షకుడునైనవాడు దీనికి వ్యతిరేకంగా ఉన్నాడు: ఆయన దుర్నీతిని ద్వేషిస్తున్నాడు. "దుర్నీతి"కి అక్షరాలా "నియమమునకు వ్యతిరేకంగా" (*anomia*) అనేది వాడబడాల్సిన పదమై యున్నది మరియు అది "చట్టవిరుద్ధము, నియమోల్లంఘన, లేదా సామాన్య దుర్మార్గత" అని అర్థం. "నియమమునకు విరోధంగా" అనే విషయం గూర్చి అనేక వాక్యభాగములు తెలియజెప్పుచున్నవి, మార్కు 7:20-23; 1 కొరింథీయులకు 6:9, 10; గలతీయులకు 5:19-21; మరియు 1 పేతురు 4:1-3 ఇందులోనివే.

నీతిని ప్రేమిస్తూ అదే సమయంలో దుర్నీతిని ద్వేషించడం అసాధ్యం (మత్తయి 6:24; యాకోబు 4:4; 1 యోహాను 2:15-17). లోకముతో రాజీపడుచునే క్రీస్తును అనుసరించగలనని అనుకొనువాడు బహు గొప్ప పొరపాటు చేస్తున్నాడు - ఏలయనగా ఒకడు ప్రభువుతో కూడ లేడంటే, వాడు ఆయనకు విరోధముగా ఉన్నవాడే అని అర్థం (మత్తయి 12:30). రూకలు మార్చుచు తన తండ్రి ఇంటిని మలినము చేయుచుండినవారి యెడల యేసు అత్యాగ్రహము చెందినవాడయ్యాడు (యోహాను 2:13-17). తప్పు చేయబడుచుండిన విషయంలో ఆయనకుండిన ద్వేషం ఆయనను "భక్షించుచుండినదిగా" ఉండింది! యేసు అబద్ధ సిద్ధాంతములను ద్వేషిస్తాడు (ప్రకటన 2:15). అలాగైతే, మనము కూడ దుర్నీతిని ద్వేషించాల్సిందే కదా?

మనము "దుర్మార్గుల కామ వికారయుక్తమైన నడవడిచేత బహు బాధపడిన నీతిమంతుడగు లోతు వలె ఉండవలెను. ఆ నీతిమంతుడు వారి మధ్యను కాపురముండి, తాను చూచినవాటినిబట్టియు వినినవాటినిబట్టియు, వారి అక్రమమైన క్రియల విషయములో దినదినము నీతిగల తన మనస్సును నొప్పించుకొనుచు వచ్చెను" (2 పేతురు 2:7, 8). సాతాను లేఖనములను అనుచితముగా ప్రయోగించుచుండెనని యేసు వానిని ప్రతివాదము చేత పడగొట్టుటకు మాత్రమే కాదు, కాని వాడు అచ్చోట నుంచి వెళ్లిపోవలసినదని ("సాతానా, పొమ్ము!"; మత్తయి 4:10) వానికి ఆజ్ఞాపించడానికి కూడ శక్తి మరియు జ్ఞానము కలిగియుండెను. మనము దానిని విశ్వాసముతో వినియోగించుకున్నట్లయితే ఇదే పని చేయడానికి మనకు క్రీస్తునందు నైతిక శక్తి అందుబాటులో ఉన్నది (యాకోబు 4:7). ఆయనను తృణీకరించినందువలన ఏర్పడిన పర్యవసానములను ఎరిగియుండి, యేసు యెరూషలేము యొక్క పాపిష్ఠితనము గూర్చి ఏడ్చాడు (లూకా 19:41; మత్తయి 23:37-39). మరి మన ప్రతిస్పందన ఏమైయున్నది?

ఆయన దుర్నీతిని ద్వేషిస్తూ నీతిని ప్రేమించాడు గనుక, ఆయన "ఆనంద తైలముతో అభిషేకింపబడెను" (హెబ్రీయులకు 1:9). కచ్చితంగా, మనము నీతి కిరీటము పొందినప్పుడు

ఆనందభరితుల మవుతామనుటలో అనుమానమే లేదు (2 తిమోతి 4:8).

**"ప్రభువా, నీవు ఆదియందు ..." (1:10-12)**

తండ్రియైన దేవుడు యేసును "ప్రభువు" అని సంబోధించాడు. యేసు మత్తయి 23:43, 44లో, కీర్తనలు 110:1ని ఉల్లేఖించి చెప్పినప్పుడు ఈ వాస్తవమును ఆయన నొక్కివక్కాణించాడు. యేసు పుట్టినప్పుడు దేవదూతలు ఆయనను "ప్రభువైన క్రీస్తు" అని సంబోధించారు (లూకా 2:11). ఆయన ఈ లోకములో ఉన్నప్పుడు ఆయన శిష్యులు ఆయనను "బోధకుడనియు ప్రభువనియు" పిలిచారు (యోహాను 13:13). ఈ పదము అప్పుడప్పుడు, దమస్కు మార్గంలో పౌలు అనుభవించిన ధర్శనము సమయంలో అతడు ఎవరితో మాటలాడుచుండెనో ఎరుగక యేసును ప్రశ్నించినట్టు (అపొస్తలుల కార్యములు 9:5) "అయ్యా" ("sir") అని సంబోధింపబడిన అర్థమిచ్చుచున్నది. "నా ప్రభువు, నా దేవా!" అని తోమా పలికినప్పుడు అతడు ఎవరితో మాటలాడుచుడెనో ఎరిగియుండెను (యోహాను 20:28). "ప్రభువు" (*kurios*) అనే పదం, అధికారంలో సర్వోన్నతమైనవాడు లేదా అన్నియు తన అధీనములో ఉన్నవాడు అని అర్థమిస్తుంది. ఆయన "విశ్రాంతి దినమునకు ప్రభువై యున్నాడని" యేసు చెప్పాడంటే, అందులో ఆశ్చర్యమేమియు లేదు (మార్కు 2:28), సబ్బాతు సంబంధమైన నియమము నిచ్చినది ఆయనే అని ఈ మాటలు ధ్వనిస్తున్నాయి. "ప్రభువు"గా, ఏదైనాగాని ఆయనకు సముచితమైనదని తోచిన దాని ప్రకారం సమస్తమును ఆయన క్రమబద్ధం చేయగలిగాడు, తొలగించాల్సి వస్తే తొలగించాడు కూడ!

మనము క్రీస్తు "ప్రభువు" అని ఒప్పుకొనినప్పుడు (రోమీయులకు 10:19; 1 పేతురు 3:15), ఆయనను మన పరిపాలకునిగాను, మన జీవితములను నియంత్రించుచున్నవాని గాను, మనము లోబడవలసియున్నవాని గాను అంగీకరించుచున్నాము. ఇలా చేసినప్పుడు, మన జీవితములో ఏది ఉత్తమమైనదో, ఏది అంగీకారమైనదో, ఏది పరిపూర్ణమైనదో మనము తెలిసికొందుము (రోమీయులకు 12:1, 2). ఆయనను ప్రభువుగా అంగీకరిస్తూ ఆయనకు లోబడినప్పుడు, మన గ్రహింపును మసకబారజేయుచుండిన ముసుగు తొలగింపబడుతుంది, అప్పుడు మనము అదివరకు అర్థం చేసికొనలేకపోయిన దానిని అర్థంచేసికొనగలుగుదుము (2 కొరింథీయులకు 3:14). యూదు క్రైస్తవులు మోషే విషయంలో వారికి ప్రీతికరమైనవై యుండిన వారి పూర్వాభిప్రాయాలు తొలగిపోవునట్లు తావియ్యవలసి వచ్చింది; అప్పుడు ఆ ముసుగు తొలగింపబడింది, గనుక యేసు నిజముగా ఎవరై యున్నాడో వారు చూడగలిగారు.

**"వస్త్రము వలె పాతగిలును" (1:10-12)**

భూమ్యాకాశాములు దినదినము పాతబడుచున్నవి గనుక ఒకానొక దినాన అవి గతించిపోవును. "ఇదొక అద్భుతకరమైన కవిత్వంతో కూడిన వర్ణనయై యున్నది, దీనిని విజ్ఞానశాస్త్రజ్ఞులు జడోష్ణత నియమమని, లేదా ఉష్ణగతి శాస్త్రమని పిలుచుచున్నారు, ఈ శాస్త్రం విశ్వమంతా దినదినం శుష్కించిపోతుందనే దృక్పథంగలదై యున్నది. కాని సృష్టికర్త తన నియమములను అధిగమించినవాడై యున్నాడు గనుక నిరంతరము మార్పులేనివాడుగానే నిలిచియుంటాడని" Ray C. Stedman చెప్పాడు.[54] నిజమైన

విజ్ఞానశాస్త్రము మరియు లేఖనము యొక్క సామరస్యమును గూర్చిన పాఠము కొరకు ఇదొక శ్రేష్ఠమైన ఆధారమై యున్నది.

ఇతరత్రమైనవన్నీ మారిపోయినప్పటికిని, క్రీస్తు మరియు ఆయన సందేశం మారవు! నిత్యుడైన క్రీస్తు మన మానసిక మరియు ఆత్మసంబంధమైన అవసరములను సమగ్రంగా తీర్చగలడు. విజ్ఞానశాస్త్రంలోను మరియు సాంకేతిక పరిజ్ఞానంలోను అద్భుతకరమైన ఆవిష్కరణములు చేయబడినప్పటికిని, మనము నేటికిని, యేసు రెండు వేల సంవత్సరముల క్రితం సమకూర్చిన రక్షణార్థమైన సువార్త అగత్యమైయున్న అదే మానవులమై యున్నాము. "ఏదియు దేవునిని అనుకొనని విధంగా ఎప్పుడును ఆకర్షించదు. దేవుడు నిర్వహించజాలనిది ఏదియు సంభవించదు. యేసు క్రీస్తు, మార్పులేనివాడు, సమకాలీనుడు, నిత్యము వర్తమానకాలమై యున్న దేవుడు, విజయమును అనుగ్రహించజాలనిది, మరియు ఆయన దీవించనిది ఏదియు మనకు అడ్డు రాదు."[55]

## "నా కుడిపార్శ్వమున కూర్చుండుము" (1:13)

దేవుడు తన కుడి పార్శ్వమున కూర్చుండవలసిందని ఒక దేవదూతను ఎన్నడును ఆహ్వానించలేదు. ఏ దేవదూతకును ఎన్నడును అలాంటి మాటలు చెప్పబడలేదు, ఎందుకనగా ఏ దేవదూతయైనను ఎప్పుడైనను ఇటువంటి పొగడ్త మరియు హెచ్చింపునకు అర్హమైయుండలేదు. దేవదూతలు, క్రీస్తు యొక్క అత్యుత్తమమైన ప్రత్యక్షతను, అసమానమైన ఆయన మూర్తిమంతమును, సమాప్తము చేయబడిన ఆయన పనిని, నిత్యమైనదై యున్న ఆయన దేవత్వమును, మరియు పోల్చబడరాకుండా ఆయన సాధించిన విషయాలను గుర్తిస్తూ ఆనందంతో అతిశయించుచుండు సమూహముతో ఉన్నారు.

ఎంతో కాలం క్రితం ప్రవచనరీత్యా ప్రకటింపబడి, బహుశా యేసు మహిమ లోనికి ఆరోహణుడైన తరువాత పరలోకంలో సింహాసనమున్న గదిలోనికి ప్రవేశిస్తుండగా సకల పరలోక సైన్యసమూహము మేలు నిమిత్తము క్రీస్తు యొక్క అసమానమైన స్థానము పునరావృతమై యుంటుంది. (దానియేలు 7:13, 14 చూడుము.) మన ప్రభువు ఈ విశాల విశమంతటిపై సర్వోన్నతుడై ఏలుచున్నాడు గనుక మనము అనుదినము ఆనందించాల్సిందే.

## దేవదూతలు, అద్భుతములు, మరియు ముందు సమకూర్పు (1:14)

అద్భుతములకు సంబంధించిన ప్రస్తావనలతో క్రొత్త నిబంధన సమృద్ధిగా నిండియున్నది. ఏది ఏమైనా, ఈనాడు, సమస్తమైన లోకోత్తర మరియు అద్భుతకరమైన వెల్లడింపులతోపాటు, కంటికి కనబడునట్లుగా దేవదూతల చేత చేయబడు కార్యకలాపములు, ముగింపునకు వచ్చాయనేది స్పష్టమవుతుంది. లేఖనములు సంపూర్ణంగా ఉన్నాయి, అవి సంపూర్ణంగా అద్భుతముల చేత రూఢిపర్చబడినవి (హెబ్రీయులకు 2:1–4). ఇప్పుడు క్రొత్తదైన ఏ లేఖనములైనను వ్రాయబడకుండునట్లు, అద్భుతకార్యములు ఆగిపోవుట ముగియుచున్న ప్రత్యక్షత యొక్క స్వాభావికమైన పరిణామము మాత్రమే అయియున్నది. క్రొత్త ప్రత్యక్షతలు మరియు అద్భుతములు ఎల్లప్పుడు కలిసే సంభవించుచుండినవి. ఈరోజుల్లో దేవుడు క్రొత్త ప్రత్యక్షతలు అనుగ్రహించుచుండినట్లయితే, అద్భుతకార్యములు క్రమముగా సంభవించుచుండు కార్యములై ఉంటాయి, ఉండాలి.

“అద్భుతము”ను అనేకులు సరైన విధంగా నిర్వచించడం లేదనేది సమస్యయై యున్నది. బైబిలు సంబంధంగా, అద్భుతమనేది ఎల్లప్పుడు దైవికమైన శక్తిని స్పష్టంగా ప్రదర్శిస్తూ అది *సహజాతీతమైనదై* యుంటుంది. ఏదైన ఒక దినాన తూర్పున ఉదయించే సూర్యుడు పశ్చిమమున ఉదయిస్తే, అదొక అద్భుతమై యుంటుంది ఎందుకనగా అది సహజ నియమమునకు విరుద్ధమైనదై యుంటుంది. నీళ్లను మరు క్షణంలోనే ద్రాక్షారసముగా మార్చుట ద్వారా యేసు అద్భుతమును చేసాడు లేదా ఒక “సూచక క్రియ”ను చూపించాడు (యోహాను 2:11). బైబిలు సంబంధమైన సంఘటనలను సహితము అద్భుతములని సోదాహరణంగా చిత్రీకరించునప్పుడు మనము జాగ్రత్తపరులమై యుండాలి. ఒక సంఘటన సూటియైన దైవిక జోక్యమును సూచించనట్లయితే, అది అద్భుతకరమైనదై యుండుట కంటె విశేషంగా దైవాధీనమైన సంఘటనయై యుంటుంది.

ఉదాహరణ యేసేపు, స్వప్నముల భావములను తెలియజెప్పుచుండెను, దేవుడనుగ్రహించిన సూటియైన ప్రత్యక్షత లేకుండా యోసేపు ఈ పని చేయలేకపోయేవాడే (ఆదికాండము 40; 41). ఇటువంటి ప్రత్యక్షతలు అద్భుతకరమైనవై ఉండాల్సింది. పానదాయకుల అధిపతి యోసేపు గూర్చి మర్చిపోవడం, మళ్లీ అటుతరువాత జ్ఞాపకంచేసికొనడం, అదొక అద్భుతమా (ఆదికాండము 40:23 చూడుము). ఐగుప్తు దేశంలో సంభవించిన/చేయబడిన సంఘటలన్నియును పానదాయకుల అధిపతి మర్చిపోగలడు? ఇటువంటి విషయం దేవుని చేతనే చేయబడియుంటుంది. నేను ప్రతి రోజు అనేక విషయాలను మర్చిపోతుంటాను, అయితే ఈ మతిమరుపులన్నీ అద్భుతకరములేనా? దేవదూత ఫిలిప్పుతో మాటలాడి (అపొస్తలుల కార్యములు 8:26) అతడు పరుగెత్తవలెనని అతనికి తెలియజెప్పాడు. ఇది కచ్చితంగా ఒక అద్భుతమై యుంటుంది, కేవలం ఒక అనుభూతి కాదు. ఏది ఏమైనా, ఫిలిప్పు గాజాకు పోవు మార్గమునకు పరుగెత్తాల్సి వుండింది. అతడు సరిగ్గా ఒకడు తన రథముపై వెళ్తూ, యెషయా గ్రంథంలో నుంచి ఒక భాగాన్ని చదువుచుండిన సమయానికి రథం దగ్గరకు చేరుకున్నాడు (అపొస్తలుల కార్యములు 8:27-39). ఫిలిప్పు ఆ రథం దగ్గరకు సరిగ్గా సమాయానికి చేరుకొనడం, అదొక అద్భుతమా లేక దైవాధీనమా? ఫిలిప్పుగాని, లేదా ఐతీయొపీయుడు గాని ఒక దేవదూత చేత కొనిపోబడి ఆ మార్గంలో ఉంచబడలేదు, ఉంచబడియుండినట్లయితే అదొక అద్భుతమయ్యేదే.

లేఖనములలోని అద్భుతములలో దైవిక శక్తి ఉండి, ఎవడును కాదనలేని మానవాతీతమైన చర్య స్పష్టంగా ప్రదర్శింపబడుచుండిన ఒక కార్యము చోటుచేసుకొనుచుండింది (యోహాను 9:16, 17, 24-33). యేసు శత్రువులు మహితం ఆయన చేసిన అద్భుతములను వివరాలను రూపొందిస్తారు. స్వాభావికమైన వివరము సహేతుకమైనది మరియు సమంజసమైనదై యున్నట్లయితే, ఏదైన ఒక సంఘటన అద్భుతకరమైనదని చెప్పుకొనడం బుద్ధిహీనతయే అవుతుంది. ప్రస్తుతం కొన్ని విషయాలు ప్రకృతి విజ్ఞానశాస్త్రాధారంగా వివరింపబడలేకపోవచ్చు, అలాగని అవి భవిష్యత్తులో ఉండవనేది దీని అర్థం కాదు. బైబిలు సంబంధమైన అద్భుతములు – లేదా “సూచక క్రియలు” లేదా “ఆశ్చర్యకార్యములు” – ఇలాగే వివరింపబడజాలవు.

### “దేవదూతల సంబంధమైన” ప్రత్యక్షతలు

“దేవదూతల సంబంధమైన” ప్రత్యక్షతలు వారు కళ్లారా చూసారని లేదా దేవదూతల సహాయాన్ని స్వయంగా అనుభవించారని కొందరు చెప్పుకొందురు. విడి విడి ఉదంతములకు సంబంధించిన రుజువులను మనము నమ్మగలమా? లేదు. ఏలయనగా మన విశ్వాసం దైవికమైన ప్రత్యక్షతలపై ఆధారపడి యుంటుంది (రోమీయులకు 10:17). మానవుని ఊహలపై కాదు, కొందరు, దేవదూతల సన్నిధిని వారనుభవించారని అనుకుంటూ, ఇటువంటి ఒక “అనుభవము” వారి రక్షణకు రుజువై యున్నదని దానిపై ఆధారపడుట విషాదాంతమై యున్నది. ఇటువంటి సంఘటనల వెనుక దేవదూతలు ఉండవచ్చు, కాని దేవుని కుమారునితో పోల్చినప్పుడు వారు అల్పులే. వారు కొంత కాలము కొరకే వచ్చారు, కాని మన రక్షణకు యేసు ఎల్లప్పుడూ ఆధారమైనవాడుగా ఉంటాడు.

---

సూచనలు

[1]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature*, 3d ed., rev. and ed. Frederick William Danker (Chicago: University of Chicago Press, 2000), 450. [2]Robert Milligan, *A Commentary on the Epistle to the Hebrews*, New Testament Commentaries (Cincinnati: Chase and Hall, 1876; reprint, Nashville: Gospel Advocate Co., 1975), 48. [3]అపొక్రిఫలోని (అప్రామాణిక పుస్తకములలోని) కొన్ని, 1 Maccabees వంటిది, చారిత్రాత్మకమైన విలువ కలిగివున్నాయి; కాని అవి “లేఖనములను” అని పిలువబడుటకు యోగ్యమైనవి కావు. [4]Thomas G. Long, *Hebrews*, Interpretation (Louisville: John Knox Press, 1997), 8. [5]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 4. [6]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 3. [7]Jack P. Lewis, “Hebrews 1:1–4: Christ the Prophet, Priest and King,” in *Great Texts of the Bible Revisited: Faulkner University Lectures*, ed. M. Floyd Bailey, Mark A. Howell, and Allen Webster (Montgomery, Ala.: Faulkner University, 1993): 332. [8]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 37. [9]Ibid. [10]Bruce, 3.

[11]Hugo McCord, *McCord's New Testament Translation of the Everlasting Gospel* (Henderson, Tenn.: Freed-Hardeman University, 1988). ఈ అనువాదం ఇప్పుడు “Freed-Hardeman” అనువాదం అని పిలువబడుచున్నది. [12]“సంతానము”నకు సంబంధించిన భావమును పౌలు, గలతీయులకు 3:16, 19–29లో వివరించాడు. [13]Warren W. Wiersbe, *Be Confident: An Expository Study of the Epistle to the Hebrews* (Wheaton, Ill.: Victor Books, 1982), 18. [14]Milligan, 52–54. [15]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 28, n. 3. [16]Lewis, 332. [17]Bruce, 4. ఇటీవలి ఎక్కువ అధ్యయనములు వినసొంపైన మాటలు చేత పాటలను గుర్తించు అభిప్రాయముపై అనుమానాలు కలిగిస్తున్నాయి. [18]లోహములకు ఒక నిర్దిష్ట రూపము నియ్యడానికి ఉపయోగింపబడు మూస (రూపము) “die” అని పిలువబడుచున్నది. ఇచ్చటి శబ్దవిన్యాసంలోని అసలు అర్థం ఇదే. [19]Theodore of Mopsuestia *Commentary on John*; quoted in Hughes, 44, n. 21. [20]Hughes, 41.

[21]“ఈ ఉదాహరణము (సరిగ్గా ఉన్నది ఉన్నట్టుగా) వర్తింపబడజాలదు, ఏలయనగా వస్తుత్వ సంబంధంగా కుమారుడు, అది సృష్టించు ముద్ర నుంచి మూస వేరుగా ఉన్నట్టు, ఒక ముద్రగా తండ్రి నుంచి విలక్షణమైనవాడై యున్నాడని ఊహించుకొనబడకూడదు” (Donald Guthrie, *The Letter to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1983], 66). [22]Bruce, 6. [23]Ibid., 8. [24]ఈ భావన Josephus *Antiquities*

15.5.3.136లో కూడ సూచింపబడింది. [25]Lewis, 335; *T. B. Hagiagah* 12b; *T. Levi* 3.4–6. [26]1QS 9:9–11. (This refers to a scroll found in Cave 1 at Qumran.) [27]Guthrie, 73. [28]"Midrash" (నుంచి తీసికొనబడింది, "భాష్యము") యూదు లేఖనములకు సంబంధించిన రచనల వివరణాత్మక విషయ ప్రదర్శనము మరియు వివరణాత్మక భాష్యమునకు అన్వయింపబడిన ఒక పదమై యున్నది. [29]Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1976), 64; Lightfoot was speaking of C. H. Dodd, *According to the Scriptures: The Sub-Structure of New Testament Theology* (New York: Charles Scribner's Sons, 1953), 61–110. [30]Lightfoot, 64–65; Lightfoot cited R. V. G. Tasker, *The Old Testament in the New Testament* (London: SCM Press, 1954), 15.

[31]George B. Caird, "The Exegetical Method of the Epistle to the Hebrews," *Canadian Journal of Theology* 5 (January 1959): 45. [32]Bruce, 16, n. 76; Hughes, 59. [33]Guthrie, 74. [34]Bruce, 15. [35]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 28. [36]Wiersbe, 22–23. ఇది సొలొమోను గూర్చి చెప్పబడిందని వియర్స్బి చెప్పాడు, అయితే కడపటి అన్వయము యేసు క్రీస్తునకు వర్తిస్తుంది. "అది ఉన్నతమైన వరుసక్రమము యొక్క అనాది స్థితిని మరియు శ్రేణిని సూచిస్తుందని," Lightfoot చెప్పాడు. (Lightfoot, 67.) [37]Lightfoot, 60. [38]R. C. H. Lenski, *The Interpretation of the Epistle to the Hebrews and of the Epistle of James* (Columbus, Ohio: Wartburg Press, 1946), 51. [39]Guthrie, 76. [40]Kistemaker, 42.

[41]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 32. [42]George Wesley Buchanan, *To the Hebrews: Translation, Comment, and Conclusions*, The Anchor Bible, vol. 36 (Garden City, N.Y.: Doubleday, 1972), 20. [43]Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 (New York: Doubleday, 2001), 194, 199. [44]Kistemaker, 43. [45]Bruce, 19. [46]Hughes, 64. [47]Bruce, 24. [48]Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 60. [49]Thompson gave as examples *Enoch* 15:6; *Jubilees* 2:2; 15:31. (Thompson, 34.) [50]James Burton Coffman, *Commentary on Hebrews* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1971), 17.

[51]Donald A. Hagner, *Encountering the Book of Hebrews: An Exposition*, Encountering Biblical Studies (Grand Rapids, Mich.: Baker Academic, 2002), 31. [52]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 35. [53]Guthrie, 71. [54]Stedman, 31. [55]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 30.